

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 16 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఏప్రిల్, 30, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## గట్టి బదులిస్తాం...

**పహల్గామ్ ఉగ్రదాడిపై మోదీ కీలక భేటీ - ఉగ్రవాద నిర్మూలనకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటన - దాడికి గట్టి బదులిస్తామని ప్రధాని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,ఏప్రిల్,29: పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన నేపథ్యంలో, భద్రతా పరిస్థితులపై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి అధికారిక నివాసంలో జరిగిన ఈ కీలక భేటీలో దేశ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. సుమారు గంటన్నర పాటు సాగిన ఈ సమావేశానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ తో పాటు త్రివిధ దళాల అధిపతులు, ఇతర కీలక భద్రతా అధికారులు హాజరయ్యారు. ప్రధాని నివాసం ఈ అత్యున్నత స్థాయి చర్చలకు వేదికైంది. ముఖ్యంగా పహల్గామ్ దాడి అనంతర పరిణామాలు, సరిహద్దుల్లో ప్రస్తుత భద్రతా వాతావరణం, దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై కీలక వ్యూహరచన జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ బలగాల శక్తి సామర్థ్యాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## నేడు తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు

- మధ్యాహ్నం 1 గంటలకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల
- మార్చి 21-ఏప్రిల్ 4వరకు జరిగిన పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరు
- ఈసారి మార్కుల మెమోలో గ్రేడ్‌లతో పాటు సబ్జెక్టుల వారీగా మార్కులు
- కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కు కూడా గ్రేడ్‌లు కేటాయింపు..



హైదరాబాద్,ఏప్రిల్,29,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు నేడు (బుధవారం) విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం లక్షలాది మంది విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తర గతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు సుమారు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇప్పటికే జవాబు పత్రాల మూ ల్యాంకన ప్రక్రియ పూర్తి కావడం, నూతన విధానంలో మా ర్కుల మెమోల జారీపై స్పష్టత రావడంతో ఫలితాల విడుదలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

### మార్కుల మెమోలో మార్పులు

ఈ సంవత్సరం నుంచి పదో తరగతి మార్కుల మెమోల విధానంలో ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన మార్పులు చేసింది. గతంలో కేవలం సబ్జెక్టుల వారీగా గ్రేడ్లు, సీజీపీఏ మాత్రమే ఇచ్చేవారు. అయితే, ఇక నుంచి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్ మార్కులను విడివిడిగా చూపించడంతో పాటు, మొత్తం మార్కులు, గ్రేడ్‌లను కూడా మెమోలో పొందుపరచనున్నారు. అలాగే, విద్యార్థి ఉత్తీర్ణత(పాస్/ఫెయిల్) వివరాలను కూడా స్పష్టంగా పేర్కొంటారు. బోధనేతర కార్యక్రమాల్లో (కో-కరిక్యులర్ యాక్టివిటీస్) విద్యార్థుల ప్రతిభకు కూడా గ్రేడ్లు ఇవ్వనున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్,వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ వంటి నాలుగు విభాగాలకు సంబంధించిన గ్రేడ్లనకూడా మార్కుల మెమోలో ముద్రి ంచనున్నట్లు అధికారులు తెలిపారు.



## నేడు విజయవాడకు సీఎం రేవంత్ రెడ్డి..!

హైదరాబాద్,ఏప్రిల్,29,తెలంగాణ పత్రిక: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం రోజు విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించనున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి.

## మే 7 నుంచి ఆర్టీసీ కార్మికుల నిరవధిక సమ్మె..!?



హైదరాబాద్,ఏప్రిల్,29,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్ర ప్రయాణికులకుబిగ్ అలర్ట్. ఆర్టీసీ కార్మికులు నిరవధిక సమ్మెకు రెడీ అవుతున్నారు. మే 7వ తేదీ నుంచి ఆర్టీసీ కార్మికుల నిరవధిక సమ్మెజరగనున్నట్లు వార్తలు వినిపిస్తున్నా యి. దీంతో తెలంగాణ రాష్ట్రంలో మీ ఆరవ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులుబంద్ కానున్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ పరిరక్షణ అలాగే విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ... ఆర్టీసీ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందుతుంది.

## జాతి వ్యతిరేక శక్తులపై 'స్పైవేర్' తప్పు కాదు..

- పెగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య.. దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి
- నివేదికను బహిర్గతం చేయబోమని స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం
- నివేదికను వీధి చర్చల అంశంగా మార్చకూడదని ధర్మాసనం వ్యాఖ్య
- వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘన ఆందోళనలను పరిశీలించే అవకాశం ఉందని సూచన
- జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం విచారణ...



న్యూఢిల్లీ,ఏప్రిల్ 29: నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది.జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగిఉండటం తప్పులేదని ఈ సందర్భంగా కోర్టు స్పష్టంచేసింది. అయితే ఆస్పైవేర్‌ను ఎలా, ఎవరిపై వినియోగించారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.

## తెలంగాణ ప్రతిష్ట పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు..

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్,29,తెలంగాణ పత్రిక: మిస్ వరల్డ్ -2025 పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పార్టిసిపెంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మిస్ వరల్డ్ -2025 ఏర్పాట్లపై ఇవాళ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, వేంనరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, తదితరులు హాజరైన ఈ సమీక్షలో.. మే 10 న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 అందాల పోటీకి సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## ఆధార్ లాగా భూధార్ కార్డులు : మంత్రి పొన్నం



హైదరాబాద్,ఏప్రిల్,29,తెలంగాణ పత్రిక: తెలంగాణలో ఆధార్ కార్డు లాగా భూధార్ కార్డులు వస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో లక్షలాది భూ సమస్యలు వచ్చాయని, ఇచ్చిన హామీ మేరకు నూతన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. భూ భారతిపై అన్ని మండలాల్లో అధికారుల చేత అవగాహన కల్పిస్తున్నామన్నారు. భూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి పై పంచాయతీలు హత్యల వరకు దారితీస్తున్నాయని అన్నారు.

## నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం..

**రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం**




హైదరాబాద్,ఏప్రిల్,29,తెలంగాణ పత్రిక: డ్రగ్స్ యువత జీవితాలను చిత్తుచేస్తోంది. మాదకద్రవ్యాల కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాదలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్,నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. రూ. 1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. నగరఅడిషనల్ సీపీవిశ్వప్రసాద్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.. హైదరాబాద్ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ విగ్,నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. వినియోగదారులు పేడ్లర్లుగా మారుతున్నారన్నారు.

## హైకోర్టును ఆశ్రయించిన ముగ్గురు ఐపీఎస్‌లు..!



హైదరాబాద్,ఏప్రిల్,29,తెలంగాణ పత్రిక: భూదాన్ భూముల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ముగ్గురు కీలక ఐపీఎస్ అధికారులు మంగళవారం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. 27మంది అధికారులకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని మొన్న సింగిల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సింగిల్ బెంచ్ తీర్పుపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్, స్వాతిలక్రా,సౌమ్యామిశ్రాలు హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181,182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాల భూదాన్ భూమి ఉన్న విషయం తెలిసిందే.అయితే ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది...

## చైనాలో ఘోర అగ్నిప్రమాదం.. 22 మంది మృతి..



లియోయాంగ్ : చైనాలో లోని లియోనింగ్ ప్రావిన్సులోని లియోయాంగ్ నగరంలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. లియోయాం గ్నగరంలోని ఓ ప్రముఖ రెస్టారెంట్ లో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రవదం జరిగింది. ఈ ఘటనలో 22 మంది ప్రాణాలు కోల్పోగా మరో 10 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ముందుగా కిచెన్ లో మంటలు చెలరేగగా.. రెస్టారెంట్ చెక్కతో నిర్మించినది కావడం వలన అవి ఒక్కసారిగా రెస్టారెంట్ అంతా వేగంగా వ్యాపించాయి. మధ్యాహ్న సమయం కావడంతో రెస్టారెంట్ లో కస్టమర్ల తాకిడి ఎక్కువగా ఉందని, మృతుల సంఖ్య భారీగా పెరగడానికి అది కూడా ఒక కారణమేనని స్థానిక అధికారులు పేర్కొన్నారు.

## బస్టాప్ లోకి దూసుకెళ్లిన వాహనం..

**ఇద్దరు నర్సింగ్ విద్యార్థులు మృతి**

గద్వాల,ఏప్రిల్ 29,తెలంగాణ పత్రిక: గద్వాల జిల్లా కేంద్రంలో నర్సింగ్ కాలేజీ విద్యార్థినీలు కాలేజీ ముగిసిన తర్వాత హాస్టల్ కు వెళ్లేందుకు కొత్త హౌసింగ్ బోర్డ్ టర్నింగ్ బస్టాప్ దగ్గర బస్సు కోసం ఆగారు. అంతలో ఓ వాహనం వారిపై నుంచి దూసుకెళ్లింది. దీంతో మ క్తల్ కు చెందిన మహేశ్వరి, వనపర్తికి చెందిన మనిషా స్పాట్ లోనే మృతి చెందారు.మరో ఇద్దరు విద్యార్థినీ లతో పాటు మరో ఇద్దరు చిన్నారులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## పాకిస్తాన్‌కి బిగ్ షాక్ ఇచ్చిన టర్కీ..!

న్యూఢిల్లీ,ఏప్రిల్ 29:పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత్,పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కమ్ముకుంది. రెండు దేశాలు కూడా యుద్ధానికి సిద్ధమయ్యేందుకు అవసరమైన మిలిటరీ ఎక్సర్‌సైజులు చేస్తున్నాయి. ఇదిలా ఉంటే,ఈ ఉగ్రవాద దాడిపైపలు దేశాలు స్పందించాయి. అమెరికా, రష్యా, ఇజ్రాయిల్, ఇటలీ, ఫ్రాన్స్ వంటి దేశాలు భారతదేశానికి మద్దతు పలికాయి. ఉగ్రవాదాన్ని అణిచివేయాలని, ఈ విషయంలో భారత్‌కి తాము మద్దతు తెలుపుతామని చెప్పాయి. ఇదిలా ఉంటే, పాకిస్తాన్ కూడా తన మిత్రులను కలుసుకుంటోంది. ప్రస్తుతం పాకిస్తాన్‌కి టర్కీ, చైనా, మలేషియా, అజర్ బైజార్ మంచి మిత్రులుగా ఉన్నాయి. తాజాగా,వస్తున్న సమాచారం ప్రకారం, టర్కీ పాకిస్తాన్‌కి ఈ వివాదంలో సాయం చేయలేమని ప్రకటించినట్లు సమాచారం. పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో టర్కీ, పాకిస్తాన్‌కి ఆయుధాలు,పంపినట్లు వార్తలు వచ్చాయి. సైనిక పరికరాలను ఇచ్చేందుకు టర్కీష్‌హెర్క్యూలస్ కరాచీలో దిగిందని నివేదికలు తెలిపాయి.

## 'కాళేశ్వరం' కమిషన్ గడువు పెంపు



హైదరాబాద్,ఏప్రిల్,29,తెలంగాణ పత్రిక: కాళేశ్వరంప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును తెలంగాణ ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. దీంతో ఈ ఏడాది మే 31 వరకు గడువు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 100రోజుల్లో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని తొలుత 2024 మార్చి లో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసింది.

# రాష్ట్ర ప్రజల అభివృద్ధికి - ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్- నూతి శ్రీకాంత్ గౌడ్



తెలంగాణ పత్రిక,హైదరాబాద్ ఏప్రిల్ 29: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం తన పాలన కొనసాగిస్తుందని తెలంగాణ బి. సి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణకు ప్రత్యేక సాంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయని, ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాల పోరాటం జరిగిందని, విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళల పోరాటం వల్లే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు అయిన ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని ఆకాంక్షల సాధన కోసం కాంగ్రెస్ కు పట్టం కట్టారని ఆయన అన్నారు. రేవంత్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిందని ఇంకా చేయవలసింది చాలా వుంది అన్నారు. 25 లక్షల 50 వేల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు, ఏటా ఎకరాకు 12 వేల చొప్పున రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ.12000 సహాయం తదితర అంశాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని, తొలి భారత ప్రధాని నెహ్రూ ప్రధానంగా నీటిపారుదల, విద్య, అంశాలపై దృష్టి పెట్టారని ఇందిరాగాంధీ రోటీ, కపడా ఔర్ మకాన్ నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని, ఆ తర్వాత ప్రధాన మంత్రులు పీవీ నరసింహారావు మన్మోహన్ సింగ్ ఆధునిక అభివృద్ధి, టెలికామ్, సాఫ్ట్ వేర్ వంటి సాంకేతిక విప్లవాలపై దృష్టి సారించారని వారి కృషి వల్లనే భారత్ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 60 వేలకు పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని ఏడాదిలోనే రాష్ట్రానికి 25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన కృషి ఫలించిందని అన్నారు. ఇటీవల రాజీవ్ యువ వికాసం పేరుతో ఒక అద్భుత పథకం ఆవిష్కృతమైందని ఒకటి రెండు నెలల్లో నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## డిటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి




సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి టీ ఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ 4వ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి అధ్యక్షతన స్థానిక పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్, సిరిసిల్లాలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సంస్కరణల పేరిట మూసి వేయకుండా మరింత బలోపేతం చేయాలని కోరారు. ఇటీవల ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సూచనల నేపంతో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను మూసివేయబోతున్నట్లు తెలుస్తున్నది. మండలానికి 7 లేదా 8 ప్రాథమిక పాఠశాలలు, మూడు లేదా నాలుగు మాత్రమే ఉన్నత పాఠశాలలు ఉంచి, మిగతా పాఠశాలలను సంస్కరణల పేరుతో మూసివేయబోతున్నట్లు తెలుస్తున్నది. ఆ ఆలోచనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక పాఠశాలలకు తరగతికి ఒక గదిని, తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని, విద్యార్థులకు ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ అందజేయాలని కోరారు. కొన్ని జిల్లాల్లో డీఈవోలు ఐదు సంవత్సరాలుగా ఒకే జిల్లాలో పనిచేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, ఫిర్యాదులు చేసినప్పటికీ విచారణ జరపడం లేదని తెలిపారు. ఒకే జిల్లాలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న డీఈఓ లను వెంటనే బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజి రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీ పడిన విధంగా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను, ఐదు విడతల డిఏలు విడుదల చేయాలని, పిఆర్సి కమిషన్ నివేదిక తెప్పించుకోకపోవడం శోచనీయమని, వెంటనే పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం గారు మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించుటకు చర్యలు గైకొనాలని, స్థానికత ఆధారంగా మిగిలిన 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవురం సుధాకర్ రెడ్డి కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టగా, కౌన్సిల్ సభ్యులు చర్చించి ఆమోదించడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా పూర్వ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరరావు, దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు వంగ తిరుపతి, విష్ణు ప్రసాద్, సురేష్, సరేందర్, రాజేశం, గణేష్, రవీందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలావుద్దీన్, కృష్ణారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, శంకర్, చక్రపాణి లతో పాటుగా 13 మండలాల బాధ్యులు, జిల్లా కౌన్సిలర్లు ఉమారాణి, ఆరాధన, పరమేశ్వరి తదితరులతో పాటుగా సీనియర్ డిటిఎఫ్ కార్యకర్తలు 100 మందికి పైగా పాల్గొన్నారు

# మార్కెట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

## - అతి త్వరలో మార్కెట్ నిర్మాణం పనులు పూర్తి చేస్తాం.- వాహనదారులకు అవస్థలు లేకుండా చర్యలు తీసుకుంటానన్న కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక): జిల్లాలో గల ములుగు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ- వంటిమామిడిని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రతిరోజు మార్కెట్ ఉదయం 04:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1:00 గంటవరకు నడుస్తుంది. ఆ సమయంలో ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలు అమ్ముకునే రైతులు మరియు వివిధ ప్రాంతాల నుండి కూరగాయలు కొనుగోలు చేసే వ్యాపారస్తులు వారి వాహనాలలో ఎక్కువగా రావడంతో వ్యాపారస్తులు మార్కెట్ లోపలికి వెళ్లకుండా రోడ్డుపైననే ఉంటూ వ్యాపారంకొనసాగిస్తున్నారు... ఇట్టి మార్కెట్ రాజీవ్ రహదారి ప్రక్కనే ఉండటం వలన ప్రతి రోజు హైదరాబాదు నుండి సిద్దిపేట, కరీంనగర్ కు వెళ్లే వాహనాలు ఎక్కువగా ఉండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుందని మార్కెట్ కమిటీ, పోలీస్ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వాహనాలలో కూరగాయలు తీసుకుని వచ్చి ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడం మూలంగా ట్రాఫిక్ జామ్ అయి రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మార్కెట్ యార్డుకు ముందు గల చిన్న తిమ్మాపూర్, లక్ష్మక్కపల్లి గ్రామాలకు సంభంధించి 55 ఎకరాల స్థల సేకరణకు రూ. 8.73 కోట్లు చెల్లించడం జరినదని... ఆ స్థలమును కేటాయించుటకై రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ తో మాట్లాడి ఇట్టి స్థలంలో మార్కెట్ నిర్మాణం కోసం ప్రపోజల్ పంపి అతి త్వరలో మార్కెట్ నిర్మాణం పనులు పూర్తి చేసి వాహనదారులకు అవస్థలు లేకుండా వంటిమామిడి కూరగాయల మార్కెట్ ని అక్కడికి తరలించేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బి. విజయ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, మార్కెట్ కార్యదర్శి బి. రేవంత్ ఉన్నారు.

# మహిళా డిగ్రీ కాలేజ్ లో ఉత్సాహంగా 2025 జోష్

ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలఉల్లాసంగా ఉత్సాహంగా 2025 జోష్ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ మన కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాను సాధించడంతో విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించగలు గుతున్నామని, మంచి ప్రణాళిక, నిరంతర శ్రమ, కృషి అంకితభావంతో విద్యార్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. కళాశాలలో చదువుతున్న రోజులు హ్యాపీ డేస్ లాంటివని, చదువుతో పాటు సమాంతరంగా కెరీర్ సంబంధించిన వాటికి సన్నద్ధమవుతూ ఉండాలన్నారు. త్వరలో విద్యార్థుల అవసరాల మేరకు మంచి డిమాండ్ ఉన్న పి.జి. కోర్సులు మొదలు పెట్టవచ్చున్నారు.

త్వరలోజరుగబోయే సెమిస్టర్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు.ఆఖరి సంవత్సర బి.ఏ విద్యార్థిని ఫలక్ కార్యక్రమానికి యాంకరింగ్ చేయగా మేఘన, శ్రీయ కుమారి, మీనాక్షి, తదితరులు తమ నృత్యాలతో వచ్చిన విద్యార్థులను అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య, డా. వరప్రసాద్, ఎం.ఎ. రహీమ్, శ్రీమతి సంగీత రాణి, డాక్టర్ వాసవి, కుమారి నీర్జ, మల్లికార్జున, జమున విద్యార్థులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్

## - సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజం



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక )సిరిసిల్లలోని లహరి గ్రాండ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం మంగళవారం జరిగింది. ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ పెరుమాళ్, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పిసిసి పరిశీలకులు కృష్ణారెడ్డి ఫక్రుద్దీన్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు, జిల్లా పరిధిలోని బ్లాక్, పట్టణ, మండల శాఖల అధ్యక్షులు, వివిధ మార్కెట్ కమిటీల చైర్మన్లు పాల్గొన్న సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు.గత నెల రోజులుగా ఏఐసీసీ పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని అన్ని విభాగాల సహాయ సహకారాలతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర విజయవంతమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తింపునిస్తుందన్నారు. బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బి ఆర్ ఎస్ పార్టీలో నాడు నేడు కెసిఆర్, కేటీఆర్, హరీష్, కవిత ఆ నలుగురే ఉన్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను టిఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని విమర్శించారు. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన మేరకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా ప్రతి ఒక్కరూ సంబర పడుతున్నారన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో ఎక్కడ కూడా సన్న బియ్యం పంపిణీ కావడం లేదని, బిజెపి పార్టీ నేతలు సన్నబియ్యం తామే పంపిణీ చేస్తున్నామని ఫ్లెక్సీలు కట్టడాన్ని విమర్శించారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో సన్న బియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదని నిలదీశారు. బీసీ కులగనన ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. మరికొన్ని పథకాలను త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ప్రకటించారు గత పదిహేళ్లుగా ఎదురుచూసిన నూతన రేషన్ కార్డులను మంజూర చేశామని వివరించారు.హైదరాబాదులో భారత్ సమ్మిట్ ప్రోగ్రాం జరగా ముఖ్య అతిథిగా రాహుల్ గాంధీ హాజరై పలు సూచనలు సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబులు రాష్ట్రానికి పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి రెండు లక్షల కోట్ల పై చిలుకు పెట్టుబడులు తెచ్చారని పేర్కొన్నారు. పార్టీలో అభిప్రాయాలు వేరైనా భిన్నాభిప్రాయాలు ఉన్న అంతిమంగా అందరి సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం మాత్రమేనని స్పష్టం చేశారు. సిరిసిల్లలో జరిగిన ప్రతి అంశాన్ని పిసిసి కమిటీకి అందజేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎవరికి ఇబ్బంది ఉన్న, వారికి తాను అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట ప్రాంతానికి పొలాలు ఎండిపోకుండా నీటిని విడుదల చేశామని మల్కాపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా నీరు అందించామన్నారు. కార్మిక, ధార్మిక క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. బకాయి పడ్డ నేతన్నల పెండింగ్ బిల్లులను ఇప్పించామని, నేతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ చేశామన్నారు. పార్కులో పలు అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. రాజన్న ఆలయ విస్తరణ పనుల కోసం శృంగేరి పీఠం వెళ్లడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి 100 కోట్లు ప్రతి ఏటా కేటాయిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. ముంపు గ్రామాల ప్రజలకు 4,696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు.

# రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ విడుదల చేయాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా విశ్రాంత ఉపాధ్యాయ సంఘాల జిల్లా కన్వీనర్ మల్లారపు పురుషోత్తం డిమాండ్




సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక )తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ టాప్ ప్ర ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగిన ధర్నాకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయు లు భారీ ఎత్తున కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా విశ్రాంత జిల్లా ఉపాధ్యాయ సంఘాల కన్వీనర్ మల్లారపు పురుషోత్తం మాట్లాడుతూ 2024 మార్చి నుండి పదవి విరమణ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ ఇప్పటివరకు విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు వచ్చే బెనిఫిట్స్ పైన ఎన్నో ఆశలు పెట్టుకొని అప్పులు చేసి ఆడపిల్లల పెళ్లిళ్లు ఇల్లు కట్టుకోవడం ఇలాంటివి చేశారన్నారు. తీసుకొచ్చిన డబ్బులు వడ్డీతో సహా తడిసి మోపిడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు వివరించారు అలాగే ప్రభుత్వం ఐదు డిఏలను పెండింగ్లో ఉంచిందని వాటిని వెంటనే చెల్లించాలని పిఆర్సి నివేదిక తెప్పించుకుని 1- 7 - 2023 నుండి అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ హెచ్ ఎస్ కింద హెల్త్ కార్డులపై గరిష్ట పరిమితి లేని నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి పరమేష్, జె ప్రకాష్ రావు, పి ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి... రైతులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 29పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి రైతులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేసారు.జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు రైతులకు మజ్జిగ పంపిణీ చేసేందుకు ఆదర్శ రైతు వెంకటేష్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.వేసవికాలంలో రైతులకు వడదెబ్బ కొట్టకుండా మజ్జిగ ఉపయోగ పడుతుందన్నారు.తోటి రైతులు రైతు వెంకటేష్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలన్నారు.ఈ సందర్భంగా ఆదర్శంగా నిలిచిన రైతు వెంకటేష్ ను అభినందిస్తూ వెంకటేష్ తో పాటు అతని తండ్రి అంజయ్య ని కలిపి కలెక్టర్ సన్మానించారు.ఎండాకాలంలో రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలంటే తోటి రైతుల సహకారం ఎంతో అవసరం అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు ధాన్యం దగ్గరే ఉండి ధాన్యాన్ని చూసుకుంటారని రైతులు బయటికి వెళ్లే పరిస్థితి ఉండదని, అందుకోసం వేడిని తట్టుకునేలా మజ్జిగ ద్రావణం అవసరమన్నారు.రైతుల కోసం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నీడ,చల్లని మంచినీరు,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి రైతుల కోసం ప్రత్యేకంగా మజ్జిగ అందించి వారి దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు.

# అంగరంగ వైభవంగా నిర్వహించనున్న మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాలు



సదాశివపేట, ఏప్రిల్ 29, (తెలంగాణ పత్రిక) వీరశైవ లింగాయత్ ఎడ్ల బజార్ సమాజం అధ్యక్షులు గందిగే రాజు. బుధవారం నాడు మహాత్మా బసవేశ్వర జయంతోత్సవం సందర్భంగా వీరశైవ లింగాయత్ ఎడ్ల బజార్ సమాజం తరపున స్థానిక బసవేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని, స్వామివారికి మహా రుద్రాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమం, సామూహిక ప్రార్థన, మహాత్మా బసవేశ్వరుని శోభయాత్ర, బసవేశ్వర డోలారోహణం కార్యక్రమాలన్నింటిలో సమాజ సభ్యులందరూ పాల్గొనాలని ఎడ్ల బజార్ సమాజం అధ్యక్షులు గందిగే రాజు కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గందిగేరాజు మాట్లాడుతూ మనుషుల మధ్య కదలాడిన దైవం, స్త్రీ పురుష అసమానతలను తొలగించడానికి కృషిచేసిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని, బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి వాటిని రుపుమాపేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. లోకంలో ఏ దురాచారాలైన స్వార్థపరులు సృష్టించినవే అంటూ వాటిపై సమరభేరి మోగించిన మానవతవాది, సర్వమత సమానత్వమే శాంతికి మూలమని ఉపదేశించడం జరిగిందన్నారు

# సంపాదకీయం

## సంక్షేమం పేరుతో.. దివాళా తీయిస్తే ఎలా ..?

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిష్ఠంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోం ది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి.

## భూభారతి చట్టంతో...
# రైతులకు, పట్టెదార్లకు మేలు!

### - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 ?(తెలంగాణ పత్రిక):అత్యంత పారదర్శకంగా రైతులకు, పట్టెదార్లకు మేలు జరగాలని జిల్లా స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలన్నే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. మర్కుక్ మండల కేంద్రంలోని రైతు వేదికలో, ములుగు మండల కేంద్రంలోని కే ఎస్ ఆర్ గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గతంలో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి ఏప్రిల్ 14న భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. సాదా బైనామా లో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతి లో కొత్త చట్టం తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు తెలిపితే నివృత్తి చేస్తారు. రెవెన్యూ రికార్డు లో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టం లో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై మరియు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం లో కల్పించారని తెలిపారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లా లో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయని చెప్పారు. మనిషికి ఆధార్ వలే భూమికి భూ దార్ కార్డ్ అని... భూమి యొక్క హద్దులు జీపిఆర్ఎస్ లో పొందుపరిచే విధంగా పగడ్బండిగా ఈ చట్టం భూ దార్ కార్డ్ ఉపయోగపడుతుందని దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈ చట్టం లో ఉందన్నారు. ఇక్కడ విచ్చేసి రైతులు, పట్టెదార్లు, ప్రజాప్రతినిధులు యొక్క సలహాలు సూచనలు అందించిన ప్రతి ఒక్క అంశాన్ని ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, వంటిమామిడి మార్కెట్ కమిటి చైర్మన్ విజయ మోహన్, ఆయా మండలం తహసిల్దార్, ఎంపీడీవో ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### డీఆర్ ఓ వెంకటేశ్వర్లు



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29: వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డీఆర్ ఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2975 మంది విద్యార్థుల కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని పేర్కొన్నారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్ పంకజ్ కుమార్, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీసీఎల్ ఏ.డి.ఈ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసీపి మాధవి, అగ్నిమాపక డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



సిరిసిల్ల, ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ద్వారా సర్వే చేసి అందించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని ఏప్రిల్ చివరినాటికి సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు భూ సేకరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ ఈ ఆర్%డ%బి రమణయ్య, ఈ ఈ మిషన్ భగీరథ జానకి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ సమాజం చౌకి మఠం నందు కుస్తీ పోటీలు



సదాశివపేట, ఏప్రిల్ 29, (తెలంగాణ పత్రిక ) సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం చౌకి మఠం శ్రీ జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ నందు శ్రీ మహాత్మా బసవేశ్వర -892- వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 04-04-2025 నుండి 30-4-2025 వరకు వివిధ రకాల సేవ పోటీ కార్యక్రమాలు నిర్వహించినట్లు అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. అదేవిధంగా అతి ప్రాచీనమైనటువంటి మల్ల యుద్ధము కుస్తీ పోటీలు ఈ సంవత్సరము సదాశివపేట చౌకి మఠం మందు నిర్వహించినట్లు మల్లన్న తెలియజేశారు.అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ కనుమరుగై తున్న కుస్తీ పోటీలను సమాజం పక్షాన ఈరోజు నిర్వహించడం చాలా సంతోషదాయకం కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతం నుండి పోటీదారులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతిగా 50 గ్రాముల వెండి ద్వితీయ బహుమతిగా 30 గ్రాముల వెండి తృతీయ బహుమతిగా 20 గ్రాముల వెండి ఆభరణాలను వారికి అందజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బడగామ శ్రీశైలం కోశాధికారి పులుమామిడి వీరేశం ఉపాధ్యక్షుడు గంటతల బసవరాజ్, ఉల్లిగడ్డ నాగన్న, సంగమేశ్వర్, పులుమామిడి సుధాకర్, దూది రామశెట్టి,రాచన్న స్వామి,చందు స్వామి, తుమ్మలపల్లి శంకర్ నాగిశెట్టి, జంగం మహేష్ స్వామి, మల్లయ్య స్వామి, ఈశ్వర్, అశోక్ స్వామి, నాగభూషణం మరియు గౌరవ సమాజ సభ్యులు, పోటీ దారులు వీక్షకులు పాల్గొన్నారు

# సిరిసిల్లలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జై బాబు జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నుండి గాంధీ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా పాత బస్టాండ్ మీదుగా లహరి గ్రాండ్ హాల్ వరకు ఈ పాదయాత్ర జరిగింది. గాంధీ చౌరస్తా వద్ద ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ పెరుమాళ్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ పరిశీలకులు కృష్ణారెడ్డి ఫక్రుద్దీన్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు, జిల్లా పరిధిలోని అన్ని బ్లాక్ పట్టణ మండల పాల్గొన్నారు.

# రామంచలో ముందస్తు బడిబాట కార్యక్రమం..



చిన్నకోడూరు, ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక):మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ఐదేళ్లు పైబడిన విద్యార్థుల వివరాలు సేకరించారు. ప్రైవేట్ పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లారు. పాఠశాలలో జరుగుతున్న బోధనా పద్ధతులను తెలిపారు. పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. రామంచ బడిలో చేర్పాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రైవేట్ పాఠశాలకు వెళుతున్న ఆరుగురు విద్యార్థులను తల్లిదండ్రులు రామంచ ప్రాథమిక పాఠశాలలో చేర్చారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. అంగన్ వాడి కేంద్రాలలో ఐదేళ్లు దాటిన పిల్లల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేశ్ కుమార్, వరప్రసాద్, యాదయ్య, లలిత ,సునీత, నాగమణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం



మెట్టుపల్లి, ఏప్రిల్, 29, ( తెలంగాణ పత్రిక ) మున్సిపల్ లేబర్ యూనియన్ వారు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ప్రతి నెల రెండో తారీఖున కార్మికుల జీతాలు చెల్లించాలని మా సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చినట్టు కార్మిక అధ్యక్షులు తెలిపారు రాష్ట్ర ఏఐటీయూసీ యూనియన్ వారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల రెండో తారీఖున జీతం ఇవ్వాలని సి డి ఎం ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, లేని యెడల మూడో తారీకు నుండి సమ్మె చేయడం జరుగుతుందని రాష్ట్ర నాయకులు ఆదేశాలు మేరకు మీకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.

# ఐకెపి సెంటర్ ప్రారంబించినలిమార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్

నల్లబెల్లి ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం లో ప్రియతమ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ నారక్కపేట గుండ్లపాడు కన్నారావు పేట్ బోలోని పల్లి గ్రామం లో ఐకెపి సెంటర్ లను ప్రారంభించిన్నారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మార్కెట్ డైరెక్టర్ జ్యోతి జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ ప్రధాన కార్యదర్శి చార్ల శివా రెడ్డి యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పురషోత్తం సురేష్ ఎస్టి సెల్ అధ్యక్షులు బహు సింగ్ నాయకులు బత్తిని మహేష్ కృష్ణ మునీందర్ రాయసబ్ శ్రీపతి సుమన్ వడ్లురి రమేష్ పోగుల కుమారస్వామి సుధాకర్ సంపత్ రెడ్డి శోభన్ సిద్ద సంతోష్ పాల్గొన్నారు



## పోలీస్ 30 యాక్ట్ ను బే ఖాతరు చేసిన వారిపై కేసుల నమోదు.

**- ఎస్పై చంద్రశేఖర్**

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో అనుమతి లేకుండా ధర్నాలు రాస్తారోకోలు చేయడం నిషేధమని అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని కొమరం భీమ్ ఆసిఫా జిల్లా రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు రెబ్బెన మండలం గోలేటి కి వెళ్లే దారిలో ఈ నెల 25న ఏ.ఐ.టి.యూ.సి నాయకులు భోగే ఉపేందర్ అనే వ్యక్తి కొంతమంది లారీ డ్రైవర్లతో , ఇతరులు కలిసి ఎలాంటి అనుమతి లేకుండా రాస్తారోకో చేశారు. ఇట్టి రాస్తారోకో వల్ల చాలామంది సామాన్య ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు, ట్రాఫిక్ జామ్ లాంటి సమస్య తలెత్తింది. జిల్లాలో 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున, అనుమతి లేకుండా రాస్తారోకో చేసిన, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించిన భోగే ఉపేందర్, అరికెల స్వామి, బర్దాల తిరుపతి, సులువ సతీష్, అయిల్లా ప్రశాంత్ ల పై రెబ్బెన పోలీస్ స్టేషన్లో కేసు నమోదు నమోదు చేయడం జరిగిందని రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వ లేదా పోలీస్ అనుమతి లేకుండా రాస్తారోకో లేదా ధర్నాలు చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# వివాహేతార సంబంధలతో గాలిలో కలుస్తున్న ప్రాణాలు

**- చిన్న భిన్న మవుతూ ఇంటి పెద్ద దిక్కు కోల్పోతున్న కుటుంబాలు**

పెద్దపల్లి ప్రతినిధిఏప్రిల్29 ( తెలంగాణపత్రిక ) భార్యాభర్తల బంధం అంటే నే మూడు ముళ్ల బంధం అగ్నిసాక్షి గా తాళి కట్టి న బంధం ఎంతో విలువైనది బంధం అంటే గొడవ పడడం, తిట్టుకోవడం, విడిపోవడం కాదు. భార్య భర్తల బంధం శాశ్వతం. ఒకరికొకరు శాశ్వతం ప్రతి భర్త తన భార్యను మరో తల్లి రూపంగా భావిస్తే ప్రతి భార్య తన భర్తను మొదటి బిడ్డగా భావిస్తుంది. కాపురంలో చిన్నపాటి తగాదాలు, గొడ వస్తే చక్కగా ఇద్దరూ చర్చించుకుని సమస్యను పరిష్కరించుకోవాలి. అప్పటికీ ఇద్దరి మధ్య సఖ్యత కుదరకపోతే విడిపోయి ఎవరి బతుకు వారి బతికేయవచ్చు. భార్యమీదగానీ, భర్తపైగానీ అనుమానం లాంటి కారణాలతో ఒకరిపై మరొకరు దాడి చేసుకునే పరిస్థితులను ప్రస్తుత సమాజంలో చూస్తున్నాం. అక్రమ సంబంధాలు హత్యలకూ దారి తీస్తున్నాయి ఎంతో విలువైనకాపురంలో చిన్నపాటి తగాదాలు, గొడ వస్తే చక్కగా ఇద్దరూ చర్చించుకుని సమస్యను పరిష్కరించుకోవాలి. అప్పటికీ ఇద్దరి మధ్య సఖ్యత కుదరకపోతే విడిపోయి ఎవరి బతుకు వారి బతికేయవచ్చు. సమాజం ఎటో వెళ్తుంది. రోజురోజుకు మానవ సంబంధాలు మట్టిలో కలిసిపోతున్నాయి. అగ్నిసాక్షిగా బంధువుల సమక్షంలో చేసుకున్న పెళ్లిళ్లకు విలువ లేకుండా పోతోంది. కట్టుకున్న భార్యలను, కలకాలం కలసి ఉండాల్సిన భర్తలను విస్మరిస్తూ వివాహేతర సంబంధాలతో కాపురాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఫలితంగా కడుపున పుట్టిన పిల్లలు, తమ పై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు నెలకొంటున్నాయి. జిల్లాలో వివాహేతర సంబంధాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఫలితంగా పచ్చని కుటుంబాలు ఆగం అవుతున్నాయి. వివాహేతర సంబంధాలకు అడ్డుగా మారుతున్నారని, సొంత భార్య, భర్తలనే హతమారుస్తున్నారు. దాంతో కుటుంబాల మధ్య వివాదాలు పెరిగి పోతున్నాయి. కొన్ని సంబంధాలుమాత్రం గ్రామాల్లో బహిర్గతం అవుతుండటంతో బహిరంగంగా పంచాయతీలు పెట్టి సెటిల్మెంట్లు చేస్తున్నారు. దాంతో ఆ కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో మొహం చెల్లక ఆత్మహత్యల బాట పడుతున్నారు. జిల్లాలో విచ్చలవిడిగా పెరుగుతున్న వివాహేతర సంబంధాల సంస్కృతికి అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో సైబర్ నేరాలు, ఆత్మహత్యల పై అవగాహన కల్పిస్తున్నట్టుగానే వివాహేతర సంబంధాల వల్ల కలిగే నష్టాల పై ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు పోలీసులు విఫలమవుతున్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు. అలాంటి సంఘటన మన పెద్దపల్లి జిల్లా లోప్రాణం తీసిన అక్రమ సంబంధం వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో సోమవారం మిట్ట మధ్యాహ్నం దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. పెద్దపల్లి మండలం అప్పన్నపేటగ్రామానికి చెందిన పొలం కుమార్ అనే యువకుడిని ధర్మారం మండలం దొంగతుర్తికి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్ కత్తితో మెడపై పొడిచి హత్య చేశాడు. కుమార్ కు 12 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. భార్య ముగ్గురు పిల్లలున్నారు. నింధితుడు సంతోష్ భార్యతో మృతుడికి వివాహేతర సంబంధం ఉందనే కారణం గానే హత్య జరిగినట్లు తెలుస్తుంది. హత్యకు



వివాహేతర సంబంధమే కారణమై ఉంటుందనే కోణంలోనే విచారణ చేపట్టినట్లు డీ.సీ.పీ, కరుణాకర్ తెలిపారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడైన వేల్పుల సంతోష్ ని మరియు ఒక మహిళను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని సంబంధిత పెద్దపల్లి పోలీస్ స్టేషన్ తరలించి విచారిస్తున్నారు. ఈ హత్యకు గల కారణాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. అయితే, ప్రాథమికంగా వివాహేతర సంబంధం ఈ ఘాతుకానికి దారితీసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దిశగా పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 29యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం సింగారం గ్రామానికి చెందిన జిట్టా అయిలయ్య గీత గార్లకు చెందిన సుమారు 50 గొర్రెలను కుక్కలు గాయపరిచగా అవి మరణించాయి. ఈ విషయం తెలుసుకొని మంగళవారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో 50వేల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ సందర్భంగా క్యామ మల్లేశం సొంతగా 10 వేల



రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): 139 వ మే డే కార్మిక దినోత్సవంగా ఏఐటీయూసీ యూనియన్ నిర్వహించిన పోటీలకు గెలుపొందిన శ్రామిక మహిళలకు కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. మహిళలకు సింగరేణి కలరిస్ వర్కర్స్ యూనియన్ గోలేటి బ్రాంచ్ కార్యదర్శ బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి , ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, మేజర్ జై శంకర్ ఉపాధ్యక్షులు బయ్య మొగిలి, పర్సనల్ ఆఫీసర్, నాగుల వేణు, రజిని కుమార్, చేతులు మీదుగా గెలుపొందిన మహిళలకు, భాగ్యలక్ష్మి,ప్రజ్వల,ధనలక్ష్మి, మల్లేశ్వరి, సంధ్య, సుమిత్ర,బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి , ఏరియ ఆర్గనైజింగ్ సెక్రటరీలు బీ జగ్గయ్య జూపాక రాజేష్, కే కిరణ్ బాబు, మీస చంద్రశేఖర్,డి దివాకర్, సహాయ కార్యదర్శి, మాల ఓదెలు, షిఫ్ట్ ఇంచార్జిలు, పుట్ట అంజయ్య, జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్, కోటి, ఎండి ఎండీ షేకిల్, పొట్ట రమేష్,



కమిటీ సభ్యులు, నరేష్, రాజ్ కుమార్, తిరుపతి,సుధీర్ , రామకిషన్ లక్ష్మీనారాయణ, రారాజు, సంతోష్ కుమార్, రెబ్బ స్వామి, గణేష్, ఆకుల రవి, రఘుపతి, తదితరులు పాల్గొన్నారులి

## రౌడీ షీటర్స్ వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

మఠంపల్లి, ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గజ్జె చరమంద రాజు మఠంపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించి, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి మాజీ రౌడీషీటర్ లను పిలిపించి వారికి మంగళవారం కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా మఠంపల్లి మండల పరిధిలోని గ్రామాలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని, మండలం ప్రశాంతంగా ఉండడంలో వారు తగిన పాత్ర పోషించాలని శాంతిభద్రతల విషయంలో క్రమశిక్షణతో ఉండాలి అని సూచించడం జరిగింది. అలాకాకుండా సూచనలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం పోలీసు వారు చర్యలు తీసుకుంటారని హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో మఠంపల్లి




ఎస్ఐ పి.బాబు , ఏ ఎస్ఐ శంకర్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## జిల్లాస్థాయి చదరంగం ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్ ప్రతినిధి ( తెలంగాణ పత్రిక )కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాస్థాయి చదరంగం ఎంపిక పోటీలను మే 4వ తేదీన మంచిర్యాల జిల్లా మందమరిలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సంపత్ కుమార్ ఉమ్మడి జిల్లా చెస్ కన్వీనర్ ఈగ కనకయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 7అండర్ 9విభాగాలలో ఎంపిక పోటీలు ఉంటాయని అలాగే అండర్ 15 బాలబాలికలకు ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొన్నదలచిన క్రీడాకారులు ఈ నెల3 వ తేదీలోగా 200 రూపాయల ప్రవేశ రుసుముతో చీఫ్ ఆర్బిటర్ అంబాల కల్పన వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు . పూర్తి వివరాలకు 8978 146 456 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.



## శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి, ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి మహాక్షేత్రంలో మంగళవారం శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికినిత్యకళ్యాణం దేవాలయఅర్చకులు తూమాటి శ్రీనివాసచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మి నరసింహమూర్తి వార్ల చే శాస్త్రోత్తముగా నిర్వహించబడింది.



## ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన డిప్యూటీ ఆర్ ఎం సుచరిత

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 29నూతనంగా డిప్యూటీ ఆర్ ఎం గా భాద్యతలు తీసుకొన్న సుచరిత,మంగళవారం యాదగిరిగుట్ట వెళుతూ మార్గమధ్యంలోని భువనగిరి బస్ స్టేషన్ ను సందర్శించారు. ప్రయాణికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా గజ్వేల్ ప్లాట్ ఫాం పక్కన గల మహిళల టాయిలెట్స్ కు వెళ్ళే దారిని వెంటనే మరమ్మతులు చేయించాలని , బస్టాండ్ లోని వాటర్ ట్యాంక్ ను వెంటనే శుభ్రం చేయాలని స్టేషన్ మేనేజర్ వెంకటయ్య ను ఆదేశించారు. బస్టాండ్ లోని పలు దుకాణాలు సందర్శించి ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధరకు అమ్మ రాదని అన్నారు. బస్టాండ్ లో ఉన్న క్యాంటీన్ లో కూరగాయలను శుభ్రంగా కడిగి వండాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హొటల్ యాజమాన్యంను ఆదేశించారు. ఆర్టీసీ బస్సుల కొరతను ప్రయాణికుల సమస్యలను,



టాయ్లేట్ల పరిశుభ్రత గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్టీసీ బస్ స్టేషన్ మేనేజర్ వెంకటయ్య, కంట్రోలర్ సోమరాజు, యాదగిరిగుట్ట టిఐ-2 శ్రీనివాస్,మణికంఠ, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిపిఎన్డిటి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం

సిరిసిల్ల, ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. రజిత ఆధ్వర్యంలో పి సి పి ఎన్ డి టి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ కమిటీ సమావేశంలో జిల్లాలో పి సి పి ఎన్ డి టి నిబంధనలు వ్యతిరేకంగా నిర్వహించే స్కానింగ్ సెంటర్లను, లింగ నిర్ధారణ తెలియజేసే స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు చట్ట ప్రకారము మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు10,000 రూపాయల జరిమానా విధిస్తామని గైనకాలజిస్ట్ డాక్టర్లకు, రేడియాలజిస్టుకు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు ఈ సందర్భంగా సూచించినారు. ఈ కమిటీ సమావేశంలో పి సి పి ఎన్ డి టి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, ఎన్జీవో ప్రెసిడెంట్ చింతూరు భాస్కర్, లీగల్ అడ్వైజర్ శాంతి శుక్ల, ఎన్జీవో కమిటీ



సభ్యురాలు ఝాన్సీ లక్ష్మి, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, హెచ్ ఇ బాలయ్య, డిఇఓ మహేష్ పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- పిట్టల అంజయ్య క్యాంపు ఇంచార్జీ**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 29తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికారత సంస్థ, జిల్లా యువజన క్రీడల శాఖలు సంయుక్తంగా నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఖో ఖో జాతీయ క్రీడాకారుడు,క్యాంపు ఇంచార్జీ పిట్టల అంజయ్య కోరారు. భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో మే 1 నుండి మే 31 వరకు నిర్వహించే వేసవి శిక్షణా శిబిర మైదానాన్ని మంగళవారం పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. అనాజీపురం మరియు చుట్టుప్రక్కల గ్రామాల్లోని పిల్లలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. 14 సంవత్సరాలలోపు పిల్లలకు వేసవి శిక్షణ శిబిరంలో ఖో-ఖో, 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, క్రీడలలో శిక్షణ ఇస్తారని ఆయన అన్నారు. ఉదయం 6 గంటల నానుండి 9 గంటల వరకు,సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను ఉత్తమ క్రీడాకారులుగా తయారు



చేయడానికి వేసవి ఉచిత శిక్షణ కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. తమ పిల్లలను చరవాణి, చెడు వ్యసనాల వైపు వెళ్ళకుండా,క్రీడలపై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. వేసవి శిక్షణ పూర్తిచేసుకున్న బాలబాలికలకు "పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు" అందజేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు శ్రీశైలం,సాయిరాం,ఇంద్రయ్య , సందీప్ ఎం.డి. అజార్, సోహెల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా హమీద్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29 రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు పేద కుటుంబానికి చెందిన రోడ్డ రేణుక ఇటీవల అనారోగ్యంతొ మరణించగా వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రేణుక ఆత్మ శాంతించాలని కొరుకుంటు వారి కుటుంబానికి తృనపాయంగా 25కెజిల సన్న బియ్యం వితరణగా



ఇవ్వడం జరిగింది రేణుక కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి హమీద్ కి కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శంకర్, మండల యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్, సీనియర్ నాయకులు జంగం రాజులు,బంగ్ల రాజు గౌడ్, లక్కం నాంపల్లి,టేకుమల్ల ప్రవీణ్ కుమార్, బంటు ప్రసాద్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రాంతం ఎర్రంపాడు గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం

**- ఆదివాసి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**- భద్రాచలం ఏ ఎస్ పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్**

చర్ల ఏప్రిల్ 29(తెలంగాణ పత్రికభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడులో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ ఎస్ పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ పాల్గొన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు, చిన్న పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్ సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించ వద్దని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ, ఎస్ఐ లు కేశవ, కార్తీక్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ వద్దు పాత పద్ధతి ముద్దు...

**- దస్తావేజు లేఖర్లు నిరసన కార్యక్రమం.**

**- ఈ మార్పుతో మా జీవన ఉపాధి కోల్పోయింది. మమ్మల్ని గుర్తించండి..**

**- కొత్తగూడెం సబ్ రిజిస్టర్ జోన్ ప్రజానీకం.**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు. ఈరోజు దస్తావేజు లేఖర్లు నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ యొక్క కార్యక్రమంలో మాట్లాడుతూ. కొత్తగూడెం సబ్ రిజిస్టర్ జోన్ నందు నివాసముంటున్న అనేక కుటుంబాలు తమ సొంత ఇంటిని నిర్మించుకొని సంబంధిత మున్సిపాలిటీ గ్రామపంచాయితీ అధికారుల్ని డోర్ నెంబర్లు మరియు అసైన్మెంట్ నెంబర్లో నమోదు చేయించుకున్నారు, కొన్ని సందర్భాలలో వీరు అధికారిక స్థల పట్టాలు లేకుండానే నివాసాలు నిర్మించుకొని గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ నివాసం ఉంటున్నారు. ఈ తరహా స్థలాలు మరియు నివాస గృహాలు సంబంధించిన రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా సంబంధించిన సక్రమ చట్టబద్ధత ఏర్పడుతుంది. భవిష్యత్తులో వారసత్వం కొనుగోలు అమ్మకము లాంటి వ్యవహారాలు వివిరిగా. జరుగుతున్నాయి, అంతే ప్రస్తుతం మున్సిపాలిటీ గ్రామపంచాయితీ జారీచేసిన అసైన్మెంట్ నెంబర్ ఆధారంగా మీ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో కొన్ని అడ్డంకులు ఏర్పడుతున్నాయి, దీని వలన ప్రజలు తమ ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకోలేక భవిష్యత్తులతో హక్కులను రుజువు చేయడంలో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే కుటుంబ సభ్యుల మధ్య లేదా సంబంధిత భాగస్వామ్యంలో భూతగాదలకు. సానుకూలంగా జరగాలని అందరూ కోరుతున్నారు. ఏజెన్సీ ఆధారిత కొన్నిచోట్ల నమోదు



చేయకూడదన్న ఆంక్షలు వలన ప్రజలకు అనేక సమస్యలు తలెత్తుతున్నాయి, దీని వలన కుటుంబ సభ్యుల మధ్య మనస్పర్థలు ఆస్తి విషయంలో వివాదాలు. ఎక్కువవుతున్నాయి. ఈ పరిస్థితిలన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సులభంగా చట్టబద్ధంగా వారి ఆస్తులను నమోదు చేసుకుని అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఇట్టి అసైన్మెంట్ నెంబర్లు ఆధారంగా రిజిస్ట్రేషన్లు మరియు ఏజెన్సీ తో చట్టపరంగా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని మీ అధికారిక పరిధిలో ఉన్న నిబంధన ప్రకారం దీనికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవాల్సిందిగా,మేము కోరుచున్నాము. కొత్తగూడెం సబ్ రిజిస్టర్ జోన్ ప్రజలతో ఎంతోమంది తమ ఆస్తుల పట్ల అంకిత భావంతో కూడిన నమ్మకాన్ని పొందగలుగుతున్నాయి, ఇది వారి భవిష్యత్తు తరాలను కూడా మేలు కోరి ఒక శుభకార్యం అవుతుంది. కావున ఈ అంశాన్ని పరిగణం లో తీసుకొని ఇంటి అసైన్మెంట్ నెంబర్లు ఆధారంగా రిజిస్ట్రేషన్లు మరియు ఏజెన్సీ ఆధారితగా అనుమతినిచ్చే విధంగా తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుచున్నాము. ఈ యొక్క కార్యక్రమంలో. దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు.

# ఇద్దరు రౌడీ షీటర్లు అరెస్ట్...

**- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 29 : రౌడీ షీటర్ షేక్ ఇర్ఫాన్ గంజాయి సేవించినందుకు అరెస్ట్ ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు పబ్లిక్ ప్లేస్ లో నందు, రోడ్లపై సిగరెట్ తాగుతూ, రాష్ డ్రైవింగ్ చేస్తూ, మద్యం సేవిస్తూ సోషల్ మీడియా నందు రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారం చర్యలు. మరొక కేసులో డబ్బులు వసూలు చేస్తూ బెదిరించిన వ్యక్తి అరెస్ట్. ఎగ్జిబిషన్ వ్యాపారి వద్ద బెదిరించిన నిందితుడు మోసిన్ అరెస్ట్.వివరణ :-ఆదిలాబాద్ పట్టణంలో సోమవారం రాత్రి రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.. మొదటి కేసు నందు షేక్ ఇర్ఫాన్ మన్నాన్ అనే రౌడీ షీటర్ సిగరెట్ తాగుతూ, రాష్ డ్రైవింగ్ చేస్తూ సోషల్ మీడియా నందు పోస్ట్ నందుకు అతనిని పోలీస్ స్టేషన్కు తీసుకురాగా, అనుమానంతో అతనిపై గంజాయి టెస్ట్ చేయగా, గంజాయి సేవించడం నిర్ధారణ కావడంతో, అతనిపై గంజాయి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. .అదేవిధంగా రెండవ కేసులో ఆదిలాబాద్ పట్టణంలోని ఎగ్జిబిషన్



గ్రౌండ్ వద్ద ఎగ్జిబిషన్ వ్యాపారితో సయ్యద్ మోసిన్ అనే వ్యక్తి డబ్బులు కావాలంటు బెదిరించడంతో అతనిపై ఎక్స్టార్షన్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. . అతని సోమవారం అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు.సోషల్ మీడియా నందు పబ్లిక్ స్థలాలలో, రోడ్ల పై కత్తులతో, రాష్ డ్రైవింగ్ చేస్తూ, సిగరెట్ తాగుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీసీ విద్యార్థి సంఘం నేతల ముందస్తు అరెస్టులు

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి జిల్లాలో కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడికి పిలుపునిచ్చిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాషను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు చేశారు. బీసీ సంఘం నేత ఆర్ కృష్ణయ్య రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ పిలుపు మేరకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విద్యార్థులకు విడుదల చేయాలని ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడికి వెళ్లిన బీసీ విద్యార్థి సంఘం నేతలను అక్రమంగా అరెస్టు ముందస్తు చేయడాన్ని బీసీ విద్యార్థి సంఘం భాష తెలిపారు. అరెస్టులతో విద్యార్థి సంఘం నేతల అక్రమంగా అరెస్టులు చేయడానికి సాయి భాషా తీవ్రంగా ఖండించారు. ముందస్తు అరెస్టులతో విద్యార్థుల సంఘాల నేతలను ఎప్పటికీ ఆపలేరని ఇలాంటి చర్యలు తీసుకోరాదని ఆయన డిమాండ్





చేశారు. ప్రభుత్వం చెప్పినట్లుగానే స్కాలర్షిప్ల ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం దుర్మార్గపు చర్య కాదా అని ఆయన మాట్లాడారు. ఇలాంటి అప్పుడు కలెక్టర్ ఆర్డిఓను ఎమ్మార్వోలను అడగడం తప్పు కాదని ఎప్పుడైనా అడగొచ్చు కానీ ముందస్తు అరెస్టులతో విద్యార్థులను ఎప్పుడూ దొంగ తీసుకోవాలని చూడొద్దని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు సంగారెడ్డి జిల్లా కలెక్టరుకుఆహ్వానం...

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) కొండాపూర్ మండలం మారేపల్లి లోని శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ అష్టమ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతం సోమవారం అందజేశారు. మీ మూడు నుంచి ఏడవ తేదీ వరకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు కలెక్టర్కు తెలిపారు. ఈ కార్యక్రమాలకు కలెక్టర్ తప్పక హాజరుకావాలని వారు ఆహ్వాన పత్రికను కలెక్టర్కు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు రమేష్, శివకుమార్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



# బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

వేములవాడ,ఏప్రిల్,29, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తులతో కిటకిలాడింది. ఆనవాయితి ప్రకారం సోమవారం తమ ఇష్ట దైవమైన రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి నెత్తిన బోనాలతో డబ్బు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు ముందుగా పోచమ్మ అమ్మవారి కి బోనాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. అమ్మవారు అందర్నీ చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు.



# పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ ఆల్ టు వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి

వేములవాడ,ఏప్రిల్,29, తెలంగాణ పత్రిక. జమ్ముకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ వేములవాడలోని అమరవీరుల స్తూపం వద్ద వేములవాడ ఆల్ టు వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వేములవాడ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు పిట్టల నాగరాజు మాట్లాడుతూ అమాయకులపై దాడులు జరపడం చాలా బాధాకరమన్నారు. కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు.వారి వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గడ్డం



శ్రీనివాస్, సంజీవ్, సురేష్, కిషన్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి అమలుతో భూసమస్యల పరిష్కారం

**- కుభీర్ మండల భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**


నిర్మల్ జిల్లా- (ప్రతినిధి ( సాయన్న ) ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక )ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం అమలుతో సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం కుభీర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతన భూభారతి (ఆర్వోఆర్ చట్టం -2025) ను రూపొందించిందన్నారు. ఈ చట్టం అమలుతో ధరణి చట్టం అమలుకు పూర్వం వినియోగంలో ఉన్న సాదాబైనామా ప్రక్రియ వినియోగంలోకి రానుందని, దీంతో ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ధరణి చట్టంతో భూసమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చిందన్నారు. ఈ భూభారతి చట్టం అమలుతో దాదాపు అన్ని భూ సమస్యలకు తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. నూతన చట్టం ప్రకారం ప్రజలు భూ సమస్యలకు దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత అధికారులు ఖచితంగా నిర్ణిత గడువులోగా ఆ దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలు తమ భూ సమస్యల దరఖాస్తు లను స్వీకరించడం



జరుగుతుందని తెలిపారు. అనంతరం సదస్సుకు హాజరైన ప్రజలు, రైతుల భూ సమస్యలు విని, పరిష్కారానికి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ శివరాజ్, ఎంపీడీవో నవనీత్, అధికారులు, ప్రజలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-29 నిజామాబాద్ నగరంలోని గంగస్థాన్ ఫేస్ 1 లో జరుగుతున్నా భూగర్భజలాల పనులను మరియు మురుగు నీటి శుద్ధికరణ కర్మాగారాన్ని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర అండ్ రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిజామాబాద్ కార్పొరేషన్ కి అమృత్ -2 కింద నిజామాబాద్ నగరానికి భూగర్భజలాల అభివృద్ధి అండ్ వాటర్ వర్క్స్ పనులకు సుమారు 400 కోట్లు విడుదల కావడం జరిగింది అన్నారు.భూగర్భ జలాల పనులలో భాగంగా నగరంలో 150 మాన్ హోల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేయడం జరిగిందన్నారు.నగరంలో భూగర్భజలాల పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు.వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు %౦% కాంట్రాక్టర్ కు సూచించారుఅర్బన్ నియోజకవర్గంలో రాబోయే ఏడాదిన్నార కాలంలో ప్రతి ఇంటికి డ్రైనేజీ కనెక్షన్ ఇచ్చి నగరంలో డ్రైనేజీ సమస్య తీరుస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ నగేష్ రెడ్డి, సాయి చంద్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, బీజేపీ కంటేశ్వర్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, బీజేపీ నాయకులు సాయి ప్రవీణ్, మఠం పవన్, ఆనంద్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ కి విస్తృత ప్రయత్నం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 29: నిజామాబాద్ నగరంలో తలెత్తుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను నుడా చైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్,ట్రాఫిక్ ఏసీపీ నారాయణ,ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ప్రవీణ్ పరిశీలించారు.నూతన ట్రాఫిక్ జంక్షన్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు.అలాగేఎన్టీఆర్ చౌరస్తా తో ఎల్లమ్మగుట్ట చౌరస్తా,పులాంగ్, వినాయకనగర్,ర్ చౌరస్తా,ఖిలా చౌరస్తా, గోశాల రోడ్, అర్సపల్లి ,ట్రాఫిక్ జంక్షన్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలువినాయక్ నగర్,బోధన్ రోడ్, గౌతం నగర్,హైదరాబాద్ బైపాస్ ఏరియాల్లో నీరు నిలిచే ప్రదేశాలను పరిశీలించి వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురుకాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.పెద్ద డ్రెయినేజీలను నిర్మించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృషితో స్మార్ట్ సిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.వారి ఆధ్వర్యంలో నగరంతోపాటు జిల్లా అభివృద్ధి చెందుతోందని,వీరి ఆధ్వర్యంలో జిల్లా మరియు నగరం అభివృద్ధి చెందుతున్నందుకు జిల్లా మరియు నగర ప్రజల తరుపున కేశ వేణు కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి రద్దీ దృష్ట్యా ఆర్పీఎఫ్ ప్రయాణికులు మరియు రైళ్ల భద్రతను కట్టుదిట్టం



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక) వేసవి రద్దీ దృష్ట్యా, 29.04.2025న, ఆర్పి ఎఫ్ ప్రయాణికులు మరియు రైళ్ల భద్రతను కట్టుదిట్టం చేసింది మరియు ఈ విషయంలో, ఇన్‌స్పెక్టర్/రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్/భద్రాచలం రోడ్డులోని టి ఎస్ ఆర్.కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్/ఆర్పి ఎఫ్/భద్రాచలం రోడ్డులోని శ్రీ. మట్టే సాయి, ఆర్పి ఎఫ్ సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంతం మరియు రైళ్లలో మంటలు కలిగించే, మాదకద్రవ్యాల రవాణా కోసం తనిఖీలు నిర్వహించారు మరియు ట్రాక్‌లపై అతిక్రమించడం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు మరియు అనుమానాస్పద వ్యక్తులు మరియు లగేజీలను తనిఖీ చేశారు. ఇంకా, ఇన్‌స్పెక్టర్/ఆర్పి ఎఫ్/భద్రాచలం రోడ్డులోని ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.

## మొగ్పాల్ పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-29నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస మొగ్పాల్ పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ మొత్తం కలియ తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.రిసిప్షన్ సెంటర్ పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5 ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు.వాహనాల పార్కింగ్ చూసారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మేట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు , దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారుగెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలని అన్నారుసిబ్బ%శీ%ది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొనరు.ఈ సందర్బంగ నిజామాబాదు సౌత్ రూరల్ సీఐ ఎన్ సతీష్ కుమార్, మొగ్పాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యాదగిరి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 29:ఈ రోజు పిసిసి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ, సంస్థాగత ఎన్నికల జిల్లా అబ్జర్వర్ బాల్మూర్ వెంకట్,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...నాయకులుగా మనం ప్రజల సమస్యలు తీర్చడానికే ఎక్కువ సమయం ఇవ్వాలని,అప్పుడే ప్రజా నాయకులం అవుతాం తప్ప పదవుల కోసం పాకులాడితే కుదరదని అన్నారు. బీజేపీ బిఆ ర్ఎస్ జిల్లాకు చేసిందేమీ లేదు.ఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలినేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు త్రాగు సాగు నీరు అందాలని ప్యాకేజ్ 21,22,23 ప్రాజెక్టు తీసుకువస్తే దానిని వారి స్వార్థల కొరకు ఆపినారు 300 కోట్లతో అయిపోయే పనిని 3000 కోట్లు పెట్టీ కాంట్రాక్టులకు ఇచ్చారు చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్ళాలిప్రజలకు సేవ చేసేవిధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలియంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాముకార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాంజిల్లాలో క్రమపద్ధతిలో నీళ్ల నిల్వ చేస్తూ పంటలు పండిస్తున్నాము అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలిఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలికార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం,భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నావకెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారుకానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుంది.ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారు.మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయిఈ కార్యక్రమంలో ,సంస్థాగత ఎన్నికల జిల్లా అబ్జర్వర్ బాల్మూర్ వెంకట్ మాట్లాడుతూ...ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే , ఎంపీ రాహుల్ గాంధీ , సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే విధంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,క్షేత్ర స్థాయిలో సంస్థాగతంగా పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ సిద్ధాంతాలు నమ్ముకున్న వారిని అబ్జర్వర్లుగా నియమించారు.జిల్లాకు కాంగ్రెస్ కార్యకర్తగా రావడం జరిగింది.జిల్లాలో అన్ని అసెంబ్లీ లలో పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించేవిదంగా సమావేశం నిర్వహించడం జరుగుతుంది జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమనికి సంబంధించి జిల్లా స్థాయిలో ఒక బహిరంగ సభ నిర్వహించాల్సి ఉంటుందిఅన్ని నియోజకవర్గాల నాయకులను సమన్వయం చేసుకొని ఎప్పుడూ సమావేశం నిర్వహించడం జరుగుతుంది అనే విషయం పిసిసి ఆడియానికి తెలపాల్సి ఉంటుంది.జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగిన విధంగా అన్ని అసెంబ్లీలో అందరూ నాయకులను కలుపుకొని మే 4 నుండి మే 10 తేదీ లోపు నియోజకవర్గ సమావేశాలు నిర్వహించాలిఅసెంబ్లీ సమావేశాలు ఎప్పుడూ నిర్వహిస్తున్నారూ అనేది తేదీలు తెలపాలిపార్టీ కష్టపడ్డ వారిని గుర్తిస్తుందిరాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ ఆదేశాల మేరకు వేరే నియోజకవర్గం లో పనిచేశాను. ఉపఎన్నికల్లో ఓటమిపాలైన పార్టీ బలోపేతం కొరకు కష్టపడి పనిచేశాను.ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడిగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేశాను.పార్టీ రాష్ట్ర నాయకత్వం నా శ్రమను గుర్తించి నాకు ఎమ్మెల్సీ గా అవకాశం ఇచ్చిందిపార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచేది ఎవరు.రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి.కావున మనలో మనం కలిసి ఉండాలి పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది మండల అధ్యక్షులుగా 5 పేర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా 3 పేర్లు ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు 5 పేర్లు తీసుకోవడం జరుగుతుంది.2017 కన్నా ముందు ఎవరైతే పార్టీలో ఉన్నారో వారికే ముందు అవకాశం ఇవ్వడం జరుగుతుంది.ఎవరినైనా అభ్యర్థిగా ఇచ్చే ముందు వారి మొత్తం అనుభవం,ఇప్పటివరకు పార్టీ కోసం ఎన్నికల్లో పనిచేశారు మొత్తం రిపోర్ట్ ఇవ్వాలిఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి కారణమయ్యలో వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికే మేము ఇక్కడికి వచ్చాము.క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి అన్నారుఈ కార్యక్రమంలో జై బాపు జై భీం జై సంవిధాన్ బోధన్ అర్బన్ ఇంచార్జి సత్యనారాయణ,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,రాష్ట్ర విత్తనబివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ ఎమ్మెల్సీ లు రాజేశ్వర్,అరికేలా నర్సారెడ్డి,ఆకుల లలిత,ఏనుగు రవీందర్రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, ఐ డి సి ఎం ఎసచైర్మన్ తారా చాంద్,ఆర్మూర్ వినయ్ రెడ్డి,బాల్కొండ సునిల్ రెడ్డి,జావేద్ అక్రమ్,మరియు జిల్లా వివిధ అనుబంగ విభాగాల అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం

**- అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**- పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-29 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఆడిటోరియం హాల్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని, భూభారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రధానంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని, ఏ విధంగా చూసినా ఇది రైతులకు వారి భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించేలా అన్ని అంశాలను పొందుపర్చారని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. కాగా, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తొలి విడతగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 మంది చొప్పున నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు అందరూ ఇళ్లను నిర్మించుకునేలా వారికి తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా నామమాత్రపు రుసుముతో ఇసుక సరఫరా అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ధరణి వల్ల పరిష్కారం కాని అనేక భూ సంబంధిత సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం జరిగేలా ప్రభుత్వం ఈ నూతన చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. ధరణిలో ఉన్న భూముల రికార్డులను భూభారతిలో నమోదు చేస్తారని అన్నారు. భూమి వివరాలు ఏమైనా తప్పుగా నమోదైతే, భూ భారతి చట్టం అమలులోకి వచ్చిన ఏడాది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే, జూన్ మాసాలలో నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ అన్ని రెవెన్యూ గ్రామాలలో అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, భూ సమస్యలు కలిగిన రైతులు ఈ సదస్సులలో అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ లు తమతమ స్థాయిలో విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. వీటిపై రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని వివరించారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలోనే భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. అంతేకాకుండా భూమి వివరాలు, హద్దులను స్పష్టంగా సూచించేలా భూ పటం (సర్వే మ్యాప్)ను పట్టా పాస్ బుక్కులలో పొందుపరుస్తారని అన్నారు. భూమి హక్కుల రికార్డులు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. ఇదివరకు అమలులో ఉన్న ధరణి చట్టంలో ఎవరైనా తమ రికార్డులను కనిపించకుండా చేసుకునే విధానం ఉండేదని, ప్రస్తుత భూ భారతి చట్టంలో హక్కుల రికార్డు పారదర్శకంగా ఉంటుందన్నారు. ఎవరైనా సర్టిఫైడ్ కాపీలు కావాలంటే భూ భారతిలోని ఫారంలో రూ.10 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని, తహశీల్దార్ సర్టిఫైడ్ కాపీలు జారీ చేస్తారని సూచించారు. గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్, మార్పుల రిజిస్టర్, నీటి వనరుల రిజిస్టర్లను ప్రభుత్వం నిర్వహిస్తుందని, భూమి హక్కుల రికార్డుల్లోని వివరాలను ఈ రికార్డులో ఆన్ లైన్ ద్వారా పొందుపరుస్తారని తెలిపారు. మ్యుటేషన్ చేసిన ప్రతిసారి ఆన్లైన్ లో గ్రామ లెక్కల్లో మార్పులు జరుగుతాయని, ప్రతి సంవత్సరం డిసెంబరు 31వ తేదీన గ్రామ రెవెన్యూ రికార్డులను ప్రింట్ తీసి భద్రపరుస్తారని అన్నారు. ఏటేటా రిజిస్టర్ల వివరాల అప్ డేట్, నిర్వహణ వల్ల భూముల వివరాలు పక్కాగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలైన తర్వాత గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ నిలిచిపోయిందని, తిరిగి ప్రస్తుతం భూభారతి తో మళ్లీ రికార్డుల నిర్వహణ జరుగుతుందని వివరించారు. మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ లలో అధికారులు ఎవరైనా కావాలని తప్పిదాలకు పాల్పడితే, అలాంటి వారిపై కేసులు నమోదు చేసేలా భూభారతి చట్టంలో నిబంధనలు పొందుపర్చారని, తద్వారా పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే, సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సదస్సులో భూభారతి చట్టంపై రైతులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారానికి 'భూభారతి' దోహదం

**- అందకూరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా- ప్రతినిధి( సాయన్న ) ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక )రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండలంలోనిఅందకూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై అధికారులు రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ చట్టం ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల క్రమబద్ధీకరణకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. మే 1నుండి అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు హాజరై రైతు సదస్సులు నిర్వహిస్తారని, రైతులు తమ భూ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు అవకాశం కూడా ఉందని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవోలు విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని, ఏవైనా అభ్యంతరాలుంటే రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. దీనికోసం రెండంచెల అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తామని చెప్పారు. ప్రతి భూమికి ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ కేటాయించి, స్పష్టమైన హద్దులు, భూ పటాలతో కూడిన పట్టా పాస్‌బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డులు పారదర్శకంగా ఉంటాయని తెలిపారు. ధరణి అమలుతో గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో వచ్చిన అంతరాన్ని పూడ్చిపెట్టిందని, ఇకపై ప్రతిసారి మ్యుటేషన్ జరిగినప్పుడే గ్రామ



లెక్కల్లో మార్పులు ఆన్ లైన్ లో నమోదు కానున్నాయని వివరించారు. ఈ చట్టం అమలుతో వారసత్వ భూముల బదలాయింపు, పట్టాదార్ పాస్ పుస్తకాల మార్పిడి, పట్టాలలో తప్పుల సవరణ వంటి సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. అనంతరంసదస్సులో పాల్గొన్న ప్రజలు తమ వివిధ భూ సమస్యలను కలెక్టర్ కు వివరించారు. తహసిల్దార్ పరిధిలో పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే విచారించి పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ఇతర సమస్యలను భూ భారతి చట్టం ప్రకారం పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో లింబాద్రి, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి



**- నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్జగిత్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తక్కళ్లపెల్లి మాజీ సర్పంచ్ దశరథ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తక్కళ్లపెల్లి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపెల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ దశరథ రెడ్డి గుండెపోటుతో మరణించగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.జీవన్ రెడ్డి వెంట నాయకులు గాజంగి నందయ్య, ముస్కు దామోదర్ రెడ్డి, ధర రమేష్ బాబు, జున్ను రాజేందర్,నాయకులు తదితరులున్నారు.

# దేవదాస్ మరణం తీరని లోటు..



**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ అందుకుతండా గ్రామ కమిటీ అధ్యక్షుడు బోయిని దేవదాస్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రోజు చిట్యాల మండలం అందుకుతండా గ్రామంలో దేవదాస్ అంత్యక్రియలు క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో జరిగాయి. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం దేవదాస్ పార్థివ దేహం వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేవదాస్ శవపేటికను ఎమ్మెల్యే కొద్దిసేపు మోసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవదాస్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు తీరని లోటని అన్నారు. దేవదాస్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని , దేవదాస్ ఇద్దరు పిల్లలను రెసిడెన్షియల్ స్కూల్ లో చేర్పించి, వారి ఉన్నత విద్య చదువులకు పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

# ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపి వేయాలి




**-మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**
**-ఆదివాసి,దళిత,గిరిజన,ప్రజా సంఘాల నాయకుల డిమాండ్!**
**-నేడుములుగులో జరిగే శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపు**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసి,దళిత,గిరిజన, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ మూలంగా నిరాయుదులైన ఆదివాసీలు,మహిళలు,చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని,ప్రజలు సాధారణ జీవితం గడపలేక భయాందోళనలు చెందుతున్నారని,తాగు నీరును కూడా సేకరించుకోలేని దీన స్థితిలో చనిపోయే స్థితి కి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సైనిక చర్య ను నిలిపి వేసి,ఆదివాసి ప్రాంతంలో అభివృద్దిని స్థాపించుటకు తక్షణం మావోయిస్టులతో చర్చలు జరపాలని కోరారు.నేడు ములుగులో జరిగే శాంతి ర్యాలీలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు,వివిధ ప్రజాసంఘాలు,కుల సంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన,ఆదివాసి,ప్రజాసంఘాల నాయకులు సోమ రామ్మూర్తి,జిలుకర శ్రీనివాస్,మాదాసి సురేష్,బొట్ల బిక్షపతి,జై సింగ్ రాథోడ్,నున్న అప్పారావు,సిద్ధమైన లక్ష్మీనారాయణ,తెలంగాణ కొమురయ్య,ఐతం నగేష్ బాదావత్ రాజు,అజ్మీర వెంకట్,సిద్దిరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సేకరించిన ధాన్యం తరలింపునకు ప్రత్యేక చర్యలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- వేములవాడ నియోజకవర్గంలోని 74 కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ప్రారంభించాలి**
**- 150 లారీలు అదనంగా సిద్ధం**
**- మిల్లులకు తరలించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తారు**
**- జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు తదితర అంశాల పై ప్రభుత్వ విప్, కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం**

సిరిసిల్ల, ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక)జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం తరలింపులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో యాసంగి సీజన్లో ధాన్యం సేకరణ తరలింపు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం మంగళవారం సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై సమీక్షించారు. ముందుగా జిల్లాలోని ఆయా మండలాల వారిగా ఎంత ధాన్యం ఉత్పత్తి అయిందో వ్యవసాయ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఐకెపి, పిఎసిఎస్, డిసిఎంఎస్ తదితర కేంద్రాల ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు ఎంత మిల్లులకు తరలించారో ఆరా తీశారు. తేదీ 28- 04 - 2025 వరకు మొత్తం 50 వేల మెట్రిక్ టన్నులు సేకరించామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులు పడవద్దని సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు ఒప్పందం చేసుకున్న లారీల కాంట్రాక్టర్ జిల్లాలోని ఐదు రూట్లలో దాదాపు 500 లారీలు సమకూర్చాల్సి ఉందని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ 180 లారీల వరకు సమకూర్చడంతో దాన్యం తరలింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికిప్పుడు ధాన్యం తరలింపునకు ప్రత్యామ్నాయంగా జిల్లాలోని వంద లారీలను అలాగే రైస్ మిల్లర్ల పరిధిలోని 50 లారీలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట, అలాగే బోయిన్పల్లి, ఇల్లంతకుంట తదితర మండలాల్లో సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. కూలీల ఇబ్బంది లేకుండా కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గంలోని 74 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసి, నేటి నుండి వెంట వెంటనే తరలించాలని విప్ అధికారులను ఆదేశించారు.రైతులు ఆందోళన చెందవద్దు ధాన్యం తరలించే విషయం అధికారుల బాధ్యత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన గ్రామాల్లో వెంట వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని విప్ సూచించారు. రాత్రి వరకు కూడా రైతుల నుంచి ధాన్యం సేకరించాలని ఆదేశించారు. ఆయా శాఖలు సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరించాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ధాన్యం విక్రయించిన రైతులు సంబంధిత స్లిప్పు పొందిన తర్వాత వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు రైస్ మిల్లర్లకు ధాన్యం తరలింపు విషయం అధికారులు చూసుకుంటారని విప్ స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చేత వద్దని భరోసా ఇచ్చారు. రుద్రంగిలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి రుద్రంగి పరిధిలో. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అలాట్ చేసిన రైస్ మిల్లులకు తరలిస్తూనే స్థానిక ఏ.ఎం.సి. గోడౌన్లో కూడా నిల్వ



చేయాలని విప్ ఆదేశించారు. దాన్యం కొనుగోలు చేసిన వెంటనే తరలించేరా అధికారులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఇంకా జిల్లాలోని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చేందుకు ముందుకు రాకపోతే అపరాల్ పార్క్ లోని గోదాములు, ఏఎంసీ గోదాంలో దాన్యం విలువ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారని వెల్లడించారు. రైతులు ఈ విషయంలో ఆందోళన చెందవద్దని సూచించారు. సన్న వడ్ల సేకరణకు అన్ని ఏర్పాట్లుజిల్లాలోని పలు ప్రాంతాల్లో సన్న వడ్లు పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సేకరిస్తుందని తెలిపారు. తమ గ్రామాలు ఏఏ మిల్లులకు అలాట్ చేశారో వారు సన్నధాన్యం తరలిస్తారని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధరతో పాటుగా బోనస్ కూడా పొందాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు అలాగే గోదాములకు తరలించే ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డీ సి ఎస్ ఓ వసంత లక్ష్మి, డిఎం రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలీ బేగం, డిసిఓ రామకృష్ణ, డి టి వో లక్ష్మణ్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఐకెపి ఏ.పి.ఎం.లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి...

**- ఎంపీ- చామల కిరణ్ కుమార్ రెడ్డి**
**- భూముల రికార్డులు గ్రామపంచాయతీలో ప్రదర్శన-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**- ధరణి రద్దు - భూభారతి చట్టం అమలు కాంగ్రెస్ ప్రభుత్వం-ఎమ్మెల్సీ శంకర్ నాయక్**



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 29:భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లో భూ సమస్యలకు పరిష్కారం లేదని, అలాంటిది భూ భారతిలో రైతుల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇందుకుగాను అధికారులే భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలకు వస్తారని, రైతులు వారికున్న భూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు.భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా ,శాలి గౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో సమస్యలను పరిష్కరించే అధికారం తహసిల్దార్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఇవ్వడం జరిగిందని, 80 శాతం సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని ఎం పి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం వచ్చిందని, ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ , భూ భారతి వంటి అనేక ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ మనిషికి జీవనాధారమైన భూమి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చిందన్నారు.ధరణి వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకొచ్చిందన్నారు. ధరణిలో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారని, తమ ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం కల్పించే విధంగా స్పష్టమైన చట్టం భూభారతి ని తీసుకువచ్చిందన్నారు. దీనిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు 6 గ్యారంటీలను అమలు



చేస్తున్నదని, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతు భరోసా, రైతు బీమా వంటివి అమలు చేయడం జరుగుతున్నదని, అలాగే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, దాంతోపాటు ఇటీవల సన్న బియ్యం వంటి ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి ఉ ందని అన్నారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణిని రద్దుచేసి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పిన విధంగానే భూ భారతి కొత్త చట్టం తీసుకురావడం జరిగిందని, తమ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం వల్ల ఎవరు కోర్టుకు, ట్రిబ్యునల్ కు వెళ్లాల్సిన అవసరం లేదని, 80% భూ సమస్యలు తహసిల్దార్ తో,తక్కినవి ఆర్డీవో ,జిల్లా కలెక్టర్ ద్వారానే పరిష్కారం అవుతాయని తెలిపారు.అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో భూములకు సంబంధించి ఉన్న సమస్యలను భూ భారతిలో పరిష్కరించేందుకు ఉన్న వెసులుబాట్లను వివరించారు.రికార్డుల సవరణకు భూ భారతిలో ఆ అవకాశం ఉందని



తెలిపారు.భూములకు సంబంధించిన రికార్డులను ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఏవైనా తప్పులుంటే సరి చేసుకోవచ్చని పేర్కొన్నారు . జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అమల్లోకి వస్తుందని, చట్టం ఇదివరకే అమలులో ఉందని చెప్పారు. రైతులు భూములను ఎవరు అన్యాక్రాంతం చేసుకోవడానికి భూ భారతిలో అవకాశమే లేదని, సరైన ఆధారాలు రికార్డులు కలిగి ఉండి మోక మీద ఉంటే చాలు అన్నారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, భూభారతి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించారు.మార్కెట్ కమిటీ అధ్యక్షులు శంకర్ రెడ్డి ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మురళి, వైస్ చైర్మన్ నరసింహ, మహేందర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.తహసిల్దార్ సైదులు సమావేశానికి అధ్యక్షత వహించారు.ఎంపీడీవో జ్యోతి, ఇతర మండల స్థాయి అధికారులు, వేములపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలికాంతరెడ్డి,ప్రజాప్రతినిధులు, రైతులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబం...





తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం. ఏప్రిల్ 29. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఓ విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య అలియాస్ "పల్లె నర్సయ్య" (42) అనే నిరుపేద వ్యక్తి అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు.నర్సయ్య కి భార్య పద్మ, కుమారుడు నిరంజన్, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కొన్ని రోజుల క్రితం వేములవాడ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో నర్సయ్య చేరాడు. మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు మంజుల చొరవతో గ్రామస్తులు చందాల రూపం లో కొన్ని డబ్బులు జామచేసి వైద్యం చేపించిన కుటుంబ పెద్ద ను దక్కించుకోలేక పోయమని దుఃఖ సంద్రం లో నర్సయ్య కుటుంబ సభ్యులు మునిగిపోయారు. నర్సయ్య పిల్లలు కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయమనే రోధనలు గ్రామస్తులను కలచి వేసాయి. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు నర్సయ్య మరణించడంతో.. ఆ కుటుంబం తీవ్ర దుర్భర పరిస్థితిలోకి నెట్టివేయబడింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ మాట్లాడుతూ, నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గొప్ప మనసున్న దాతలు, గ్రామస్తులు, కూడ ముందుకు రావాలని వేడుకుంటున్నమన్నారు. దిక్కులేనివారైన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, దాతలు, సామజిక సేవకులు సహాయం అందించాలని తెలిపారు.

# సిద్దులగుట్టపై చిరుత కలకలం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-29 ఆర్మూర్ మండల కేంద్రంలో తీవ్ర ఆందోళనలో భక్తులు జిల్లా కలెక్టర్, అటవీశాఖ అధికారులతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తక్షణమే స్పందించి భక్తులకు రక్షణ కల్పించాలని వినతి అధికారులు చెప్పే వరకూ భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరిన జీవన్ రెడ్డిఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్దుల గుట్టపై చిరుత పులి సంచారం తీవ్ర కలకం సృష్టించింది.సిద్ధులగుట్టపై చిరుతపులి సంచరిస్తున్నట్లు గమనించిన కొందరు ఆ దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో భక్తులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. దీనిపై స్పందించిన బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, అర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అటవీశాఖ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి చిరుతపులి కదలికలు కనిపెట్టాలని, పులిని బంధించి అడవిలో వదిలేలా చర్యలు తీసుకుని భక్తులకు రక్షణ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా చిరుతపులి సంచారం పై సంబంధిత అధికారులు ప్రకటన చేసే వరకూ సిద్దులగుట్టపై భక్తులు అప్రమత్తంగా ఉండాలని జీవన్ రెడ్డి సూచించారు.


# విద్యార్థులను మోసం చేస్తున్న వాగ్దేవి కళాశాల...?

**- దుబ్బాక ప్రైవేట్ జూనియర్ కళాశాలను పట్టించుకున్న అధికారులే లేరా...??**
**- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కళాశాల యజమాన్యం..**
**- పరీక్ష రుసుము చెల్లించడానికి సమయం ఉన్నా, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కాకుండా అదనపు వసూలు..?**

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్29(తెలంగాణ పత్రిక):ఈ కళాశాల లో ఏం జరిగినా పట్టించుకునే వారే లేకుండా పోతున్నారా. దుబ్బాక మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణులు కానీ విద్యార్థుల వద్ద సప్లమెంటరీ పరీక్షకు గాను అధిక రూపాయలు వసూలు పై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం...

## ప్రైవేట్ జూనియర్ కళాశాల తీరు...

ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఇంటర్ ఫలితాలు. దుబ్బాక మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణులు కానీ పేద విద్యార్థుల జీవితాలతో ఈ కళాశాల యాజమాన్యం మాత్రం ఆడుకుంటుంది.ఎన్ని సబ్జెక్ట్ లు పేయిల్ అయినా కూడా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు 520 కానీ ప్రభుత్వం మాట బేకథార్ చేస్తూన్నారు.ఈ నెల చివరి వరకు గడువు ఉన్నా విద్యార్థులకు తల్లి తండ్రికి ఫోన్ చేసి గడువు ముగిసింది వచ్చి ఫీజు కట్టండి అని కళాశాలకు వచ్చాక 1000 రూపాయలు వసూలు చేస్తూ దందా నడిపిస్తున్నారు.



| |
|---|
| IMPROVEMENT & SUPPLEMENTARY EXAMINATION FEE PAID |
| LAST DATE: 30-04-2025 |
| FIRST YEAR EXAM FEE: RS: 520/- |
| SECOND YEAR EXAM FEE: RS: 520/- |
| IMPROVEMENT FEE FOR FIRST YEAR |
| IMPROVEMENT FEE: 520/- + 1 SUBJECT 180/- TOTAL FEE= 700/- |
| IMPROVEMENT FEE: 520/- + 2 SUBJECT 360 /- TOTAL FEE= 880 /- |
| IMPROVEMENT FEE: 520/- + 3 SUBJECT 540 /- TOTAL FEE= 1060 /- |
| IMPROVEMENT FEE: 520/- + 4 SUBJECT 720 /- TOTAL FEE= 1240 /- |
| IMPROVEMENT FEE: 520/- + 5 SUBJECT 900 /- TOTAL FEE= 1420/- |
| IMPROVEMENT FEE: 520/- + 6 SUBJECT 1080 /- TOTAL FEE= 1600 /- |
| WEBSITE: TGBIE.CGG.GOV.IN |
| RECOUNTING & REVERIFICATION APPLY LAST DATE: 30-04-2025 |
| RECOUNTING FEE EACH SUBJECT: 100/- |
| REVERIFICATION OF VALUED ANSWER SCRIPTS EACH SUBJECT: 600/- |

## గతంలో యజమన్యం తీరు...

కళాశాలలు విద్యార్థులకు హల్ టికెట్ ఇచ్చే సందర్భంలో ప్రభుత్వం ఎలాంటి ఫీజు వసూలు చెయ్యకూడదన్న మాట పెడచెవిన పెట్టిన కళాశాల తీరు.గతంలో విద్యార్థులకు హల్ టికెట్ లు ఇవ్వడానికి నిరాకరించిన కళాశాల యాజమాన్యం తీరు పై పలు విద్యార్థి సంఘాలు కళాశాల ముందు ధర్నా నిర్వహించారు.

## ముందస్తుగా అడ్మిషన్ల కొరకు ప్రచారం...

ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలలో అడ్మిషన్ల కొరకు ప్రభుత్వం తేదీ నిర్ణయించక ముందే ఈ కళాశాల యాజమాన్యం మాత్రం మండల పరిధిలో ఉన్న గ్రామాలలో మాత్రం బ్యానర్ లు కట్టి ప్రచారంతో ఎవ్వరు ఎం చేస్తరు..! మాకేరు అడ్డు అన్నట్లుగ ముందుకు సాగుతుంది.

## ఆధారాలుంటే చర్యలు తీసుకుంటాం.. (డిఐఈఓ రవీందర్ రెడ్డి)

బోర్డు నియమించిన పరీక్ష ఫీజులు రూ.520 మాత్రమే చెల్లించాలని




... అంతకంటే ఎక్కువ కళాశాల వారు వసూలు చేస్తున్నట్లు ఆధారాలు ఉన్నట్లయితే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

## అధికారుల చర్యలేవి... (పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్,)...



విద్యార్థుల నుండి సప్లిమెంటరీ పరీక్షలకు ఇంటర్మీడియెట్ బోర్డు నిర్ణయించిన ఫీజులకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న దుబ్బాక వాగ్దేవి జూనియర్ కళాశాలపై డిఐఈవో కఠిన చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల వద్ద వసూలు చేసిన డబ్బులను విద్యార్థులకు తిరిగి ఇవ్వాలి. లేని పక్షంలో కళాశాల ఎదుట ఆందోళన నిర్వహిస్తాం. దీనికి జిల్లా డిఐఈవోనే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరిస్తున్నాం

# నాలుగు ఎకరాల పైనున్న రైతులకు పెట్టుబడి సహాయం ఎప్పుడు.

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28 ఇల్లంతకుంట నాలుగు ఎకరాల పైనున్న రైతులకు పెట్టుబడి సాయం ఎప్పుడు వస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు రైతులు. ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ యాసంగి పంట చేతికొచ్చినా పెట్టుబడి సహాయం అందలేదని. గత ప్రభుత్వంలో సమయానికి రైతుల అకౌంట్ లో డబ్బులు జమ అవడం జరిగిందని. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టుబడి సాయం ఇస్తారా లేదా తెలియడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న మండల రైతులు.

# లేబర్ కోడుల రద్దుకై కార్మిక వర్గం ఉద్యమించాలి

**- అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు జక్కుల తిరుపతి పిలుపు**
**- రేకంపల్లిలో మేడే పోస్టర్ ఆవిష్కరణ**

నర్సంపేట ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం గత 139 సంవత్సరాల క్రితం 8 గంటల పని పని కోసం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందని ఆ ఉద్యమాలను చూసి భయకంపితులైనటువంటి రాజ్యం కాల్పులు సరిపడంతో దాదాపు పది మంది కార్మికులు అమరత్వం పొందాలని పారిన నెత్తుటి రక్తంలో తెల్లని వస్త్రాన్ని ముంచి ఎర్ర జెండా ఎగరవేయడం జరిగిందని ప్రపంచవ్యాప్తంగా ఆనాటి నుండి కార్మిక వర్గం తమ తమ ఫ్యాక్టరీలలో 8 గంటలు పనిచేస్తున్నారని కానీ మనదేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం 12 గంటల పని దినాలను 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడలుగా మార్చడం వలన సంఘటిత అసంఘటిత కార్మికులు 12 గంటల పాటు పనిచేయాల్సి వస్తుందని ఇప్పటికే దేశంలో బిజెపి ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉండి 12 గంటల పని దినాలని అమలు చేయాలని చూస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జక్కుల తిరుపతి భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకటి రాజేందర్లు విమర్శించారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశంలో అన్ని వర్గాల ప్రజలు ప్రధానంగా రైతాంగం అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని దేశానికి అన్నం పెడుతున్నటువంటి రైతు ఆత్మహత్యలు చేసుకునే విధంగా రైతు. కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూస్తున్నారని గత సంవత్సర కాలం క్రితం దేశ రాజధానిలో సాగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా భారత రైతాంగం నడిపినటువంటి పోరాటాలు దేశ ప్రజలకి స్ఫూర్తినిచ్చాయని ఆ వెలుగులోనే నేటి కార్మిక వర్గం ఉద్యమించాల్సిన అవసరం ఉందని కార్మిక వర్గం యొక్క జీవితాలు దుర్భరం అవుతాయని 139వ మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షులు గట్టి కొప్పుల ఐలయ్య ఉపాధ్యక్షులు బొమ్మడపైన రాజేందర్ కోశాధికారి కానుగుల కోటి మాదారపు సాంబయ్య బొమ్మెర బోయిన నరసింహా స్వామి పింగిలి రవీందర్ పిడుగు రాజు పొన్నం ప్రేమ్ సాగర్ నీరటి రమేష్ గొల్లన అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్.**

వేములవాడ,ఏప్రిల్,29, తెలంగాణ పత్రిక.వేములవాడ ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ద్వారా సర్వే చేసి అందించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భూ సేకరణ చట్టం



2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని ఏప్రిల్ చివరినాటికి సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు భూ సేకరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ ఈ ఆర్ అండ్ బి రమణయ్య, ఈ ఈ మిషన్ భగీరథ జానకి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు ం.

# ఇసుక టిప్పర్లు ఆపి నిరసన...

**- ఉపాధి పోయిందని లేబర్ల ఆవేదన**
**- బోధన్ మండలం సిద్దాపూర్ లో ఘటన**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-29బోధన్ మండలం సిద్దాపూర్క్వారీ వద్ద సిద్దాపూర్, కల్దుర్కి గ్రామాల లేబర్లు ఇసుక టిప్పర్లు ఆపి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బోధన్ మండలం సిద్దాపూర్ క్వారీ నుంచి అధికారికంగా వారంలో మూడు రోజులు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీయడానికి పర్మిషన్ ఇచ్చారన్నారు. ఇప్పుడు ట్రాక్టర్లతో కాకుండా టిప్పర్లకు పర్మిషన్ ఇవ్వడంతో లేబర్లుగా పనిచేసే వారికి ఉపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్ల పర్మిషన్ నిలిపివేయాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



లేనిచో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

# మే డే వారోత్సవాలను జయప్రదం చేయండి

**- మే డే సందర్భంగా గ్రామ గ్రామాన అరుణ పతాక ఆవిష్కరణలు సభలు**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక)గ్రామ గ్రామాన మేడే సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించి సభలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు మేడే వారోత్సవాలు జరపనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన మే డే సూచికగా అరుణ పతాక ఆవిష్కరణలు సభలు నిర్వహించి మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం జరగబోయే మేడే ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందని ఆయన గుర్తు చేశారు. చికాగో పోరాటంలో సాధించిన ఎనిమిది గంటల పని విధానం అనాడ జాతీయోద్యమంలో భాగంగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలు అన్నింటిని నాశనం చేసే కార్మికులను బానిసలుగా తయారు చేసే విధానాలు పాలకు ప్రభుత్వాలు ముందుకు తీసుకొస్తున్న సమయంలో మేడే




ఉత్సవాలు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులను కార్మిక వర్గానికి తెలియజేసి పాలకవర్గాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడడానికి సన్నద్ధం చేసే విధంగా మేడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు మద్దతుగా వాడవాడన మేడే ఉత్సవాలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా కార్మిక పోరాటానికి దిశ నిర్దేశం చేసే విధంగా కార్యాచరణ ఉండాలని అందుకు కార్మిక వర్గాన్ని సమాయత్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు సరే ధాన్యం తూకం వేయడంలో అధికారుల నిర్లక్ష్యం

**- ఆగ్రహంతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించిన రైతులు**

వెల్దుర్తి, ఏప్రిల్ 29, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ వద్ద రైతులు రాస్తారోకో చేపట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ ధాన్యం తూకం వేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెల్దుర్తి- మెదక్ వెళ్లే ప్రధాన రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పడికాపులు కాస్తున్నామని అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రానికి కేటాయించిన హమాలీలను సొసైటీ చైర్మన్ అనంత రెడ్డి తన స్వార్థంతో బండపోసన్ పల్లి కి తీసుకెళ్లారని ఆరోపించారు. చైర్మెన్ నిర్లక్ష్యం వల్ల ధాన్యం తూకం వేయకపోవడంతో రెండుసార్లు వర్షానికి తడిసిపోయి ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు కొనుగోలు కేంద్రాల వద్ద తూకం వేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. రైతులు చేస్తున్న ధర్నాకు సిపిఎం నాయకులు సంఘీభావం తెలిపారు జిల్లా వ్యాప్తంగా 400 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ 100



కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే కొనుగోలు జరుపుతున్నారని వారు ఆరోపించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం వేయాలని డిమాండ్ చేశారు. రైతుల ధర్నా తో రోడ్డుకు ఇరువైపులా బస్సులు, లారీలు, ఇతర వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి.

# పబ్లిక్ రోడ్డును కబ్జా చేసిన పట్టించుకోని పంచాయతీ అధికారులు




మల్లాపూర్ ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం మొగిలిపేట ఎస్సీ కాలనీలోని పబ్లిక్ రోడ్డును కబ్జా చేశారంటూ గ్రామపంచాయతీ ఎదుట కాలనీవాసులు ఆందోళనకు దిగారు, మొగిలిపేట గ్రామంలో సుమారుగా 40 సంవత్సరాల క్రితం నుంచి ఉన్న పబ్లిక్ రోడ్డును కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారంటూ గత ఏడు నెలల క్రితం నుండి పంచాయతీ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన, దరఖాస్తులు ఇచ్చిన ఎవరూ పట్టించుకోలేదని, ప్రజావాణిలో మొరపెట్టుకున్న మా వాణి ఎవరు వినలేదని, మొగిలిపేట ఎస్సీ కాలనీవాసులు మరియు ఇందిరా గాంధీ దళిత మహిళా సంఘం సభ్యులు గ్రామపంచాయతీ ముందు ఆందోళనకు దిగారు, పంచాయతీ అధికారులు కబ్జాదారులకు సహకరిస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండానే పబ్లిక్ రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మాణం చేసిన పట్టించుకోవడం లేదని, గోడ నిర్మాణం ఆపండి అని ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన పట్టించుకోలేదని వాపోయారు, 40 సంవత్సరాల క్రితం నుండే పబ్లిక్ నడవడానికి గటేరు పైన కల్వర్టు నిర్మించడం జరిగిందనీ,రోడ్డుకు ఇరుపక్కల స్తంభాలు వేసి వైరు లాగడం కూడా జరిగిందని,సగం ఊరు ప్రజలు అదే రోడ్డు వెంట రేషన్ షాప్ లకు వెళ్లేవారమని,బ్యాంకు, బస్టాండుకు వెళ్లేవారమని,అనుమతులు లేకుండా గోడ నిర్మాణం చేయడం వల్ల రోడ్డు లేకుండా పోయిందని బాధ వ్యక్తం చేశారు, అనుమతులు లేకుండా పబ్లిక్ రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడను కూల్చివేసి పబ్లిక్ రోడ్డును యధావిధిగా చేసి ఇవ్వాలని గ్రామపంచాయతీ ముందు ఆందోళనకు దిగారు, ఇందులో కాలనీవాసులు ఇందిరా గాంధీ దళిత మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మేడే కరపత్రాలు ఆవిష్కరణ...



**- సీఐటీయు దుబ్బాక మండల కన్వీనర్ సింగిరెడ్డి చంద్రారెడ్డి.**

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్29తెలంగాణ పత్రిక):139వ మేడే ను విజవంతం చేయాలని దుబ్బాక మండలం రఘోత్తంపల్లి గ్రామంలో మేడే కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ సింగిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతకు సంకేతం, కార్మికవర్గ విజయానికి చిహ్నం అన్నారు. అమెరికాలోని చికాగో నగరం లో 1986లో మే 1న జరిగిన పోరాట ఫలితంగా కార్మికులకు రోజుకి ఎనిమిది గంటల పనిని సాధించుకోవడం జరిగిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక పెట్టుబడి అనుకూల కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 4 లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేయరాదన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలన్న లక్ష్యంతో ఈ మేడే ను జరుపుకోవాలని కార్మికులకు పిలుపునివ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నవీనా, సాధిక్, కార్మికులు ఎల్ రాజు, స్వామి, అంజయ్య, చంద్రం, లలిత, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళులు



మల్లాపూర్ ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మ శాంతి చేకూరాలని కోరుతూ మల్లాపూర్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి ముస్లిం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, నాయకులు బషీర్, తక్కియుద్దీన్, బాబా ఫరీద్, సల్మాన్, మహబూబ్, షబ్బీర్, మహమ్మద్ రఫీ, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రకూటుల కాలం నాటి... వీరగల్లు గుర్తింపు

**-కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశీలనలో వెలుగులోకి**

**- గౌరాయపల్లిలో గుర్తించిన కొలిపాక శ్రీనివాస్**





సిద్దిపేట జిల్లాలోని ప్రసిద్ధ మల్లన్న క్షేత్రం కొమురవెల్లి సమీపంలోని గౌరాయపల్లి గ్రామంలో మూడు వీరగల్లులను కొత్త తెలంగాణ చరిత్ర బృంద పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు. వీటిలో ఒకటి రాష్ట్ర కూట రాజుల కాలం నాటి వీరగల్లు కాగా మిగిలిన రెండు 17వ శతాబ్దానికి చెందిన పులి వేట వీరగల్లులు ఉన్నాయి. గత శనివారం శ్రీనివాస్ గౌరాయపల్లి గ్రామంలోని శిల్పాలను పరిశీలించి వీటిని గుర్తించారు. వీటిలో రాష్ట్రకూటుల నాటి వీరగల్లు ప్రత్యేకమైనది. దీనిలో వంగిన వెదురుగడ కొసకు శైవ భక్తుడు తన సిగ ముడిని కట్టుకుని అంజలి పట్టి యోగాసనంలో కూర్చుని ఉన్నాడు. యోగాసనంలో కూర్చుని ఉన్న వ్యక్తి మెడ నరికి వేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి కత్తి చేతిలో పట్టుకుని పక్కనే కనిపిస్తున్నాడు. దీనిపై భాగంలో దైవ సాన్నిధ్యాన్ని (శివ సాయుజ్యాన్ని) పొందిన వీరుడు కనిపిస్తున్నాడు. శైలిని బట్టి ఈ వీరగల్లు రాష్ట్రకూటుల కాలం నాటిదని తెలంగాణ కొత్త చారిత్రక బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ పేర్కొన్నారు. ఇది కన్నడంలో 'సిడితల' అని పిలువబడే 'గడతల' వీరగల్లు. తెలంగాణాలో 'గడతల' వీరగల్లులు పదుల సంఖ్యలో లభించాయి. తనకు తాను వెదురుగడకు సిగ కట్టుకుని, తలను నరుక్కునే వీరగల్లులతో పాటు, వేరొకరి సాయంతో తలను ఖండించుకునే గడతల వీరగల్లులు తక్కువ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమలోని కడప మ్యూజియంలో ఇటువంటి వీరగల్లులు ఉన్నాయి. మిగిలిన రెండు పులితో వేటాడుతున్న శిల్పాలు ఉన్నాయి. గ్రామంపై దాడి చేసిన పెద్ద పులితో పోరాడి, ప్రజల్ని కాపాడి అమరులైన వీరులను స్మరిస్తూ చెక్కిన శిల్పాలు ఇవి. వీటిని పులి వేట వీరుగల్లులు అంటారు.కన్నడ భాషలో 'హులిబేటె' అని పిలిచే ఈ పులివేట వీరగల్లులు తెలంగాణలోని మూట కోడూరు, నిజామాబాద్, గోనెపల్లి, అమ్మన బోలు వంటి పలుచోట్ల లభించాయి.గౌరాయ పల్లిలో గుర్తించిన పులివేట వీరగల్లులలో ఒకదానిలోమీసాలు గల వీరుని తల వెనకజడ కట్టు ఉంది. అతని చెవులకు కుండలాలు ఉన్నాయి. మీసాల వీరుడు పులిని రెండుచేతులతో పట్టుకుని పోరాడుతున్నాడు. మరొక శిల్పంలో వీరుడు ఎడమ చేతిని మడిచి పులి నోట్లో కుక్కి, ఎడమ కాలితో పులి కాళ్ళను అడ్డుకుంటూ,కుడి చేత కత్తితో దాడి చేస్తున్నాడు. ఈ వీరుని నడి నెత్తిన సిగ ఉంది. శైలిని బట్టి ఈ పులి వేట వీరగల్లులు 17వ శతాబ్దానికి చెందినవని తెలంగాణ కొత్త చారిత్రక బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ పేర్కొన్నారు.

## మధ్య యుగ చరిత్ర ఆనవాళ్లు...

కల్లు, గల్లు అనే మాటకు రాయి అని అర్థం. వీరులకు ప్రతిరూపంగా పూర్వ కాలంలో ప్రజలు ఏర్పాటు చేసుకున్న రాతి విగ్రహాలను వీరగల్లు(హీరో స్టోన్) అంటారు. ఒక గ్రామాన్ని లేదా ప్రాంతాన్ని కాపాడేందుకు వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన వారు.. చెరువు కట్టలు తెగి విపత్తులు ఏర్పడినపుడు ప్రాణాలకు తెగించి రక్షించిన వారు.. గ్రామంపై దాడి చేసే మృగాలను వేటాడిన వారు.. ఇలా వీరత్వం, త్యాగం మొదలైనవి చూపిన వారి విగ్రహాలను గ్రామాలలో ప్రతిష్ఠించి వారిని కొలిచేవారు. కాల క్రమంలో ఆయా వీరగల్లుల వెనకున్న కథ గురించి తెలిసిన వారితో పాటు, వాటి వెనకున్న కథలు కాలగర్భంలో కలిసి పోయాయి. విగ్రహంలో చూపిన వివరాల మేరకు చరిత్ర కోణాన్ని అర్థం చేసుకోవలసి ఉంటుంది. రాజులు చెక్కిన చరిత్రకు సమాంతరంగా ప్రజలు కాపాడుకున్న చారిత్రక ఆనవాళ్లు ఇవి. ఇవి రాతిపై చెక్కిన స్మారక శిలా రూపాలు. వీరుల త్యాగానికి గుర్తుగా వీటిని చెక్కుతారు. మరణించిన వీరులను గుర్తు చేసే స్మారక శిలలే వీరగల్లులు. మధ్యయుగ చారిత్రక వివరాలను తెలుసుకునేందుకు వీరగల్లులు అపురూపమైన ఆధారాలు. ఇవి గ్రామ రక్షణతో పాటు, ఆవుల మందలను కాపాడేందుకు పులుల వంటి క్రూర జంతువులతో పోరాడి ప్రాణాలు పోగొట్టుకున్న వీరుల జ్ఞాపకంగా చెక్కిన శిల్పాలని చెప్పవచ్చు. వీరశైవం వ్యాపిస్తున్న కాలంలో శివ సాయుజ్యం కోరి ఆత్మాహుతి చేసుకున్న వీర శైవుల స్మారకర్థం చెక్కిన శిల్పాలు కూడా వీటిలో చేరి ఉన్నాయి. తలపై ఉన్న ముడిని ఒక చేతితో పట్టుకుని మరో చేతిలోని చుర కత్తితో తమ మెడను తెగ్గోసుకున్న విగ్రహాలు వీటిలో కనిపిస్తాయి. వీరులు మరణించిన తర్వాత తమ గ్రామాలను వీరభద్ర, భైరవ తదితర రూపాల్లో రక్షిస్తారనే నమ్మకంతో ప్రజలు ఈ వీరగల్లు విగ్రహాలకు నిత్య పూజలు చేయడం ఆనవాయితీగా మారింది.

**- కత్తుల లక్ష్మారెడ్డి,**
**( సిద్ధన్నపేట, సిద్దిపేట జిల్లా)**

# గంజాయి పై ఉక్కు పాదం....

**- జిల్లాలో పూర్తిగా గంజాయి నిర్మూలనకు కృషి.**
**- జిల్లాలో ఎడిబిఎన్ఎబి ఏర్పాటు.**
**- నలుగురిపై కేసు నమోదు, అరెస్ట్.**
**- నిందితులకు ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలు.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 29 :- ఇచ్చోడ మండలంలో 180 గంజాయి మొక్కలు స్వాధీనం, విలువ దాదాపు రూ 18 లక్షలు.సరఫరాదారులు, వర్తక దారులు, వినియోగస్తులను కనుగొనడంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు. నిందితులకు ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలు.మాదకద్రవ్యాలపై 8712659973 నెంబర్ కు సమాచారం అందించాలి. సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.గంజాయి పై ఉక్కు పాదం మోపాలి ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి మాదకద్రవ్యాలను పూర్తిగ రూపుమాపాలి అనే లక్ష్యంతో జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు మంచి సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలకు మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని కోరుకుంటూ, సోమవారం ఇచ్చోడ మండలం సల్యాడ గ్రామం నందు అక్రమంగా పంట పొలాల మధ్యలో గంజాయి మొక్కలు పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎస్పీ సిబ్బందితో దాడి చేయించగా, నలుగురి పంట పొలాలలో 180 గంజాయి మొక్కలు లభించినట్లు తెలిపారు. వాటి విలువ బహిరంగ మార్కెట్లో 18 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయిని ఆదిలాబాద్ జిల్లా నందు లభించకుండా, పండించకుండా, వ్యాపారం చేయకుండా, వినియోగించకుండా చూస్తామని తెలిపారు. కేసులో నమోదైన వారికి వివరాలు. చహకటి సోనేరావు ఎస్/ఓ దుండి, ఆర్/ఓ సల్యడ గ్రామం, ఇచ్చోడ.( 17 గంజాయి మొక్కలు) 2) దుర్వా లవకుష్ ఎస్/ఓ లక్ష్మణ్, ఆర్/ఓ సల్యడ గ్రాంమం.(86 గంజాయి మొక్కలు)3) అర్క జంగుబాపు ఎస్/ఓ లక్ష్మణ్, వయస్సు 31 సంవత్సరాలు, ఓసీసీ: ఇచ్చోడ మండలం ఆర్/ఓ సల్యాడ గ్రామం.(31 గంజాయి మొక్కలు)4) దుర్వా అరుణ్ ఎస్/ఓ జగ్గేరావు, వయస్సు 22 సంవత్సరాలు, కులం: ఎస్టీ గోండు,ఇచ్చోడ మండలం ఆర్/ఓ సల్యాడ గ్రామం.(46 గంజాయి మొక్కలు)ఒక్కొక్క గాంజాయ్ మొక్క బహిరంగ మార్కెట్లో పదివేల రూపాయల వరకు ఉంటుందని 180 గాంజాయి మొక్కలకు బహిరంగ మార్కెట్లో 18 లక్షల విలువ ఉంటుందని తెలిపారు. వీరి నలుగురిపై అండర్ సెక్షన్ 8(ట్రైల్) ఆర్/డబ్ల్యూ 20(ఎ)(ఐ) ఎన్ డీపీఎస్ చట్టం-1985 తో నాలుగు కేసులు నమోదు చేయబడింది అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ కృషి చేస్తుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి సరఫరాదారులను, వర్తక దారులను, వినియోగదారులను, కనుగొనడంలో ప్రత్యేక బృందాలను ఏర్పాట చేయడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఎడిబిఎన్ఎబి ఏర్పాటు. ఎలాంటి సమాచారాన్ని అందజేయాలన్న మెసేజ్ యువర్ ఎస్పి నంబర్ 8712659973 కు సమాచారాన్ని అందించవచ్చని తెలిపారు, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడంలో కష్టపడ్డ సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, సీఐ ఈ భీమేష్, ఎస్ఐ తిరుపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక,ప్రమాణ స్వీకారం

**- నాయి బ్రాహ్మణ పట్టణ సేవా సంఘం రెండోసారి అధ్యక్షుడిగా రాయించు నరసింహ**





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 29:మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహెూత్సవాన్ని మిర్యాలగూడ పట్టణంలోని సుందనగర్ ఆఫీసులో అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి,నలగొండ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నేలపట్ల రమేష్ లు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నుకోబడిన రాయించు నరసింహ, కార్యదర్శి మేడిపల్లి సైదులు, కోశాధికారి రాచమల్ల వెంకన్న లను శాలువాలతో సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహెూత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు.నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏది ఉండదని ఐక్యమతమే మహాబలమన్నారు. ఏదైనా సంఘంలో సమస్యలు ఉన్న తమకు తెలియజేసినట్లయితే తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, వాట్సప్ గ్రూపులలో మెసేజ్ ల ద్వారా సంఘం విషయాలు తెలిప కూడదని,నేరుగా సంఘం ఆఫీస్ కి వచ్చి సంఘం అభివృద్ధి, సంబంధిత విషయాలను వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈగోలకు పోకుండా సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడు సహాయ సహకారాలు అందించా లన్నారు.మన సంఘంను కాపాడుకునే బాధ్యత మన మీదే ఉందని మరోసారి గుర్తు చేశారు.అదేవిధంగా బిల్డింగ్ కమిటీ వారు,నూతనంగా ఎన్నుకోబడ్డ సంఘ సభ్యులు అందరు కలసి తమ యొక్క సంఘ భవనం పూర్తి చేసే అంతవరకు అందరూ సమన్వయంతో ముందుకు నడిచి సంఘం యొక్క బిల్డింగ్ ని నిర్మించాలని కోరారు. నూతన బిల్లింగ్ కమిటీ అందరి సహకారంతో బిల్డింగ్ ని నిర్మించి అన్ని విధాల సౌకర్యాలతో నాయి బ్రాహ్మణుల ఐక్యత చాటి చెప్పే విధంగా భవన నిర్మాణం జరుగుతుందన్నారు.నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు అందరూ నూతన కార్యవర్గం ఎన్నుకోబడ్డ వారి సూచనల మేరకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం నూతన కమిటీ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి, నూతన కార్యవర్గమునకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు కృష్ణ మూర్తి,మాజీ గౌరవ అధ్యక్షులు కేతేపల్లి యాదగిరిజంపాల సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు హనుమంతు,గోలి యాదగిరి,నాగబెల్లి యాదగిరి, జజాల శ్రీను,నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఏరియా ఆర్ జి -1 లో అధికారుల క్వార్టర్ కౌన్సిలింగ్



గోదావరిఖని:ఏప్రిల్ 29( తెలంగాణ పత్రిక ప్రతినిధి) రామగుండం ఏరియా ఆర్ జి -1 లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో ఎస్.సి,ఎ,బి,ఓల్డ్ బి,సి టైప్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగి ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ మొత్తం 21 క్వార్టర్ లకు గాను 10 మంది అప్లై చేసుకోవటం జరిగింది. ఇట్టి క్వార్టర్ లను అర్హత పదవిని బట్టి 6గురికి క్వార్టర్ లను ఇవ్వటం జరిగింది. ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షం లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యస్.ఓ.టు జియం అంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29 ధర్మసాగర్: స్థానిక ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్ లో మే 1తారీకు నుండి 31 వరకు వేసవి ఉచిత బాక్సింగ్ శిక్షణ నిర్వహించనున్నట్లు( ఎన్ ఎస్ ఎన్ ఐ ఎస్) బాక్సింగ్ శిక్షకుడు మరిపెల్లి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్ఏ డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీస్ వరంగల్ ఆధ్వర్యంలో డి వై ఎస్ ఓ గుగులోతు అశోక్ కుమార్ బాక్సింగ్ జనరల్ సెక్రెటరీ పెద్దమ్మ నరసింహులు ఆదేశాల మేరకు ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుండి 7:30 వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన 5 నుండి 14 సంవత్సరముల వయసు ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఆదార్ జిరాక్స్ ఫోటోతో తమ పేరును నమోదు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ లో 9533889242 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## గీసుకొండ లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం



పరకాల ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) గీసుకొండ మండల కేంద్రంలో, గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి గీత లక్ష్మీనారాయణ సార్ దంపతుల ఆర్థిక సౌజన్యంతో, గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మజ్జిగ దాత, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ అవడం, వారి సేవాకార్యక్రమాలు తమ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు చేసే ప్రతి ఒక్కరికీ గర్వకారణం అని, వారి సేవలు తమలాంటి వారికి ఆదర్శమని తెలిపారు. ఈకార్యక్రమంలో గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, రామా కుమారస్వామి,ముల్క ప్రసాద్ వాజపేయి,వటుకుల రవికుమార్, యాదగిరి కుమారస్వామి, పసుల దేవేందర్, కోతి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ముదిరాజ్ కులస్తులు

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29: రామడుగు మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా 31 లక్షల రూపాయలు కేటాయించిన సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను రామడుగు ముదిరాజ్ కులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా పునర్నిర్మాణానికి నోచుకోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించుకోవడానికి తన వంతు సహాయం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దీనికి సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులకు, సొసైటీ సభ్యులకు, ముదిరాజ్ యువతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిట్టవేణి రాజు, సదరు పెద్దమనిషి జిట్టవేణి రమేష్, వైస్ చైర్మన్ నీలం రవి, డైరెక్టర్లు, పెద్దమనుషులు ఉత్తం రాయమల్లు, సామంతుల తిరుపతి, రాగం రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయి

## పార్టీలో క్రమశిక్షణ, ప్రజాసేవ చేసే వారే నాయకులు గా ఎదుగుతారు

### మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-29 ప్రజలకు సేవ చేస్తేనే నాయకులుగా గుర్తింపు వస్తుందని మాజీమంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా జిల్లా విస్తృత స్థాయి సమావేశం డిచ్పల్లిలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ఎమ్మెల్సీ, సంస్థాగత ఎన్నికల జిల్లా అబ్జర్వర్ బాల్మూర్ వెంకట్ లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... నాయకులుగా మనం ప్రజల సమస్యలు తీర్చడానికే ఎక్కువ సమయం ఇవ్వాలని, అప్పుడే ప్రజా నాయకులం అవుతాం తప్ప పదవుల కోసం పాకులాడితే కుదరదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.. బీజేపీ, బీ ఆర్ ఎస్ జిల్లాకు చేసిందేమీ లేదని.ఇవన్నీ మనం ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు త్రాగు సాగు నీరు అందాలని ప్యాకేజ్ 21,22,23 ప్రాజెక్టు తీసుకువస్తే దానిని వారి స్వార్థల కొరకు నిలిపివేశారని ఆరోపించారు. 300 కోట్లతో అయిపోయే పనిని 3000 కోట్లు పెట్టీ కాంట్రాక్టులకు ఇచ్చారని ఆయన ఆక్షేపించారు. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్ళాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలన్నారు. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. అందరూ పార్టీ సమావేశాలకు తప్పకుండా హాజరు కావాలన్నారు.ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ, మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలన్నారు. భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుందని,ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తామని,. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయన్నారు. సంస్థాగత ఎన్నికల జిల్లా అబ్జర్వర్, శాసనమండలి సభ్యుడు బాల్మూర్ వెంకట్ మాట్లాడుతూ... ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే,, ఎంపీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే విధంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, క్షేత్ర స్థాయిలో సంస్థాగతంగా పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ సిద్ధాంతాలు నమ్ముకున్న వారిని అబ్జర్వర్లుగా నియమించారన్నారు. జిల్లాకు కాంగ్రెస్ కార్యకర్తగా రావడం జరిగిందన్నారు.

జిల్లాలో అన్ని అసెంబ్లీ లలో పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించేవిదంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, క్షేత్ర స్థాయిలో సంస్థాగతంగా పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ సిద్ధాంతాలు నమ్ముకున్న వారిని అబ్జర్వర్లుగా నియమించారన్నారు. జిల్లాకు కాంగ్రెస్ కార్యకర్తగా రావడం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని అసెంబ్లీ లలో పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించేవిదంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమనికి సంబంధించి జిల్లా స్థాయిలో ఒక బహిరంగ సభనిర్వహించాల్సి ఉంటుందని. అన్ని నియోజకవర్గాల నాయకులను సమన్వయం చేసుకొని ఎప్పుడూ సమావేశం నిర్వహించడం జరుగుతుందో అనే విషయం అధిష్టానం కు తెలపాల్సి ఉంటుందన్నారు.. జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగిన విధంగా అన్ని అసెంబ్లీలో అందరూ నాయకులను కలుపుకొని మే 4 నుండి మే 10 తేదీ లోపు నియోజకవర్గ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యే ఉపఎన్నికల్లో ఓటమిపాలైన పార్టీ బలోపేతం కొరకు కష్టపడి పనిచేశానని,పార్టీ రాష్ట్ర నాయకత్వం నా శ్రమను గుర్తించి నాకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందని ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ గుర్తు చేశారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలని,. మనలో మనం కలిసి ఉండాలని సూచించారు. పాత కొత్త అనే తేడా ఉండకూడదని. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉందని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు..మండల అధ్యక్షులుగా 5 పేర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా 3 పేర్లు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు 5 పేర్లు తీసుకోవడం జరుగుతుందన్నారు.. 2017 కన్నా ముందు ఎవరైతే పార్టీలో ఉన్నారో వారికే ముందు అవకాశం ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు..ఎవరినైనా అభ్యర్థిగా ఇచ్చే ముందు వారి మొత్తం అనుభవం,ఇప్పటివరకు పార్టీ కోసం ఎన్నికల్లో పనిచేశారా అనేది మొత్తం రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి పార్టీ బలోపేతానికి కారణమయ్యాలో వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికే మేము ఇక్కడికి వచ్చామని స్పష్టం చేశారు. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జై బాపు జై భీం జై సంవిధాన్ బోధన్ అర్బన్ ఇంచార్జి సత్యనారాయణ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తనబివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,మాజీ ఎమ్మెల్సీ లు రాజేశ్వర్,అరికెలా నర్సారెడ్డి,ఆకుల లలిత,ఏనుగు రవీందర్ రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ తారా చాంద్, ఆర్మూర్ వినయ్ రెడ్డి, బాల్కొండ సునిల్ రెడ్డి,జావేద్ అక్రమ్, జిల్లా వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సెన్సార్' బోర్డు ద్వంద్వ ప్రమాణాలు వీడాలి..!

## ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ పూలే దంపతులు కుల వివక్ష మీదనే కాదు సతీ సహగమనం, బాల్య వివాహాలు,వితంతువుల పట్ల వివక్ష ఇలా అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా స్థిరంగా, ధైర్యంగా పోరాడారు. వారు తమను అడ్డుకుంటున్న అగ్ర కుల శక్తులను తట్టుకుంటూ మరీ పోరాటం కొనసాగించారు. 1873 సెప్టెంబర్ 24న 'సత్య శోధన్ సమాజ్'ను ఏర్పాటుచేసి సమానత్వం కోసం, అభ్యుదయం కోసం జీవితాంతం నిస్వార్థంగా ఉద్యమించారు.పూలే సినిమాలో వాస్తవాలను కట్ చేసినంత మాత్రాన ఇప్పటికే బహుముఖంగా రికార్డయిన వాస్తవాలు లోకానికి ఎప్పటికీ తెలియడం అనుకోవడం మూర?త్వమే అవుతుంది"పూలే కేవలం బయో పిక్ కాదు. కుల, లింగ వివక్షతను అధిగమించడానికి, వితంతువులకు గౌరవం అందించడానికి జ్యోతిబా పూలే, సావిత్రిబారు పూలే 1850లో ప్రారంభించిన నిశ్శబ్ద సామాజిక విప్లవానికి ఇది ప్రతిబింబం. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ సోషల్ రివల్యూషన్'గా గణుతికెక్కిన పూలే జీవితాన్ని ఈ తరం రానున్న తరాలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని ఇప్పటికైనా సెన్సార్ బోర్డు పూలే సినిమాకు ఎలాంటి కత్తిరింపులు లేకుండా విడుదలకు అనుమతి ఇవ్వాలని ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు

## బాల బాలికలు తగు శిక్షణ తో నృత్యాలలో రాణించాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.నేటి బాలబాలికలు తగు శిక్షణతో నృత్యంలో రాణించాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా పాల్వంచలో జన హిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ బేర శ్రీలక్ష్మి, నాయకత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా నాట్యాచార్యులు విగ్రహానికి, జ్యోతి ప్రజ్వలన చేసి,కొత్వాల, నృత్య పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ,జనహిత ఫౌండేషన్ చైర్మన్ బేర శ్రీలక్ష్మి, కోలాటం నృత్యాలు చేయటంలో, నేర్పడంలో నిష్ణాతురాలని, ఆమె ఆధ్వర్యంలో వందలాది కోళాట ప్రదర్శనలు నిర్వహిస్తున్నారన్నారు. శ్రీలక్ష్మి సామాజిక సేవ కూడా చేస్తారని,కొత్వాల, అన్నారు. కళలను కళాకారులను ప్రోత్సహించడం సామాజిక భాద్యత అన్నారు. శ్రీలక్ష్మి దంపతులను సన్మానించిన కొత్వాల,శ్రీలక్ష్మి దంపతులను కొత్వాల, శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు నాగ సీతారాములు, ఆరోరా చైర్మన్ తాళ్లూరి హరిబాబు, పాల్వంచ కళా పరిషత్ చైర్మన్ వేముల కొండలరావు, ఏ. ఎస్. ఐ కమల కస్తూరి, మాజీ జడ్పీటీసీ,యర్రంశెట్టి ముత్తయ్య, నరసింహా కుమార్, మాలోత్ కోటి నాయక్, సందు ప్రభాకర్, జి. వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం నెల రోజులపాటు గర్భిణీలకు బాలింతలకు ప్రీస్కూల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు



సిరిసిల్ల, ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక)గర్భిణీలకు బాలింతలకు ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు వేసవి సెలవుల్లో సైతం అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎండాకాలం నెల రోజులపాటు గర్భిణీలకు బాలింతలకు ప్రీస్కూల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా 15 రోజులపాటు ఆయాలకు 15 రోజులపాటు టీచర్లకు సెలవులు ప్రకటించారు. అంగన్వాడీ కేంద్రంలో ఒకరు తప్పనిసరిగా ఉండి నెలలో పూర్తిస్థాయి సేవలు అందిస్తారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం కొదురుపాక సెక్టార్లో మరియు ఎల్లారెడ్డిపేట సెక్టార్ లో టీచర్లకి అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగింది. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టాల్సిన ప్రత్యేక కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బోయిన్పల్లి లో కొదురుపాక సెక్టార్లో శంకరమ్మ ఎల్లారెడ్డిపేట సెక్టార్లో కళావతి, జిల్లా ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా, టీచర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 29 రాజపేట సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో బాల్యవివాహాల వ్యతిరేకత గురించి సమావేశం మంగళవారం ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో సెక్టార్ సూపర్వైజర్ రమణకుమారి మాట్లాడుతూ..మగ పిల్లలకి 21 సంవత్సరము ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేయాలన్నారు.18 సంవత్సరాలలోపు వివాహం చట్టారిత్యా నేరమని ఇలా జరిగినట్లయితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.ముఖ్యంగా బాల్యవివాహాలు చేయడం వల్ల ఆడపిల్లలు శారీరకంగా ఎదుగుదల ఉండదని 18 సంవత్సరాలునిండిన తరువాతనే వివాహం జరిపించాలని తల్లులకు కిశోర బాలికలకు తండ్రులకి అవగాహన కల్పించారు.అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి,భారతి, చంద్రకళ,శోభారాణిలున్నారు.కుర్రరం అంగన్వాడీ సెంటర్ లో మంగళవారం బాల్య వీవాహాల పై కల్పించారు.తల్లులకు, కిషోర బాలికలకు 1098 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ బూర్గు స్వప్న,తల్లులు,కిషోర బాలికలు పాల్గొన్నారు.



## కార్మిక హక్కుల దీక్షా దినం "మేడే"లో పాల్గొందాం అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉద్ధృతం చేద్దాం



సదాశివపేట, ఏప్రిల్ 29,( తెలంగాణ పత్రిక ) మే డే రోజు జరిగే ప్రదర్శన సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్. 2025 మే 1న జరిగే 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మే డే ను ఒక పండుగ లాగా కాకుండా దీక్ష దినంగా జరపాలని మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడుదారుల కార్పొరేట్ మతోన్మాదుల దోపిడి దాడులు అణిచివేతలు వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యత కు సంకేతం . కార్మిక వర్గ విజయానికి చిహ్నం. కార్మిక వర్గ ప్రతిఘటన వలెనే 8 గంటల దినం చట్టం చేయబడింది. అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 1న జరిగిన సమ్మె ఆనాటి పాలకుల కుట్రలు కుతంత్రాలతో హింస ఆత్మకంగా మారింది ఆ హింసాత్మక ఘటనలో నలుగురు కార్మికులు కార్మికులు మరణించారు అనేకమంది రక్తం చెందింది ఫలితంగా మొట్టమొదటిసారిగా 1917 రష్యాలో ఎన్ని గంటల పని విధానం అమలు జరిగింది తర్వాత ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో ఎన్ని గంటల పని విధానం మొదలైంది అన్నారు. కానీ నేటి బిజెపి ప్రభుత్వం భారత కార్మిక వర్గాన్ని అంచు చేసి మేడే నాటి పూర్వపు దుర్మార్గపు రోజుల్లోకి తీసుకుపోయేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంది శతాబ్ద కాలం పాటు పోరాటాలు త్యాగాలతో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ గా రూపొందించింది

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 29 యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బైపాస్ రోడ్డు లో గల దీప్తి హెూటల్ లో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ క్రియశీల సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేబీర్ల అయిలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమేల్ తదితరులు పాల్గొన్నారు..

## ఎక్సైజ్ సీఐ స్వప్న ను అభినందించిన ఎక్సైజ్ ఐపీఎస్,ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 29:ఎక్సైజ్ ఐపీఎస్,డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమలాసన్ రెడ్డి మరియు అదనపు కమిషనర్ ఖురేష్ నిజామాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని అభినందించారు. నిషేధిత గంజా మాదకద్రవ్యాలను గుర్తించి పట్టుబడిన కేసులో,మొత్తం 30 కిలోల డ్రై గంజా,ఒక కారు,రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని,ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినందుకు ఈ అభినందనలు లభించాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిజామాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందానికి రూ. 15,000 నగదు బహుమతిని అందజేసి,భవిష్యత్‌లో మరిన్ని కేసులను గుర్తించేందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ. స్వప్నా, ఎస్ఐ. రామకుమార్ మరియు సిబ్బంది హమీద్,అవినాష్, విష్ణు,సుకన్య,శ్యామ్ సుందర్,సాయి కుమార్ లు నగదు బహుమతిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి,ఎస్టిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవని మరియు ఎక్స్‌సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చంద్రశేఖర్ గుప్తా



నర్సాపూర్ ప్రతినిధి ఏప్రిల్:29( తెలంగాణ దినపత్రిక )మెదక్: నర్సాపూర్ లోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతు నాయకుడు మిరియాల చంద్రశేఖర్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది విధులకు ఆటంకపరచిన వారిపై కేసు నమోదు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 29 :- జిల్లా పంచాయతీ అధికారి ఫిర్యాదుతో కేసు నమోదు తోఆదిలాబాద్ పట్టణం లో ఉదయం స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయం ఎదుట పలువురు నాయకులు పంచాయతీ కార్యాలయ సిబ్బంది విధులకు ఆటంక పరుస్తూ ధర్నా చేయడంతో జిల్లా పంచాయతీ అధికారి ఫిర్యాదుతో ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆరుగురితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. సావర్గం గ్రామం తాంసి మండలం నందు కాంటాక్ట్ పద్ధతులు విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన ప్రభాకర్ శవంతో జిల్లా పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగి, విధులకు ఆటంకపరచిన అందుకు గాను జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత ఫిర్యాదుతో అనుముల కిరణ్, బొజ్జ ఆశన్న, అలాలి అజయ్, లంక రాఘవులు, ఏ మల్లేష్, అగ్గిమల్ల స్వామి మరియు కొందరిపై ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 185/25 తో సెక్షన్లు 132, 126 (2),292, 308%తీ/ష 62, తీ/ష% 3(5) బిఎన్ఎస్ ల ప్రకారం కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



## భూ సమస్యలకు ఇకపై రైతులు కార్యాలయాల చుట్టూ తిరగక్కరలేదు

# సమయం వృధా కాదు,ఆర్థిక భారం తగ్గిస్తాం

### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 29భూ సమస్యలకు ఇకపై మీ గ్రామాలకు వచ్చి అధికారులు వస్తారు. రెవెన్యూ యంత్రాంగమే రైతుల సమస్యలను పరిష్కరిస్తుంది. దేశానికే రోల్ మోడల్ గా భూ భారతి( ఆర్ ఓ ఆర్) చట్టం రూపొందించిందని నకిరేకల్ శాసనస భ్యులు వేముల వీరేశం అన్నారు. మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి తో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ... భూ సమస్యలకు పరిష్కారానికి భూభారతి చట్టం ఒక అద్భుతమైన అస్త్రం అవుతుందన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి రైతు వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు పెట్టి తమ సమస్యలను పరిష్కరిస్తారని ,ధరణిలో ఉన్న లోపాలను వెలికి తీసి ధరణి వల్ల పరిష్కారం కాని భూ సమస్య భూ భారతి చట్టం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న సాదాబైనామా కు మోక్షం కలుగుతుందని, ధరణిలో తప్పుగా నమోదైన వివరాలు సవరించుకునే విధంగా ప్రభుత్వం భూభారతి (ఆర్. ఓ. ఆర్. )చట్టం రూపొందించిందన్నారు. నిర్ణీత కాల వ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేసే సమయంలో



భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన , ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ సవరణ మార్పులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క రైతు కూడా నమ్ముకున్న, ఆధారపడి జీవిస్తున్న తనదైన భూమిని కోల్పోరాదని ప్రభుత్వం రైతన్నకు పెద్దపీట వేసి భూ భారతి చట్టాన్ని ఏర్పాటు చేశారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాల కడగండ్లను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం భూ భారతి ని (ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్యలు ఉండవని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం తోపాటు భూ సమస్యల పరిష్కారానికి రెండంచల అప్పీల్ వ్యవస్థ భూభారతి చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... భూభారతి చట్టంతో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు ఈ చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. జటిలమైన భూ సమస్యల పరిష్కారానికి కొత్తగా చట్టం తీసుకురావడం, భూ యజమానులకు సానుకూలంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తొలుత తహసిల్దార్ దరఖాస్తు స్వీకరించి పరిష్కారం కొరకు ఆర్డీఓ కు, ఆ స్థాయిలో కాకపోతే కలెక్టర్ కు పంపిస్తారని, అయినా న్యాయం చేకూరలేదంటే ట్రిబ్యునల్ ఉందన్నారు. పరిష్కారమే మార్గంగా పెట్టుకున్నామన్నారు. గతంలో పోల్చుకుంటే భూ రికార్డుల తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, వారసత్వం తదితర మార్గాల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సాదాబైనామా, క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టడానికి భూభారత చట్టంలో సరైన మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం ) పై ప్రతి రైతు అవగాహన కలిగి తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది రానున్న రోజుల్లో మీ గ్రామాలలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుం డా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు,ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యం తో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా,సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ,కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్,ఆర్డీవో శేఖర్ రెడ్డి ,సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకములు



సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక):హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమములను మంగళవారం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్ పెనుబెల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని గురవయ్య. పవన్ కుమార్, ప్రదీప్, సురేష్, చంద్రయ్య, మరియు అనసూర్యమ్మ, లక్ష్మి, పద్మ, కవితా, మరియుఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో జి ఎం ఆఫీస్ మరియు సివిల్ ఆఫీస్ ముందు ధర్నా మెమోరం

(మందమర్రి టౌన్ ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక ) సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల కూలిండియా వేతనాలు ఇతర హక్కుల సౌకర్యాలు అమలుపరచడం గురించి సింగరేణి సంస్థలో అన్ని విభాగాలలో సుమారు 35,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఔట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారు కాంటాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారు చట్టబద్ధమైన హక్కులను సౌకర్యాలను అమలు చేయకుండా ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయకపోవడం వల్ల కార్మికులు ఇబ్బంది పడుతున్నారు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సింగరేణి యాజమాన్యం వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం జెవిసిసిఐ నిర్ణయించిన హై పవర్ కమిటీ వేతనాలను 2013 నుండి అమలు చేయవలసి ఉండగా సింగరేణి సంస్థ అమలు చేయడం లేదు కూల్ ఇండియా పరిధిలో కొన్ని సంస్థలు జేబీసీసీ నిర్ణయించిన హైపర్ కమిటీ వేతనాలను అమలు చేస్తున్నప్పటికీ లాభాలతో నడుస్తున్న సింగరేణిలో కుంటి సాకులు చూపి అమలు చేయకపోవడం అన్యాయం కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారు దళిత గిరిజన మైనార్టీ నిరుపేద కాంట్రాక్ట్ కార్మికులు వారి శ్రమకు తగ్గ వేతనం లభించకపోవడంతో లక్షలాది రూపాయల కష్టార్జితం కోల్పోయి ఇబ్బందులను అనుభవిస్తున్నారు సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆదేశాలు న్నప్పటికీ అందుకు కూడా సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదు



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినప్పటికీ సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడానికి పూనుకొనలేదు ఈ మేడే సందర్భంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను చట్టబద్ధహక్కులను తక్షణమే అమలు చేయాలని కోరుచున్నాము జేఏసీ సంఘాల ప్రతినిధులు ఎండి జాఫర్ ఐ ఎఫ్ టి యు పి మహేశ్వరి జిఎం ఆఫీస్ లో పీఎం కి సివిల్ ఆఫీసులో డివైజిఎం రాములు కి మెమోరండం ఇవ్వడం జరిగింది

## పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ లీక్ఇద్దరు మృతి..



తల్లాడ, ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండల పరిధి పాత మిట్టపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ కాగా ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిలో ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. పాత మిట్టపల్లికి చెందిన గుత్తికొండ వినోద్ కుమార్ ఇంట్లో సోమవారం రాత్రి గ్యాస్ లీకై ఇల్లంతా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న వినోద్ కుమార్, అతడి తల్లి సుశీల, చిన్నారులు తరుణ్, వరుణ్, ప్రిన్సి, లింసీలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధురాలు సుశీల, ఏడేళ్ల బాలుడు తరుణ్ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. అనంతరం క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకు వారి ఆరోగ్య వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, నూతన మెడికల్ భవనం ప్రారంభోత్సవం



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక: ఏప్రిల్ 30న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటన. ఈ పర్యటను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. 30-4-2025 నేడు బుధవారం ఉదయం వనపర్తి జిల్లాలో పాల్గొననున్న కార్యక్రమం ప్రదేశాలను హెలిప్యాడ్ ను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్లు అధికారులతో ముఖాముఖి మాట్లాడి దిశ నిర్దేశం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా వనపర్తి మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పీజీ విద్యార్థుల వసతి భవనం అధ్యాపకుల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. మండల్ అభివృద్ధి కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడే రేవల్లి. ఏదుల. శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చెయ్యనున్నారు. కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో ఆధునికరించిన బీసీ బాలుర కళాశాల వసతి గృహం, డా. బి. ఆర్ అంబేద్కర్ చెరువు సుందరికరణ ప్రారంభోత్సవం చేయనున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆపన్న హస్తం



వట్టిపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29వట్టిపల్లి మండల కేంద్రం లోని పాలు గ్రామాల లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన వట్టిపల్లి మండల అధ్యక్షుడు రమేష్ జోషి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆత్మకమిటీ ఛైర్మెన్ కచుర్ రావు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షు కార్యకర్తలు లబ్ది దారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కొవ్వొత్తులతో శాంతి ప్రదర్శన

సత్తుపల్లి, ఏప్రిల్ 29 (తెలంగాణ ప్రభ)పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు అతి కిరాతంగా దాడులు జరిపి,వారి ప్రాణాలను బలిగొనడం అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. ఉగ్రవాదుల దాడులకు నిరసనగా, మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు, సత్తుపల్లి పట్టణం స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యా, వ్యాపార సంస్థలు ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ రింగ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో శాంతి ప్రదర్శన నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో విద్యా, వ్యాపారం సంఘం నాయకులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిండా ముంచుతున్న మొక్కజొన్న..!



వరంగల్,: జన్యుమార్పిడి ఆహార పంటలు పర్యావరణానికి చాలా డేంజర్. ఎందుకంటే అది పర్యావరణంపై ఎలాంటి ఎఫెక్ట్ చూపుతుందో ఊహించడం కష్టం. సంప్రదాయ మొక్కలకు సమస్య. కానీ మారుమూల ప్రాంతాల్లో విత్తనోత్పత్తి కోసమంటూ రహస్యంగా ప్రయోగాలు చేస్తుండడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ములుగు జిల్లా వెంకటాపూర్ పరిసరాల్లో మొక్కజొన్న సాగు జోరుగా సాగుతోంది. ఇప్పుడు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్ చేతులెత్తేయడంతో మ్యాటర్ మొత్తం బయటపడింది. ఈ మొక్కజొన్న సాగు చుట్టూ ఎన్నో డౌట్లు అలాగే ఉన్నాయి. జవాబులే రావాల్సి ఉంది. ఈ మొక్కజొన్న పొత్తుల్ని చూడండి.. ఇది సీడ్స్ ఉత్పత్తి కోసమంటూ ఏజెన్సీ ఏరియాల్లో పండిస్తున్న పంట. సీడ్స్ కోసం పత్తి అయినా మరొకటైనా రైతులతో ఒప్పందాలు చేసుకుని పండించడం ఒకెత్తు. కానీ ఇక్కడ మాత్రం ఇవేవీ లేవు. అంతా సీక్రెట్. సీడ్స్ తేవడం, స్థానిక రైతులకు పండించాలని చెప్పడం, పంట మొత్తం కొంటామని నమ్మించడం ఇదే జరుగుతోంది. ఇప్పుడు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్ అడ్రస్ లేకుండా పోవడం రైతులు రోడ్డెక్కడంతో కార్న్ సీడ్స్ చుట్టూ డార్క్ సీక్రెట్స్ అన్నీ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి. గద్వాల్, ఉమ్మడి మహబూబ్ నగర్ ఏరియాల్లో అక్కడక్కడ కాటన్ సీడ్స్ కోసం పంట పండిస్తుంటారు. కానీ ములుగు జిల్లాలో మాత్రం మొక్కజొన్న సీడ్స్ కోసమంటూ ప్రయోగాలు చేస్తున్నారా.. లేకుంటే ఇది జన్యుమార్పిడి మొక్కజొన్న పంటా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే జన్యుమార్పిడి ఆహార పంటలు పండించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు తీసుకోవాలి. ఇష్టంవచ్చినట్లు చేయడానికి వీల్లేదు. ఎందుకంటే జీన్ మోడిఫైడ్ సీడ్స్ తో బయో డైవర్శిటీకి ముప్పు ఉంటుంది. మనం తినే ఫుడ్స్ లో మారిపోయి అది ఆరోగ్యంపై ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తుందో అంచనా వేయడం కష్టం. అందుకే వీటి అనుమతుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. మెయిన్ క్వశ్చన్ ఏంటంటే.. ములుగు ఏరియాలో పండిస్తున్న మొక్కజొన్న క్రాప్ జెనెటికల్లీ మోడిఫైడా కాదా అన్నది ఒకటి.. సీడ్స్ కోసమే పండిస్తున్నారా అన్నది ఇంకొకకటి. ఒకవేళ సీడ్స్ కోసమే పండిస్తే అనుమతులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు ఎక్కడ? ఒకవేళ జన్యుమార్పిడి విత్తనాలను నేరుగా తీసుకొచ్చి సాగు చేయిస్తుంటే ఆ అనుమతులు ఏవి? అన్నది కీలకంగా మారాయి. ములుగు ఏరియాలో సాగవుతున్న మొక్క జొన్న క్రాప్ చుట్టూ సవాలక్ష డౌట్లు పెరుగుతున్నాయి. ఒక్కసారి ఈ విత్తన బ్యాగ్ చూడండి.. దీనిపై పేరు లేదు ఊరు లేదు. జస్ట్ ఒక కోడ్ మాత్రమే ఉంది. ఇది కూడా పెద్ద డౌట్. రైతులు చెబుతున్నదాని ప్రకారం ఈ సీడ్స్ అన్నీ విదేశాల నుంచే వస్తున్నాయంటున్నారు. అదే జరిగితే క్వారంటైన్ ఎటు వెళ్లింది.. చెకింగ్స్ ఏమి చేశారు.. ఇక్కడిదాకా ఎలా వచ్చాయి అన్నది కీలకంగా మారుతున్నాయి.


అడ్రస్ లేకుండా వెళ్లిన సీడ్ ఆర్గనైజర్స్ ను పట్టుకుంటేనే అసలు నిజాలు తెలుస్తాయంటున్నారు. నిజానికి బీటీ కాటన్ చాలా మందికి తెలుసు. గతంలో పత్తి దిగుబడులు రాక చీడపీడల కారణంగా రైతులు చాలా నష్టపోయే వారు. కానీ బీటీ ఎప్పుడైతే ఎంటర్అయిందో పత్తి దిగుబడులు పెరిగాయి. చీడపీడల బాధలు తప్పాయి. బీటీ అంటే బాసిల్లస్ థురెంజియెన్సిస్. ఇందులో క్రై2 ఏసీ అనే జన్యువు కీలకంగా ఉంటుంది. ఇది పత్తిని ఆశించే పురుగు పత్తి ఆకును తినగానే చనిపోయేలా చేస్తుంది. విషపూరితం అన్న ఇది వాణిజ్య పంట అయిన పత్తికి వర్కవుట్ అయింది. అదే ఆహార పంటల్లో ఇలా జన్యుమార్పిడి చేస్తే అది తినే జనాలు, పశు పక్ష్యాదులపై ఎలాంటి డేంజర్ ఎఫెక్ట్ చూపుతుందన్నది క్వశ్చన్ మార్క్. అందుకే వీటి అనుమతులు అంత సులువుగా రావుకానీ మొక్కజొన్నపై చాలానే కుట్రలు జరుగుతున్నాయనడానికి ఇదొక ఎగ్జాంపుల్ మాత్రమే. గతేడాది తమిళనాడులో కూడా ఈ జన్యుమార్పిడి మొక్కజొన్న క్రాప్ చుట్టూ పెద్ద రగడే నడిచింది. 2021 మార్చిలో మొక్కజొన్న సహా 24 ఆహార పంటలను దిగుమతి చేసుకోవడానికి జీఎం ? ఫ్రీ సర్టిఫికెట్ తప్పనిసరి చేసింది. ఒక పంట జన్యుమార్పిడా కాదా అన్నది పాలిమరేజ్ చైన్ రియాక్షన్ పద్ధతిలో తెలుస్తుంది. ఇటీవలే నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ సైంటిస్టులు సమర్పించిన జర్నల్‌లో భారత్ లో మొక్కజొన్న ప్రాసెస్డ్ ఫుడ్ ఐటమ్స్ లో జన్యుమార్పిడి చేసిన ఆనవాళ్లను గుర్తించారు. జీఎం పాజిటివ్ వచ్చింది. ఇది ఆందోళనపరిచే విషయం. ఇదే సీన్ ములుగు జిల్లా ఏజెన్సీలో రిపీట్ అయిందా అన్నది శాంపిల్స్ టెస్ట్ చేస్తేనే బయటకు వస్తుందంటున్నారు. ములుగు జిల్లాలో బీటీ మొక్కజొన్న సాగు చేస్తున్నామన్న విషయం అక్కడి గిరిజన రైతులకు కూడా తెలియదు. కొన్ని విత్తన కంపెనీల పేర్లతో కొంతమంది ఆర్గనైజర్లు, ఏజెంట్లు వేసిన ఉచ్చులో పడ్డారు అక్కడి అమాయక రైతులు. మొక్కజొన్న విత్తనాలను సాగు చేస్తే ఎకరాకు 4 టన్నుల పంట దిగుబడి వస్తుందని.. భారీగా ఆదాయం వస్తుందని ఆశ చూపించడంతో.. దాదాపు 5 నుంచి 6 వేల ఎకరాల్లో విత్తనాల కోసమే మొక్కజొన్న సాగు చేశారు అక్కడి రైతులు. కానీ పంట కోసే సమయానికి చూస్తే.. కనీసం ఎకరాకు 3 నుంచి 4 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అంతేకాదు.. ఇక్కడ బీటీ సాగు చేస్తున్నారేమో అన్న అనుమానాలను బలపరచడానికి మరికొన్ని సాక్ష్యాలు కనిపిస్తున్నాయి. విత్తన కంపెనీలకు చెందిన ఆర్గనైజర్లు, ఏజెంట్లు.. రైతులతో మాట్లాడి ఇదిగో ఈ విత్తనాలను నాటించారు. కానీ అధికారికంగా ఎలాంటి అగ్రిమెంట్లు చేసుకోలేదు. రాతపూర్వకంగా ఏ కంపెనీ విత్తనాలను ఇస్తున్నారు.. ఎలా సాగు చేయాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎంతకు పంటను కొంటారన్నది లేదు. పైగా రైతులకు విత్తనాలను సరఫరా చేసిన ప్యాకెట్లపై ఏ కంపెనీ పేరు గానీ, సింబల్ గానీ లేదు. కేవలం కొన్ని కోడ్ నెంబర్లు వేసిన తెల్ల సంచుల్లో విత్తనాలను ప్యాక్ చేసి ఇచ్చారు. ఏజెంట్ల మాటలు నమ్మి సాగు మొదలుపెట్టేశారు. కంపెనీ పేర్లను చెప్పి.. పొలాల్లో బోర్డులు కూడా పెట్టలేదు. గిరిజన ప్రాంతాల్లో అదీ చదువు అసలే రాని రైతుల పొలాల్లోనే ఎందుకు వీటిని సాగు చేస్తున్నారు? దిగుబడి రాలేదని తెలిశాక.. విత్తనాలు సరఫరా చేసిన ఏజెంట్లు, ఆర్గనైజర్లు ఎందుకు పరారయ్యారు? ఈసారి మొక్కజొన్న పొత్తుకు గింజలు రాకపోవడంతో ఏజెంట్లు పంట కొనలేదు. నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతుల ఆందోళన చేయడంతో మ్యాటర్ అంతా బయటకు వచ్చింది. సంప్రదాయ విత్తనాల తయారీ రైతుల చేతి నుంచి ఎప్పుడో బడా కంపెనీల చేతిలోకి వెళ్లిపోయింది. గతంలో రైతులు విత్తును దాచుకునే వారు. కానీ ఇప్పుడు కంపెనీలు అమ్మినవే కొనే పరిస్థితి వచ్చింది. అయితే చాలా కంపెనీలు డైరెక్ట్ గా రంగంలోకి దిగకుండా దొంగచాటుగా ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. జీవ వైవిధ్యాన్ని ప్రభావితం చేసేలా ఏ ప్రయోగం చేసినా సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని బయోలాజికల్ డైవర్సిటీ చట్టం 2002 చెబుతోంది. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే సీడ్ ఆర్గనైజర్ ఎవరు.. ఏ కంపెనీ కోసం పని చేస్తున్నా రన్నది తేలాలంటున్నారు. ఇల్లీగల్ జీఎం అయితే పర్యావరణానికి ప్రమాదమని గుర్తు చేస్తున్నారు. ఇది విత్తన చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఇలా విత్తనాల కోసమే పంటలు సాగు చేయిస్తుంటే రిజిస్టర్ చేసుకోవాలి. అప్పుడు రైతులకు పక్కాగా నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికి రిజిస్ట్రేషన్ లేకుండా, కాంట్రాక్ట్ లేకుండా ఆర్గనైజర్స్ రంగంలోకి దిగుతుంటారు. అటు విత్తన కంపెనీలు కూడా డైరెక్ట్‌గా రైతులతో డీల్ చేయవు. మధ్యవర్తులను రంగంలోకి దింపుతాయి. బయోడైవ ర్సిటీ చట్టం ప్రకారం ఉల్లంఘనలు రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష, 5లక్షల జరిమానా ఉంటుంది.

## సందీప్‌రెడ్డి షరతుల చిట్టా?



ఫౌజీ, ది రాజాసాబ్ సినిమాల షూటింగుల్లో అగ్రహీరో ప్రభాస్ బిజీగా ఉన్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' స్క్రిప్ట్, ప్రీప్రొడక్షన్ పనుల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రభాస్ తాను చేస్తున్న రెండు సినిమాలను ముగించే వరకూ సందీప్‌రెడ్డి సైలెంట్ గానే ఉంటారట. 'స్పిరిట్' లొకేషన్‌లోకి ప్రభాస్ ఎంట్రీ ఇచ్చాక, ఇక పూర్తిగా తన ఆధీనంలోనే ఉండాలనే షరతుని ప్రభాస్ ముందుం చారట సందీప్‌రెడ్డి వంగా. ఇంకా ప్రభాస్ ముందు ఆయన ఉంచిన షరతులు ఇలా ఉన్నాయి. ' 'స్పిరిట్' పూర్తయ్యే వరకూ మరో సినిమా చేయకూడదు. ఆ లుక్‌తో బయట కనిపించకూడదు. వారా నికి ఒకరోజో, రెండ్రోజులో కాల్షీట్లు ఇస్తే కుదరదు.. బంచ్‌గా కాల్షీట్లు కావాలి. బాడీ డబుల్స్‌పై ఆధారపడి షాట్లు తీయను.. నా లొకేషన్‌లో డూప్ ప్రస్తావన రాకూడదు..'ఇవీ సందీప్‌రెడ్డి కండీషన్లు. హీరో అనేవాడు సందీప్‌రెడ్డి వంగాకి సరండర్ అయితే.. అతను ఎలాంటి అవుట్‌పుట్ ఇస్తాడో.. అర్జున్‌రెడ్డి, యానిమల్ సినిమాలు చెప్పేశాయి. అందుకే ప్రభాస్ కూడా 'సరే' అన్నారట. ప్రస్తుతం ఈ షరతుల చిట్టా ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. 'స్పిరిట్'లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. కరీనాకపూర్, సైఫ్ అలీఖాన్ దంపతులు ఇందులో విలన్లుగా నటిస్తు న్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది చివర్లోకానీ, 2027 ప్రథమార్ధంలోగానీ 'స్పిరిట్' విడుదలయ్యే అవకాశం ఉంది.

## కాశీ నేపథ్యంలో మహేశ్ సినిమా?



మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న జంగిల్ అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. లార్జర్ దేన్ లైఫ్ కథాంశాలతో వెండితెరపై మ్యాజిక్ చేస్తుంటారు రాజమౌళి. ఈ నేపథ్యంలో ఈ సినిమా కథేమిటన్నది అందరిలో ఆసక్తిని పెంచుతున్నది. అమెజాన్ అడవుల నేపథ్యంలో ట్రెజర్ హంట్ కథాంశమిదని గతంలో వార్తలొచ్చాయి.

తాజా సమాచారం ప్రకారం ఈ కథలో కాశీ నేపథ్యం కీలకంగా ఉంటుందని తెలిసింది. భారతీయ పురాణాలతో సంబంధం కలిగిన అడ్వెంచరస్ జర్నీగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. హనుమంతుడి స్ఫూర్తితో కథానాయకుడి పాత్రను తీర్చిదిద్దారని ప్రచారం జరుగుతున్నది. కాశీ నేపథ్య సన్నివేశాల కోసం హైదరాబాద్‌లో కాశీ పట్టణాన్ని తలపించేలా సెట్స్ నిర్మాణం జరుగుతున్నదని తెలుస్తున్నది. మైథాలజీ, హిస్టరీలతో కూడిన అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా రాజమౌళి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం ఒడిశాలోని కోరాపుట్ పర్వతపంక్తుల్లో ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నది.

## మూడోసారి ముచ్చటగా?



విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషి' తర్వాత మళ్లీ తెలుగు సినిమా చేయలేదు సమంత. తెలుగుతెరపై ఆమె పునరాగమనం కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు సామ్ టాలీవుడ్ రీఎంట్రీకి ముహూర్తం కుదిరినట్టు విశ్వసనీయ సమాచారం. సమంతతో జబర్దస్త్, ఓ బేబీ సినిమాలను తెరకెక్కించిన లేడీ డైరెక్టర్ నందినీరెడ్డి ఇటీవలే సమంతకు ఓ కథ వినిపించారట. దానికి సామ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తున్నది. సమంత కెరీర్‌లోనే 'ఓ బేబీ'ని మెమరబుల్ మూవీ అని చెప్పొచ్చు. మరి ఈ సారి సమంతతో నందినీరెడ్డి ఎలాంటి సినిమా చేస్తారో చూడాలి.

## 2026లో రెండు రిలీజులు..
## సాధ్యమయ్యే పనేనా..?

సినిమాలను ఒకే చేసినంత స్పీడ్‌గా వాటిని పూర్తి చేయలేకపోతున్నాడు రెబల్ స్టార్ ప్రభాస్. ఇప్పటికే ప్రభాస్ కి లైన్ లో అరడజను సినిమాలు ఉన్నాయి. సినిమాలను ఒకే చేసినంత స్పీడ్ గా వాటిని పూర్తి చేయలేకపో తున్నాడు రెబల్ స్టార్ ప్రభాస్. ఇప్పటికే ప్రభాస్ కి లైన్ లో అరడజను సినిమాలు ఉన్నాయి. వాటిని ఎప్పుడు పూర్తి చేస్తాడు ఎప్పుడు రిలీజ్ చేస్తాడన్నది చెప్పడం కష్టం అని పిస్తుంది. ప్రస్తుతం రాజా సాబ్ ని పూర్తి చేసే పనిలో ఉన్న ప్రభాస్ ఆ సినిమా తో పాటు హను తో చేస్తున్న ఫౌజీ సినిమాను కూడా స్పీడ్ గా లాగిస్తున్నాడు. ఐతే రాజా సాబ్ ఈ ఇయర్ దసరాకి రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. దసరా మిస్ అయితే క్రిస్ మస్ కి అయినా తెస్తారని టాక్. ఇక హను రాఘవపూడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఫౌజీ సినిమా కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఐతే ఈ సినిమాను నెక్స్ట్ ఇయర్ సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇదే కాదు త్వరలో సందీప్ వంగాతో మొదలు పెట్టే స్పిరిట్ సినిమా కూడా 1 ఇయర్ లో పూర్తి చేయాలని ప్రభాస్ చూస్తున్నాడు. సో రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజైతే ఫౌజీ, స్పిరిట్ రెండు సినిమాలు నెక్స్ట్ అంటే 2026 లో రిలీజ్ చేసేలా ప్రభాస్ పనిచేస్తున్నాడు. ఐతే నెక్స్ట్ ఇయర్ ఆ రెండు సినిమాలు వస్తే ఇంకా సలార్ 2, కల్కి 2 సినిమాలు ఉన్నాయి. వీటితో పాటు ప్రశాంత్ వర్మతో ప్రభాస్ చేసే సినిమా కూడా ప్రీ ప్రొడక్షన్ వర్క్ నెక్స్ట్ ఇయర్ మొదలవుతుందని తెలు స్తుంది. కల్కి 2 ముందు చేసి ఆ తర్వాత సలార్ 2 తో పాటు ప్రశాంత్ వర్మ సినిమా చేస్తాడని తెలుస్తుంది. ప్రభాస్ సినిమా షూటింగ్ విషయంలో ఎక్కువ టైం తీసుకుం టున్నాడన్న టాక్ ఉంది. ఐతే అది ప్రభాస్



తీసుకోవడం కాదు సినిమా బడ్జెట్ ని బట్టి కావాల్సిన వి.ఎఫ్.ఎక్స్ ఇంకా మిగతా టైం కు అవుతున్న టైం అని ఫ్యాన్స్ చెబుతు న్నారు. ఏది ఏమైనా రెబల్ స్టార్ ఫ్యాన్స్ కి ఈ సినిమాలన్నీ కూడా సూపర్ ట్రీట్ అందిస్తాయని మాత్రం చెప్పొచ్చు. నెక్స్ట్ ఇయర్ ప్రభాస్ రెండు సినిమాలు రిలీజ్ చేస్తే బాక్సాఫీస్ దగ్గర రెబల్ స్టార్ సందడి షురూ అయినట్టే లెక్క అని చెప్పొచ్చు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ యొక్క ధర్నాకు మద్దతుగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ. కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు, మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులు ధర్నా చేసిన నిరసన చేసిన దేనికి కూడా భయపడకుండా పని చేపిస్తున్నారు, పెంచిన జీతాలు మాత్రం ఇవ్వకుండా అవిటి పాత జీతాలపై పనిచేయడం ఒత్తిడి ఎక్కువ అవుతుందని యాదగిరి తెలిపారు. కార్మికుల సమస్యలు తీరకపోతే స్పష్టంగా ధర్నాకు దిగి సమస్య వస్తుందని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# భవిష్యత్ లో ప్రేరణ తరగతులు మరెన్నో ఏర్పాటు చేస్తాం



**- అక్బర్ పేట భూంపల్లి మండల విద్యాశాఖాధికారి డి. అంజయ్య.**

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్29(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు.భగవాన్ రెడ్డి, నాగరాజు ఉపాధ్యాయులు విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ లు తీసుకోవడం జరిగింది. ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించడానికి ప్రాథమిక స్థాయి నుండి సరైన ప్రణాళిక ఏర్పరచుకొని క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకున్నప్పుడే ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా డి.అంజయ్య మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో ఇలాంటి ప్రేరణ తరగతులు విద్యార్థులకు ఉపయోగపడతాయని ఉన్నతమైన లక్షణాలు చేరుకోవడానికి ఇలాంటి ప్రేరణ తరగతులు మరెన్నో భవిష్యత్తులో పాఠశాలలో ఏర్పాటు చేస్తామని అన్నారు.ఉపాధ్యాయులు వారి సమయాన్ని విద్యార్థులకు కేటాయించినందుకు పాఠశాల తరఫున చిరు సన్మానం చేసి జ్ఞాపికను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# స్పెషల్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లును సన్మానించిన సీనియర్ న్యాయవాదులు



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో న్యాయవ్యవస్థలో ఓ గౌరవనీయ సంఘటన చోటు చేసుకుంది. ఇటీవల స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన మెండు రాజమల్లును, మంగళవారం నాడు సీనియర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా న్యాయవాద వృత్తిలో సేవలందిస్తున్న ప్రముఖులు, కొత్తగా బాధ్యతలు చేపట్టిన మేజిస్ట్రేట్‌కు తమ అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ స్టాండింగ్ కౌన్సిల్స్ జి.వి.కే. మనోహర్ రావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్ రావి విజయకుమార్, ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటికూరు పురుషోత్తమరావు పాల్గొని మేజిస్ట్రేట్ రాజమల్లుకు శాలువాతో సన్మానం చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు న్యాయవ్యవస్థలో మెండు రాజమల్లు సమర్థవంతమైన సేవలందిస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు, న్యాయ సేవా సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# భూ భారతితో రెవెన్యూ సమస్యలకు చెక్

- నిర్ణిత సమయంలోనే అధికారులు భూషమస్యలను పరిస్కారం చేయాలి.
- ఈ చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.జిల్లా కలెక్టర్ క్రాంతి
- భూమి విలువ ఐదు లక్షల లోపు ఉంటే అలాంటి సమస్యలు తహసీల్దార్ ఆఫీస్ లోనే పరిస్కారం - జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



వట్టిపల్లి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 29రైతు భూమి చుట్టూ హద్దులు సులువుగా గుర్తించి రైతు భూమి ఎక్కడుందో సులువగా తెలుసుకునే అవకారం ఈ చట్టం పండుపార్చాచడం జరుగుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం పై అవగాహనా సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఈ సదస్సు భూ వివాదాల పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి చెప్పుకొచ్చారు ఈ భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని. ఈ కొత్త చట్టాల ద్వారా ఎన్నో సంవత్సరాలనుండి భువివదల పరిస్కారం కోసం కలెక్టర్ ఆఫీస్ ల చుట్టూ కోర్టుల చుట్టూ తీర్గవాల్సిన పని లేకుండా రైతులా భూసమస్యలు అన్ని మండలం లోనే పరిస్కారం చేస్కోవచని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి చెప్పుకొచ్చారు.భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు అవకాశం కూడా ఉందని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవోలు విచారణ జరిపి మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని, ఏవైనా అభ్యంతరాలుంటే రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ చెప్పుకొచ్చారు.ఈ చట్టం ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న సాదా బైనామాల క్రమబద్దీకరణకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందుల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.ఈ చట్టం అమలుతో వారసత్వ భూముల బదలాయింపు, పట్టాదార్ పాస్ పుస్తకాల మార్పిడి, పట్టాలలో తప్పుల సవరణ వంటి సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వట్టిపల్లి మండల ఆర్డివో, ఎంపీడీఓ,ఎమ్మార్వో, మండల అధ్యక్షులు, రమేష్ జీషి మండల మార్కెట్ కమిటీ ఛైర్మెన్ లక్ష్మి, ఆత్మ కమిటీజీ ఛైర్మెన్ కచుర్ రావ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడత ఇండ్ల బేస్మెంట్ నిర్మాణం

- మహిళా సంఘాల రుణాలతో బేస్మెంట్ నిర్మించుకోవాలి
- అధికారులు ఉత్తర్వులు జారీ .



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 29 :-ఆదిలాబాద్ జిల్లాలోని 17 మండలాలలో 17 గ్రామ పంచాయతీని మోడల్ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేసి 17 గ్రామపంచాయతీలో మొదటి విడతలు ఇండ్ల నిర్మాణం కోసం ఎంపికైన 289 నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించి బేస్మెంట్ వరకు నిర్మాణం చేపట్టేందుకు మహిళా సంఘాల నుంచి అప్పు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు బెస్మిటే మీట్ వరకు నిర్మించుకోవాలని అధికారులు చెప్తున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళా సంఘాలనుంచి అప్పు పొందాలంటే ప్రస్తుతము మహిళా సంఘాల పరిస్థితి డోలాయనంలో ఉంది. ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటాన్న లబ్ధిదారులకు సంఘాల నుంచి అప్పు ఇవ్వాలంటే ఒక్కొక్క లబ్ధిదారుడికి 1 లక్ష రూపాయలు ఇవ్వాలన్న జిల్లాలోని 17 మండలాల 17 గ్రామపంచాయతీ పరిధిలోని 289 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 89 లక్షల రూపాయలు మండల సమాఖ్యలో గ్రామ సంఘాలలో పెద్ద మొత్తంలో నిధులు ఉండాలి. అప్పుడే ఆ సంఘాలకు అప్పు ఇచ్చే అవకాశం ఉఒటుంది. కానీ ప్రస్తుతము ఈ 17 మండలాలలో లోని మండల సమాచారాన్ని గ్రామ సంఘాల గాని ఆ స్థాయికి కావలసిన డబ్బులు లేవు. మరి లబ్ధిదారులకు బెస్మిటి ఒక్క బిదారుడికి ఒక లక్ష వరకు వరకు అప్పు ఇవ్వాలంటే ఎలా ఇవ్వాలి. ప్రస్తుతం మండల మహిళా సమాఖ్యలు గ్రామ సంఘాలు మహిళా సంఘాలకు సిఐఎఫ్ రూపంలో అప్పు ఇచ్చే పరిస్థితిలో లేవు. ఒకవేళ కచ్చితంగా అప్పు ఇవ్వాల్సిందే అంటే పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని డి ఆర్ డి సిబ్బంది. ఆలోచన . చేయవలసింది.

# కనీస వేతన సలహా మండలి తీర్మానాలను వెంటనే గెజిట్ చేసి అమలుపరచాలి

**- సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్యూనియన్ ఏ ఐ టీ యూ సి**



సుజాతనగర మండలం ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల ప్రతిపాదనలను తక్షణమే గెజిట్ చేసి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏ ఐ టీ యూ సి ఆధ్వర్యంలో మంగళవారం నాడు హైదరాబాద్ ముగ్దూమ్ భవన్ లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కనీస వేతనాల సలహా మండలి సభ్యులు ఎండి యూసుఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం డి అక్బర్ ఆలీ లు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాలు పెరగక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని, యాజమాన్యాలు అరకొర వేతనాలు చెల్లించి శ్రమదోపిడికి పాల్పడ్డాయి అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచడానికి కనీస వేతనాల సలహా మండలిని ఏర్పాటు చేసి అనేక దఫాలుగా సమావేశాలు నిర్వహించారని, సోమవారం రోజున జరిగిన కనీస వేతనాల సలహా మండలి లో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని,కార్మికుల పర్వదినమైన మే 1 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి పంపించిన ప్రతిపాదనలను అంగీకరించి అధికారికంగా ప్రకటించాలని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గెజిట్ చేసి అమలు పరుచుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం సింగరేణిలో కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాలు జీవో ప్రకారం వేతనాలను కాంట్రాక్టు %డ% ఔట్సోర్సింగ్ కార్మికులు పొందుతున్నారని,వారికి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను ఆమోదించిన వెంటనే సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు ఉద్యోగ భద్రత,ఈఎస్ఐ, చట్టబద్ధమైన లీవులు కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్,యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టోఫర్,కార్యవర్గ సభ్యులు దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్, న్యూ ఇండియా లెట్రిసి జిల్లాలో అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**






ఏటూరునాగారం(ములుగు) ఎప్రిల్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డిఆర్డిఏ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖమరియుపంచాయతీరాజ్ శాఖలు సమన్వయపరచుకొని జిల్లాలో వయోజనుల స్త్రీల, పురుషుల అక్షరాస్యత పెంచడం కోసం కృషి చేయాలని అన్నారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళ నిరక్షరాస్యులను గుర్తించి వివరాలు సేకరించాలని, అదేవిధంగా జిల్లాలోని వివిధ అన్ని శాఖల పరిధిలోనివయోజనులైనటువంటి నిరక్షరాస్యులను గుర్తించి సకాలంలో విద్యాశాఖకు వారి వివరాలు అందజేయాలని తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించిన అనంతరం స్వచ్ఛందంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని, షెడ్యూల్ ప్రకారం అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు, శిరీష, డిపిఓ దేవరాజ్, చంద్రకళ, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్, ఐటిడిఎ తరపున ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా బాధ్యులు అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య వివిధ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.౦

# పాలకుర్తి,అంతర్గాం మండల అధ్యక్షులతో గూగుల్ రివ్యూ మీటింగ్

- అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందే విధంగా చూడాలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్.



గోదావరిఖని:ఏప్రిల్ 29( తెలంగాణ పత్రిక ప్రతినిధి).ఈ రోజు రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాలకుర్తి అంతర్గాం మండలాలకు చెందిన గ్రామ అధ్యక్షులతో గూగుల్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ అదే విధంగా చూడాలి అని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో గ్రామాల్లో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజల సమస్యలు మొదలైన అంశాలపై ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామస్థాయి నాయకులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడైన పేదవాడికి నివాస గృహం లభించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఒక్కరి కూడా మినహాయించకుండా, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం," అని స్పష్టం చేశారు.అలాగే, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామస్థాయికి చేరాలని, అందులో పాలకుర్తి మండలాలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# అక్రమాలు ఎమ్మెల్యే కి తెలిసి జరుగుతున్నాయా తెలియక జరుగుతున్నాయా

- ఇందిరమ్మ ఇండ్ల కమిటీలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు.
- తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేయాలి.
- భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు,బానోత్ దుర్గాప్రసాద్ డిమాండ్.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండల కేంద్రంలో బానోతు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మండల లో ఏర్పాటు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు వాటి రద్దు చేయని పక్షంలో పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అదే కాకుండా పార్టీలో ఉన్న కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే పై బురద చల్లాలని ఇందిరమ్మ ఇల్లు రావాలి అంటే కొంత ముదుపులు చెల్లించాలి అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని విశ్వసనీయ సమాచారం మా జాతి బిడ్డ ఎమ్మెల్యే అని గర్వంగా చెప్పుకునే మాలాంటి గిరిజనులకు, గిరిజన నాయకులకు అవమానం కలిగేలాగా ఆయనపై నిందలు వేసే లాగా కార్యక్రమాలు చేస్తే ఊరుకునేది లేదు అని ఆయన అన్నారు ఇల్లు లేని వారికే ఇందిరమ్మ ఇల్లు అంటూ గొప్పలు చెప్పినటువంటి ప్రభుత్వం ఇప్పుడు ఈ మండలంలో చూసుకుంటే ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు ఇస్తున్నారు తప్ప నిజమైన పేదవారికి ఇండ్లు ఇచ్చి వారు అభివృద్ధి చెందేలాగా చేసేటటువంటి పరిస్థితి కానే కానరాట్లేదని ఆయన అన్నారు కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మేలు జరిగేటటువంటి ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను తక్షణమే రద్దు చేయాలని వెంటనే ఎవరైతే పేదలు ఉన్నారో వారిని క్షేత్రస్థాయిలో సర్వే చేసి నిజమైన పేదలను గుర్తించి వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో న్యాయపరంగా చట్టబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు మండల అధ్యక్షులు చరణ్ నాయక్, మండల అధ్యక్షులు గణేష్ నాయక్, రాంబాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పపెల్లి గ్రామంలో ముందస్తు బడిబాట




కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29 కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామంలో ముందస్తు బడిబాట నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం ప్రతి ఇంటి ఇంటికి అర్హులైన విద్యార్థుల వివరాలు నమోదు చేయడం జరిగింది. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని సూచించడం జరిగింది. ఇట్టి బడిబాటలో ప్రధానోపాధ్యాయులు పరశురాం ఉపాధ్యాయులు మీనా,జమున, సుజన్ ,ఎపిసి చైర్మన్ గండి మమత, సి ఆర్ పి లు కృష్ణ ప్రసాద్ మరియు అజయ్, అంగన్వాడీ టీచర్ రాజమణి గ్రామస్తులు రమేష్, జె రవీందర్ రెడ్డి, పి చిన్నారెడ్డి, బి హన్మాండ్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# వాడవాడిన మేడే పండగ ఘనంగా జరపాలి

- సిఐటియూ జిల్లా నాయకులు వీర్ల రమేష్



సుజాతనగర్ మండలం ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)ఘనంగా వాడవాడనా మేడే పండగ కార్మిక వాడల్లో ఘనంగా జరపాలి సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ నాయకుడు మే ఒకటో తేదీన మేడే ప్రపంచ కార్మిక దినోత్సవంసుజాతనగర్ మండల వ్యాప్తంగా కార్మిక వాడల్లో ఘనంగా జరపాలని సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ పిలుపునిచ్చారులి సిఐటియు సీనియర్ నాయకులు ఎస్కే బాబా అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీర్ల రమేష్ మాట్లాడుతూ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా ఆనాడు మేడే అమరవీరులు స్ఫూర్తితో పెట్టుబడిదారు సమాజంలో కార్మికులు పని ఒత్తిడి తట్టుకోలేక వేతనాలు సరిపోక తాము చేస్తున్న పనికి ఉద్యోగ భద్రత లేక పని గంటల విధానాన్ని రద్దు చేయాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కావాలని కోరుతూ జరిగినటువంటి పోరాటంలో అనేకమంది అమెరికా చికాగో నగరంలో జరిపిన కాల్పులు అనేకమంది కార్మికులు అమరులై ఎనిమిది గంటల పని దినం సాధించకుండా మేడే అని నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక కార్మిక విధానాలకు వ్యతిరేకంగా మేడే పర్వదినాన వాడవాడిన పల్లె పల్లెనా మేడే అమరవీరుల స్ఫూర్తితో అరుణ పతకాలు ఎగరవేసి పోరాడేదే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు అని ఆనాటి కారల్ మార్క్స్ నినాదంతో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని మేడే పర్వదినాన్ని మేడేని జయప్రదం చేయాలని కార్మికులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వీర్ల మల్లేష్ సట్టు నరసింహారావు కాసు శ్రీనివాస్ రెడ్డి, సిరిగిరి భాస్కర్, గండమాల భాస్కరరావు గరుగుల పేరయ్య కాంతారావు తదితరులు పాల్గొన్నారు

# గడపగడపకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ నినాదం

- కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యత
- ఎమ్మెల్యే మేఘారెడ్డి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 29 గాంధీ అహింసావాదాన్ని అంబేద్కర్ ఆశయ సాధనను,రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని భావించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంత ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పార్లమెంట్ సాక్షిగా జై భీమ్ అన్న పదాన్ని అవమానపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ,రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ,అధినాయకత్వం జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త కీర్తిశేషులు గద్దర్ అన్నగారి కుమార్తె వెన్నెలమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోను కాకూడదని ఎమ్మెల్యే సూచించారు.కుటుంబ పార్టీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి పోతుంటాయి కానీ కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై విషప్రచారం చేసే వారికి బుద్ధి చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను ఇంటింటికి చేరవేయాలని ఎమ్మెల్యే సూచించారు.విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, తాగునీటిపరంగా, వ్యవసాయపరంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, రోడ్ల నిర్మాణం పరంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు లాంటి అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.ధరణి పోర్టల్తో అందిన కాడికి భూ కబ్జాలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ప్రతి రైతు సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజుజై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మ,జాన్ మొహమ్మద్ నసీర్ సంజీవ్ ముదిరాజ్,గౌరీ సతీష్ గార్లతోపాటు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్యా నాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ధనలక్ష్మి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్, సేవాదల్ జిల్లా అధ్యక్షుడు జానకి రాములు, మాజీ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి...

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29 ఇల్లంతకుంట ఇల్లంతకుంట మండలంలోని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో కొనుగోళ్ల వేగవంతం చేయాలని, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లారీలు రాకపోవడంతో బస్తాలు నిలువ ఉండడం జరుగుతుందని లారీల కొరత లేకుండా ప్రభుత్వం చూడాలని. సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఇబ్బందులకు గురికాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రల సంతోష్, బిజెపి నాయకులు పిసికారి అనిల్, తుమ్మనపెల్లి కమలాకర్ రావు, ఎగుర్ల బీరయ్య బూత్ అధ్యక్షులు రెగుల అజయ్, గొర్రె అఖిల్ పండగ ప్రశాంత్ అక్షయ్ ముఖేష్, తదితరులు పాల్గొన్నారు



# జాతీయ జెండా కోసం బలిదానం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-29 జాతీయ జెండాకోసం బలిదానం అయిన విద్యార్థి నాయకుడు సామా జగన్మోహన్ రెడ్డి అని ఏబీవీపీ ఇందూరు విభాగ్ కైరి శశిధర్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కవిత కాంప్లెక్స్ లో ఘనంగా సామాజియన్ మోహన్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు విభాగ్ కైరి శశిధర్ మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ వలస పాలన దాస్య శృంకలాల నుండి విముక్తి చేయడం కోసం ఎంతోమంది భరతమాత ముద్దుబిడ్డలు ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత కూడా, ఆ విదేశీయుల వలసవాద భావజాలాన్ని, నింపుకున్న కొందరు స్వదేశీయులు దేశాన్ని అస్థిర పరచడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారన్నారు. వారి ప్రయత్నాలను తిప్పికొట్టి, యువతలో దేశభక్తి,జాతీయ భావజాలాన్ని పెంపొందించే క్రమంలోఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)కార్యకర్తలు ఎంతోమంది ప్రాణాలు అర్పించారని తెలిపారు. అటువంటి మహానుభావులలో సామా జగన్మోహన్ రెడ్డి ఒకరు. విదేశ భావజాలకమ్యూనిస్టులు దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తూ, డా:బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నిఅవమానిస్తూ దేశంలో నక్సలిజం పేరుతో అరాచకాలు సృష్టిస్తున్న సమయంలో, జాతీయ జెండా గౌరవం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులువెంకటకృష్ణ, కండక్టర్ జోసఫ్ ఇంచార్జ్ దుర్గాదాస్, ప్రేమ్ వాసు, విష్ణు, సాత్విక్, ఈశ్వర్, సన్నీ, అభినవ్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక)మే 15 నుండి 18 వరకు తిరుపతి , ఆంధ్రప్రదేశ్ లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కేంద్రం కొత్తగూడెం శేషగిరి భవన్ లో గోడపత్రికను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని ,ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ,2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం యువత పనిచేయాలని మే 15 చలో తిరుపతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్.కె రసూల్, చంద్రగిరి ప్రసాద్ రావు, షేక్ ఖాసీం,కోదూరు నాగేష్, భూక్య గణేష్, తమ్మిశెట్టి వంశీ, నల్లబాల విజయ్ రాజ్, ఎస్కే జమీర్ భాష, ఎస్.కె సమీర్, నాగరాజు, షేక్ మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్, 30న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి రాక..

- జిల్లా పర్యటన విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 29మంగళవారం ఉదయం మంత్రి వనపర్తి జిల్లాలో పాల్గొననున్న కార్యక్రమం ప్రదేశాలను, హెలిపాడ్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేశారు.మంత్రి పర్యటన సందర్భంగా వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి భవనం, అధ్యాపకుల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. మండల అభివృద్ధి కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేస్తారు.అక్కడే రేవల్లి, ఏదుల, శ్రీరంగాపూర్ గ్రామ పంచాయతీ భవనములకు శంఖుస్థాపన చేయనున్నారు. కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో ఆధునీకరించిన బి.సి. బాలుర కళాశాల వసతి గృహం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెరువు సుందరీకరణ ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం కల్యాణసాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో రైతులకు భూ భారతి చట్టం పై అవగాహన ఆదస్సు, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకోవాలని బాధ్యతలు అప్పగించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, రోడ్లు భవనాలు కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, పి.డి. హౌసింగ్ పర్వతాలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 06 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఎలాంటి ఆవేశాలకు లోనుకాకూడదని అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఎస్పీ. తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరంగా పనిచేస్తున్నదన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ. కోరారు.

## అంకిత భావంతో పనిచేసే ఉద్యోగికి గుర్తింపు



కోదాడ :ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక ప్రతినిది)ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తిలో అంకిత భావంతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి అన్నారు.పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో మాతంగి ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ అభినందన సభను ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి బిక్షపతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానం విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ మాతంగి ప్రభాకర్ రావు తన వృత్తికి వన్నెతెచ్చారని కొనియాడారు.తను పనిచేసిన పాఠశాలలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు.అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘానికి ఎనలేని కృషిచేసి బలోపేతం చేశారని సమాజానికి వీరి చేసిన సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర బాధ్యులు బొడ్డు హుస్సేన్,పాల్వాయి వెంకటయ్య,మాండన్ రేణుక,నామ నాగయ్య,జిల్లా బాధ్యులు అమరబోయిన వెంకటరత్నం,అయోధ్య,ఉపేందర్,రవీందర్, రామకృష్ణ,రాములు,పోచన్న,ప్రసాదు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ప్రయోజనాల కోసమే వక్ఫ్ పై సవరణలు

### -లక్షల కోట్ల విలువచేసే ఆస్తులు కలిగిన వక్ఫ్ బోర్డు ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలి.. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర....

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29: వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం చేపట్టిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, వక్ఫ్ బోర్డు సవరణ కమిటీ తిమ్మాపూర్ మండల ప్రోగ్రాం కన్వీనర్ బూట్ల శ్రీనివాస్ అధ్యక్షతన వక్ఫ్ చట్ట సవరణ -2025 జన జాగరణ అభియాన్ మండల కార్యశాల ప్రోగ్రాం కొత్త పల్లి లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి , బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారి గా ఉండడం లేదని , ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం-2025ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు ,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈరోజుకి 31 శాతం ముస్లింలు దారిద్యరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని , వారికి చేయూతనివ్వాలనే ఆలోచన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు. ప్రధానంగా వక్ఫ్ భూములలో షాపింగ్ మాల్స్, హొటల్లు, వ్యాపార భవనాలు విలసిల్లుతున్నాయి కానీ పేద ముస్లింలకి ఇప్పటికీ ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదన్నారు. 80 శాతం వక్ఫ్ భూములు అవినీతి, అక్రమ కబ్జాలకు గురయ్యాని పేర్కొన్నారు. ముస్లిం వర్గాల సేవ కోసం ఉద్దేశించిన వక్ఫ్ భూమి కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారిందన్నారు.2018 లో కేంద్ర వక్ఫ్ పరిషత్ వెలువరించిన నివేదికలో వక్ఫ్ బోర్డులో ఏలాంటి పారదర్శకత లేదని, అవినీతి పతాకాస్థాయిలో ఉందని పేర్కొన్న విషయాన్ని ఆయనఈ సందర్భంగా గుర్తు చేశారు.2006 సచార్ కమిటీ నివేదిక ప్రకారం విద్య, ఉద్యోగం, ప్రభుత్వ సేవల పరంగా ముస్లింల పరిస్థితి దళితుల కన్నా అధ్వాన స్థితిలో ఉందని , ఈ పరిస్థితిని మెరుగుపరచకపోతే ఎవరి సంక్షేమం కోసం చట్టం తయారు చేయబడిందో ఆ చట్టం ద్వారానే దోపిడి గురయ్యే అవకాశం ఉందన్నారు.వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురయ్యాయని , దీంతో అసలైన పేద ముస్లిం విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని తెలిపారు. ప్రస్తుతం 70 శాతం వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయని, మిగిలిన ఆస్తులు ,మాల్స్, హొటల్లు,



పరిశ్రమలకు నామమాత్రపు లీజుకు కట్టబెట్టారన్నారు. గత వక్ఫ్ బోర్డులో ఉన్న లోపాలను సరి చేస్తూ మోడీ ప్రభుత్వం చట్టంలో సవరణలు చేపట్టిందన్నారు. అయితే ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తులను దోచుకున్నోళ్లకు, సొమ్మును అనుభవించిన కొంతమందికి సవరణ చట్టం మింగుడు పడడం లేదని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం సమాజ ప్రయోజనాలు సంక్షేమ అభివృద్ధి కోసమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి ప్రోగ్రాంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కన్వీనర్ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కమిటీ కో కన్వీనర్లు గడ్డం శ్రీనివాస్ రెడ్డి , బోనాల మోహన్ ,మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు,జిల్లా ఓబీసీ కార్యదర్శి ఎర్రోజు లక్మన్ , బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,బూత్ అధ్యక్షులు బండి స్వామి, తమ్మణవేని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం

### - సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

కల్లూరు, ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కల్లూరు మేజర్ గ్రామంలోని డిఎన్ పి ఫంక్షన్ హాల్ లో మంగళవారం భూభారతిపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చున్నారు. పెండింగ్లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చున్నారు. జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90 శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చున్నారు. భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను



ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కల్లూరు ఆర్డీవో, కల్లూరు తహశీల్ధార్, ఎంపిడివో ,కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది విధులలో క్రమశిక్షణతో నడుచుకోవాలి

## కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలి

### పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించాలి.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 29 :- స్టేషన్లోని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పర్యవేక్షించాలి. ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పరిశీలించిన పోలీస్ స్టేషన్ కు వచ్చి బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈరోజు ఇచ్చోడా పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ రికార్డులను పరిశీలించారు. మొదటగా పోలీస్ స్టేషన్ ఆవరణలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వాహనాల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకొని త్వరితగతిన కేసుల పురోగతిని తెలుసుకొని తదుపరి కార్యచరణను అనుసరించాలని తెలిపారు. తదుపరి పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రతను కలిగి ఉంచుకోవాలని, రికార్డులను నవీకరిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా డయల్ 100 మరియు బ్లూ కోర్ట్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. రౌడీ షీటర్లు, నేరస్తుల పట్ల వారి ప్రస్తుత సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రికార్డు చేయాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో కేటాయించిన విధులను




సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. అత్యవసర సమయంలో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నప్పుడు నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకునే విధంగా ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి, 5యస్, రైటర్, రిసెప్షన్, బ్లూ కోర్ట్, డయల్ హండ్రెడ్ వర్టికల్స్ పై మరియు దీర్ఘకాలికనుల పెండింగ్లో ఉన్న కేసులపై జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎ ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడా సీఐ ఈ భీమేష్, ఎస్ఐ తిరుపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ పై అధికారుల అనుమతులు ఉన్నాయి

## లోకల్ అధికారులకన్నా పై అధికారులే మిన్న

### అటవీ శాఖ అధికారులకు మోరాండం

### ఇచ్చిన జీ ఎస్ పీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్

చర్ల ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక)అక్రమ గ్రావెల్ విషయంలో జీ ఎస్ పీ చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ చర్ల మండల పారెస్ట్ రేంజ్ అధికారికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాల ప్రకారం ఇక్కడ మైనింగ్ చేసే అధికారం ప్రభుత్వానికి కూడా లేకపోయినా బినామీ కాంట్రాక్టర్లు కలెక్టర్ ఆఫీస్ నుంచి అనుమతులు తెచ్చుకున్నామని హాస్యాస్పదంగా మారింది. ఏజెన్సీలో ఉండే ప్రతి అధికారికి ఏజెన్సీలో చట్టాలపై పూర్తి అవగాహన లేకపోవడం, ఆదివాసీల దురదృష్టంగా మేము భావిస్తున్నామన్నారు. డిప్యూటీ రేంజర్ సంబంధిత బీట్ గార్డ్ మాట్లాడే మాటలు చట్టాలకు మాకు సంబంధం ఏంటి అన్నట్లుగానే ఉన్నాయని, అధికారులకు ఏజెన్సీలో అటవీ హక్కు చట్టం అనేది ఉందని కూడా తెలియని పరిస్థితిలో మెలుగుతున్నారని, అక్రమ గ్రావెల్ విషయంలో అధికారుల అత్యుత్సాహం ఆదివాసి నాయకులను ఎంతో బాధ పెట్టిందన్నారు. ఈ పరిస్థితులు అన్నీ చూస్తుంటే అధికారులకి ముడుపులు గట్టిగానే ముట్టాయా..? మా ఆరోపణ ఆదివాసి చట్టాల్ని తాకట్టు పెట్టి మూడుపులు తీసుకుంటున్న అధికారులను తక్షణమే మైదాన ప్రాంతాలకు బదిలీ చేయాలని, గొండ్వాన సంక్షేమ పరిషత్ చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్ చేసారు. గవర్నమెంట్ లెక్క ప్రకారం గ్రావెల్ క్యూబిక్



మీటర్ కి ఎంత అనేసి లెక్క చేసి ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమిలో ఎంత గ్రావెల్ తవ్వారని చూసి అక్కడ తవ్విన జెసీబీని మూడు టిప్పర్లను సీజ్ చేయాలని ఆర్ వో ఎఫ్ ఆర్ భూమిలో అక్రమంగా గ్రావెల్ తవ్విన బినామీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల ఉద్యమానికి నాంది పలుకుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్రారవి, సోడి రాజేష్, వేల్పుల సమ్మయ్య, కంగాల అభిరామ్, తుర్రం రాజు, కోరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధిచెందిన భూగర్భ జలాలు

## తీరుతున్న వన్య ప్రాణుల దాహార్తి

కమ్మర్పల్లి, : మండలంలోని కోనాపూర్ శివారులో నిర్మించిన రాళ్లవాగు స్థానిక రైతుల ధీమాను పెంచుతున్నది. ప్రాజెక్టు నిర్మాణంతో వానకాలంతోపాటు యాసంగిలోనూ సాగునీటికి ఢోకా లేకుండా పోయింది. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల సరిహద్దుల్లో నిర్మించిన రాళ్లవాగు ప్రాజెక్టు.. వానకాలంలో రెండు జిల్లాలకూ సాగునీరు అందిస్తుండగా, యాసంగిలో కోనాపూర్లో ఉన్న 200 ఎకరాలకు నీటి చింత లేకుండా చేస్తున్నది. ప్రాజెక్టు కారణంగా ఎండాకాలంలో వరిపంటలకు నీరు అందుతుండడంతోపాటు భూగర్భ జలాలు సైతం వృద్ధి చెందుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో బోరుబావుల కింద పంటలు సాగుచేస్తున్న రైతులకు సైతం సాగునీటి ఇబ్బందులు దూరమయ్యాయి. రాళ్లవాగు చుట్టూ దట్టమైన అడవి, కొండలు, గుట్టలు ఉన్నాయి. ఇక్కడ నిత్యం వన్య ప్రాణులు సంచరిస్తాయి. ప్రాజెక్టు కారణంగా మండుటెండల్లోనూ వన్య ప్రాణుల దాహార్తి తీరుతున్నది. వానకాలంలో రాళ్లవాగు ప్రాజెక్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. భారీ వర్షాలు కురిస్తే పొంగి పొర్లుతుంది. ఎగువన కిలోమీటర్ల దూరం నుంచి చిన్నచిన్న వాగులు, వంకలు, ఒర్రెలు కలిసి గట్టు పొడిచిన వాగును కలుపుకొని కోనాపూర్ శివారు గుండా ప్రవహించే రాళ్ల వాగుపై ప్రాజెక్టును నిర్మించారు. అప్పటి నుంచి వానాకాలంలో నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో సాగుచేసే 3500 ఎకరాలకు సాగు నీటిని అందించే కీలక ప్రాజెక్టుగా మారింది. లో కోనాపూర్ గ్రామంలో పంటలు సాగుచేసే రైతులకు వరంగా మారింది. సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉండడంతో స్థానిక రైతులు అధికంగా వరి సాగుపై దృష్టిపెట్టారు. కోనాపూర్ పరిధిలో ప్రస్తుత



యాసంగిలో 200 ఎకరాలకు పైగా వరి సాగవుతున్నది.

బోరు బావుల కింద సాగవుతున్న పంటలకూ ప్రాజెక్టు కారణంగా సాగునీరు అందుబాటులోకి వచ్చింది. రాళ్లవాగు ప్రాజెక్టు సమీపంలోని నిజామాబాద్-జగిత్యాల సరిహద్దు ప్రాంతాల్లో దట్టమైన అడవులు ఉన్నాయి. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వన్యప్రాణులకు నెలవు.

.జింకలు, దుప్పులు, నెమళ్లు, అడవి పందులు తదితర వన్య ప్రాణుల సంచారం అధికంగా ఉంటుంది. చిరుతలు కనిపించిన సందర్భాలూ ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు ఎండకాలంలో తాగునీరులేక వన్యప్రాణులు దప్పిక తీర్చుకునేందుకు గ్రామ శివారు, రోడ్లపైకి వచ్చేవి. ఈ క్రమంలో వేటగాళ్ల ఉచ్చులకు చిక్కి మృత్యువాత పడేవి. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత చాలా దూరం వరకు బ్యాక్ వాటర్ అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి వన్యప్రాణులు అడవులను విడిచి బయటికి రావడంలేదు. వన్య ప్రాణుల వేట కూడా తగ్గుముఖం పట్టింది.


# ఊరికో సంఘం.. లక్ష్యం ఆమడ దూరం?

ధన్వాడ: ఊరికో మత్స్య కార్మికుల సహకార సంఘం ఏర్పాటు లక్ష్యం జిల్లాలో దూరం తగ్గడం లేదు. సంఘం ఉంటేనే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని, కార్మికులుగా గుర్తింపు పొందేందుకు తర్ఫీదు ఇస్తామని చెబుతూ మత్స్యశాఖాధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న కార్మికులు మాత్రం ముందుకు రావడం లేదు. దీంతో ఆశించిన లక్ష్యం ఆమడ దూరంలోనే నిలిచింది. గతంలో అయితే..: గతంలో అయితే మత్స్య కార్మికులు ఉన్న పెద్ద పెద్ద గ్రామాల్లోనే సంఘాలు ఉండేవి. మిగతా చోట్ల కుంటలు, గుర్తింపు పొందని చెరువులన్నీ గ్రామ పంచాయతీ పాలకుల ఆధిపత్యంలో ఉండేవి. వీటిలో చేపలు వదలాలన్న, పట్టుకోవాలన్న గ్రామ పంచాయతీ పాలకుల అనుమతి తప్పనిసరిగా ఉండేది. దీని వల్ల మత్స్య కార్మికులకు ఉపయోగం లేదన్న ఉద్దేశంతో ప్రభుత్వం విధి విధానాలను మార్చి గ్రామ పంచాయతీల ఆధిపత్యాన్ని తగ్గించింది. మత్స్య కార్మికులకు అప్పగింత : జిల్లాలో జియో ట్యాగింగ్ అయిన కుంటలు చెరువులు మొత్తం 977 ఉన్నాయి. వీటన్నింటిలో మత్స్య సంపదను పెంచి కార్మికులు ఉపాధి పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి ఊరికో మత్స్య సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనిక నుగుణంగా చర్యలు చేపట్టాల్సిందిగా మత్స్యశాఖాధికారులనుఆదేశించింది. సంఘం ఏర్పాటు కావాలంటే ముందు సభ్యులుగా అర్హత సాధించాలి. చేపలు పట్టడంలోని మెళకువలు నేర్చు కోవాలి. ఈత రావాలి. వీటన్నింటిపై శిక్షణ ఇచ్చేందుకు మత్స్యశాఖ నలుగురు శిక్షకులను సిద్ధం చేసింది. జిల్లాలోని ప్రతి గ్రామంలో కార్మికులు ఉన్న సంఘాలఏర్పాటు ముందుకు రావడం లేదు. మత్స్య కార్మికుడిగా అర్హత



సాధించి సభ్యులుగా నమోదై సంఘాలను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వ పరంగా కార్మికులకు అందే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని చెబు తున్న ముందుకు రావడం లేదు. జిల్లాలో మొత్తం 280 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ లెక్కన 280 మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి. అయితే ఇప్పటివరకు 120 సంఘాలే ఉన్నాయి. వీటిలో తొమ్మిది మాత్రమే మహిళాసంఘాలు కలవు. పరిమితి లేకుండా మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉన్న ఉపయోగించు కోవడం లేదు. ప్రస్తుతం 50 శాతంలోపే సంఘాలు ఉండటంతో అత్యధిక గ్రామాల్లోని మత్స్య కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారు. అన్ని గ్రామాల్లోని కార్మికులు మత్స్యశాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులు కావాలంటే ఇకనైన గ్రామ గ్రామాన మత్స్య సహకార సంఘాల్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈవిషయంలో అధికా రులే కాకుండా మత్స్య సహకార సంఘాల నాయకులు బాధ్యతగా భావించి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# ఇక అందరికి బయోమెట్రిక్...




హైదరాబాద్,:ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇక క్రమశిక్షణ పద్ధతులు అమలుచేయనున్నారా? సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారా? అవును నిజమే రాష్ట్రవ్యాప్తంగా ఇకపై అన్ని గవర్నమెంట్ ఆఫీసుల్లో బయోమెట్రిక్ హాజరును అమలుచేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని సమాచారం. సచివాలయం సిబ్బంది ప్రతిరోజూ కార్యాలయం లోపలకి, బయటకు వెళ్లేటప్పుడు బయోమెట్రిక్ పంచ్ తప్పనిసరిగా చేయాలనే యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలలో చర్చ జరుగుతోంది. అయితే ఈ పంచింగ్ సిస్టమ్ సీఎం కూ వర్తిస్తుందని సీఎం టూ అటెండర్ వరకూ తప్పనిసరిగా బయోమెట్రిక్ థంబ్ నైల్ ఉండబోతోందని సమాచారం.ఉద్యోగుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం పెంచేందుకు బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేయాలని సీఎం యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ ఉద్యోగులపై వచ్చిన విమర్శలను సీఎం సీరియస్గా తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ముందుగా సచివాలయంలో బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని సీఎస్ శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రతి ఒక్కరికీ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని యోచిస్తున్నామన్నారు.ఫలితంగా మంత్రులు, ఐఏఎస్లు, సచివాలయ ఉద్యోగులకు కూడా పంచ్లు చేయాల్సి ఉంటుందని సీఎం తన సన్నిహితులతో అన్నట్లు సమాచారం. సీఎం, సీఎస్, మంత్రులందరూ బయోమెట్రిక్ హాజరును పాటిస్తున్నందున కిందిస్థాయి ఉద్యోగుల విమర్శలకు ఆస్కారం ఉండదని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేయాలని సీఎం కోరుతున్న సంగతి తెలిసిందే. కార్యాలయానికి వచ్చినప్పుడు, ఇంటికి వెళ్లేటప్పుడు కూడా పంచ్లు వేస్తే ప్రభుత్వ ఉద్యోగులపై

## అల్లిపురం గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం



మఠంపల్లి, ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల అల్లిపురం గ్రామంలో ఇటీవల జరుగుతున్న క్రిస్టియన్స్, హిందువులు మధ్య కొన్ని రోజులుగా తరచు గొడవలు జరుగుతున్న విషయం తెలుసుకున్న హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గజ్జె చరమందరాజు, మఠంపల్లి ఎస్సై బాబు , మండల ఎంపీడీఓ, గ్రామపంచాయతి కార్యదర్శిలు కలిసి గ్రామ పెద్దలను సమావేశపరిచి వారి ఇరువురి మధ్య జరుగుతున్న ఆర్చి సమస్య గురుంచి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు, కలుగకుండ వారి సమస్యను పరిష్కరించడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయక



పినపాక, ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక)మండలంలోని ఏడూళ్ళ బయ్యారం బయ్యారం గ్రామంలోని వికాస్ విద్యానికేతన్ 1999 – 2000 పదో తరగతి విద్యార్థులు మంగళవారం ఆత్మీయ కలయిక కార్యక్రమం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యాబోధనలు నేర్పిన పి రామ్మూర్తి, ఆదినారాయణ, ప్రీతం, ఊటుకూరు వెంకటరమణ, ఊటుకూరు రాధా, మోదంపూరు నారాయణ, రాంబాబు, తిరుపతి రెడ్డి,గురువులను ఆహ్వానించి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... చదువుకునే రోజులే చాలా బాగున్నాయని ఆటపాటలతో కల్మషం లేని మనస్తత్వాలతో స్నేహ బంధాల మధ్య జీవితం సాగిపోయేదని అన్నారు. ఆ రోజుల్లో సెల్ ఫోన్లు వాడకం లేవని చదువు ఆటపాటలు తప్ప ఇంకో ప్రపంచం లేదని అన్నారు. గురువులు చెప్పే బోధనలు వింటూ, విద్యాబుద్ధులను సమాజంలో ఎలా నడుచుకోవాలో తెలిపే వారని ఆనాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ఉడుముల రవీందర్ రెడ్డి, రవి ప్రసాద్ రెడ్డి, గంద్రతి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కబరస్థాన్ లో బయటపడ్డ పురాతన శాసన వస్తువులు



కోదాడ : ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)కోదాడ పట్టణంలో గల పాత కబరస్థాన్ లో పురాతన శాసన వస్తువులు బయటపడ్డాయి. ఆ వస్తువులను స్థానికులు రెవెన్యూ పోలీస్ అధికారులకు సమాచారం అందించడంతో వాటిని స్వాధీన చేసుకుని ఈ సందర్భంగా మంగళవారం కోదాడ డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆర్డిఓ, తహసిల్దార్ ల సమక్షంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కబరస్తాన్ లో మృతి చెందిన వ్యక్తిని ఖననం చేసేందుకు గుంటను తవ్వుతున్న క్రమంలో పురాతనమైన శాసన రాగి వస్తువులు బయటపడ్డాయి. అట్టి వాటిని పురాతన శాఖకు అందించనున్నట్లు తెలిపారు. బయటపడిన శాసనాలు తమిళంలో రాయబడి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, పట్టణ సీఐ శంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన రెవిన్యూ ఇన్స్పెక్టర్

నార్సింగి ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో లోని మంగళవారం రైస్ మిల్లు లను రెవిన్యూ ఇన్స్పెక్టర్ మేఘన గౌడ్ సిబ్బంది తో పాటు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని రైస్ మిల్లుల తనిఖీ నిర్వహించామని అన్నారు. తనిఖీ లో భాగంగా రైస్ మిల్లుల లోని ధాన్యం నిలువ, సి.ఎం.ఆర్ బియ్యం నిల్వలను తనిఖీ చేశామని, రైస్ మిల్లులో ఉన్న స్టాక్ రెజిస్టర్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. రైస్ మిల్లుల తనిఖీ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైస్ మిల్ యాజమాన్యాలు ఉన్నారు.



# అల్లర్లు సృష్టిస్తే ఊరుకునేది లేదు

## ఎంతటి వారైన కేసు నమోదు చేస్తాం జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్- ఘర్షణ వాతావరణం సృష్టించడం సరియైనది కాదు

పటాన్చెరు ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక ) సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో హిందూ ముస్లిం సభ్యులకు శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పటాన్చెరు నియోజకవర్గం సంబంధించిన ఇతర పార్టీల నాయకులు హిందూ ముస్లిం సోదరులు హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశిస్తూ ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిన్నారం మండల కేంద్రంలో జరిగిన సంఘటన అనాలోచిత నిర్ణయంతో జరిగిందన్నారు. జరిగిన సంఘటనపై యువత ఆలోచించకుండా మత ఘర్షణలో పాల్గొంటే వివిధ రకాల సెక్షన్లతో కేసులు నమోదై ఉద్యోగ అవకాశాలు కోల్పోతాయి వీసా పాస్ స్పోర్ట్ తదితర విషయాల్లో యువత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రెండు వర్గాలు పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. అంతకుముందు మాట్లాడిన హిందూ ముస్లిం నాయకులు ప్రాంతం ప్రశాంత వాతరంలో ఏలాంటి సంఘటనలు జరగకుండా హిందూ ముస్లింలు కలిసి మెలిసి జీవనం సాగిస్తున్నారని ఒకరి పండుగలో మరొకరు పాల్గొంటూ అన్నదమ్ములవలే కలిసిమెలిసి ఉంటున్నామని జరిగిన సంఘటన దురదృష్టకరమని ఇకముందు జరగకుండా చూసుకుంటామని పేర్కొన్నారు అలాగే సంఘటనలో పాల్గొన్న వారిపై



కేసులు నమోదు చేయడం అరెస్టు చేయడం జరిగిందని ఇకముందు అరెస్టులు కొనసాగకుండా చూడాలని ఎస్పీ ని కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ వినాయక రెడ్డి, సిఐ నరేష్, బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి, స్థానిక సీఐ నైముద్దీన్ ఎస్సై నాగలక్ష్మి, ఎస్సై విజయ్ కృష్ణ , హిందూ ముస్లిం నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## పోతంగల్ లో భూభారతి పై అవగాహన సదస్సు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29. పొతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సు ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హాజరై భూభారతి చట్టాలపై ప్రజలకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... భూమి హక్కుల భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం రైతులకు మేలు జరుగుతుందన్నారు. ప్రజా పాలనలో చరిత్రత్మక మార్పు జరుగుతుందని రైతులకు తెలియజేశారు. భూభారతి కొత్త (ఆర్.ఓ.ఆర్) నిరంతరంగా సేవలు అందించటం జరుగుతుందన్నారు. భూమి హక్కుల రికార్డులను తెలుపుతుందన్నారు. ధరణి స్థానంలో కొత్త హక్కుల రికార్డు భూభారతి అని రైతులకు తెలిపారు. హక్కుల రికార్డుల తప్పుల సవరణకు అవకాశం కల్పిస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బహినామ దరఖాస్తులను పరిష్కారం కల్పిస్తుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తహసిల్దార్ గంగాధర్ ఇంచార్జ్ ఎంపీడీవో చందర్ వ్యవసాయ అధికారులు నిషిత రాజు ఏఈవోలు ఏపిఎం బస్వంతరావు వివిధ శాఖల అధికారులు కొత్తపల్లి సహకార సంఘ అధ్యక్షులు వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి శాంతిస్వర్ పటేల్ మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ మాజీ ఎంపీపీ గంధపు పవన్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు

### -మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి

పినపాక:ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక)వరంగల్ లో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పినపాక నుండి హాజరైన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకి ధన్యవాదాలు తెలియజేస్తూ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం ఈ బయ్యారం అడ్డరోడ్డులోని బిఆర్ఎస్ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడాతూ...పినపాక మండలం నుండి బిఆర్ఎస్ పాతికేల్ల పండుగకు 76 కార్లు 9 టాటా మ్యాజిక్లలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్ళి రజతోత్సవ గ్రాండ్ సక్సెస్ లో పాలుపంచుకున్నారని అన్నారు. ఈ సభతో కాంగ్రెస్ నాయకుల వెన్నుల లో వణుకు పుడుతుందని అన్నారు సభను ఫెయిల్యూర్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన రాష్ట్రం నలుమూలల నుండి చీమలదండులా బిఆర్ఎస్ శ్రేణులు సభకు తరలి వచ్చి విజయవంతం చేశారని అన్నారు .రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ను చూసి కాంగ్రెస్



నాయకులు ఏం మాట్లాడాలో అర్థం కాక తలలు పట్టుకుని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ పిఎసిఎస్ చైర్మన్ వర్మ సీనియర్ నాయకులు భవాని శంకర్, భద్రయ్య, వాసు బాబు , బత్తుల వెంకటేశ్వర రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి, సత్తిబాబు మహేష్ సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## సీసిఎస్ పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక )ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి గారు వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఆంధ్రా–ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా,విక్రయించినా,కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది రవి,విజయ్,రామకృష్ణ,భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ఎస్.అశోక్ కుమార్ అభినందన సభలో రెవిన్యూ ఉన్నతాధికారులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక: కంటోన్మెంట్ నియోజకవర్గం హైదరాబాదు రెవెన్యూ పరిధిలోనితిరుమలగిరి తాసిల్దార్ ఎస్.అశోక్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు అభినందన సభతిరుమలగిరి పల్లవి స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలు గా ప్రత్యేక రెవెన్యూ కలెక్టర్ అపర్ణ, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) వెంకట చారి, హెచ్ఎండిఏ ఓఎస్డి మనోహర్, సికింద్రాబాద్ ఆర్డీవో పి.సాయిరాం, హైదరాబాద్ ఆర్టీవో రామకృష్ణ,మారేడ్ పల్లి తాసిల్దార్ భూమయ్య, సికింద్రాబాద్ తాసిల్దార్ పాండునాయక్, హిమత్ నగర్ తాసిల్దార్, మాజీ తాసిల్దార్ శ్రీనివాసరావు,జ్యోతి,హాజరైన తాసిల్దార్ ఎస్ ఉమా అశోక్ కుమార్ దంపతులను శాలువా, గజ పూలమాలుతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్.అశోక్ కుమార్ తన పదవీ కాలంలో నీతి, నిజాయితీ తో పనిచేశారని,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నారని



పలువురు అభినందించారు. 31 సంవత్సరాల రెండో నెల ఉద్యోగబాధ్యతలు నిర్వహించిన ఎస్ అశోక్ కుమార్ పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆరోగ్యంగా, కుటుంబంతో సంతోషంగా గడపాలని పలువురు ఉన్నతాధికారులు ఉద్యోగులు సూచించారు.. ఈ కార్యక్రమంలోపలు మండలాల తాసిల్దారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఎల్లాపురం గ్రామంను పరిశీలించిన తాసిల్దార్



పినపాక,, ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక)ఎల్లాపురం గ్రామ పరిధిలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ గ్రామంలో పర్యటించారు. తెల్లాపురం గ్రామంలో పెద్ద వాగు సమస్యతో తీవ ఇబ్బందులు పడుతున్నామని వరదలు వచ్చినప్పుడు సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని తమ సమస్యలను తాసిల్దార్ దృష్టికి ప్రజలు తీసుకుని వెళ్లారు. మెట్ట ప్రాంతాల్లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని కోరారు. గ్రామంలో గల మరికొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. గ్రామంలో ఉన్న సమస్యలను నివేదిక రూపంలో కలెక్టర్ కు తెలియజేస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన జిల్లా యువజన క్రీడల అధికారి మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి



నార్సింగి ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకన్ని లబ్ధిదారుల సర్వే మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తొలి దశలో భాగంగా భూమి ఉండి ఇల్లు లేని వారికి,యువ వితంతువులు, గుడిసెలో నివసించే వారు, టార్పోలిన్, సిమెంట్ రేకుల పైకప్పు గల వారికి ప్రాధాన్యమిస్తూ మండల వ్యాప్తంగా 222 మంది లబ్ధిదారులను ఎంపిక చేసింది. మండల కేంద్రం తో సహా దుబ్బాక నియోజకవర్గ గ్రామాలలో 145 ఇండ్లు మంజూరు కాగా, మెదక్ నియోజకవర్గానికి చెందిన 4 గ్రామాలకు 77 ఇండ్లను తొలి దశలో మంజూరు జరిగాయి. మెదక్ నియోజకవర్గ గ్రామాలలో ఎంపీఓ షేక్ సయీద్ సర్వే నిర్వహిస్తుండగా, దుబ్బాక నియోజకవర్గ గ్రామాలలో ఎంపిడిఓ ఆనంద్ సర్వే చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రం లో ఎంపిడిఓ ఆనంద్ నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల క్షేత్ర స్థాయి సర్వేను జిల్లా యువజన క్రీడల అధికారి, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి లబ్ధిదారుల సర్వే ను పూర్తి పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించాలని, సర్వే వివరాలను పై అధికారులకు పంపాలని సూచించారు

## నిరంతర సాధనే విద్యార్థుల విజయానికి తొలిమెట్టు.:సీఐ,సురేష్ బాబు





కోరుట్ల (తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 30: స్థానిక రామక్రిష్ణ డిగ్రీ, పిజి కళాశాల లో మొదటి మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు " విగమ 2025" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోరుట్ల సీఐ బి సురేష్ బాబు, మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ గా ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని నిరంతర సాధన ద్వారా విజయం సాధించవచ్చని విద్యార్థులకు నిర్దేశనం చేశారు .కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందికి నగదు పురస్కారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-29గంజాయి ముఠా గుట్టు రట్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కి ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు. దీంతోపాటు సిబ్బందికి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ రాష్ట్ర డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి చేతుల మీదుగా 15వేల రూపాయల నగదు అందజేశారు. జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో జిల్లాలో ఇటీవల కాలంలో గంజాయి స్థావరాలపై వరుస దాడులు నిర్వహిస్తూ 30.250 కిలోల గంజాయితో సహా పది లక్షల సొత్తు పట్టుకోవడంతో రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి చేతుల మీదుగా సీఐ స్వప్నకు 5000/- రూపాయలు సిబ్బందికి 10,000/- రూపాయలు నగదు పురస్కారాన్ని అందించారు. గత ఫిబ్రవరి నెలలో కూడ గంజాయి స్థావరాలపై దాడి చేసి 91 కిలోల స్వాధీనం చేసుకున్నందుకు రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సీఐ స్వప్న బృందాన్ని ప్రత్యేకంగా అభినందించి 30 వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడిషనల్ కమిషనర్ ఖురేషి, జిల్లా డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాత్రిపూట వేళలో వాహనదారులు జాగ్రత్తలు పాటించండి

### బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్



కల్లూరు ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) : మండలంలో వాహనదారులు రాత్రి వేళలో జాగ్రత్తలు పాటించాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్ తెలిపారు.మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాత్రిపూట సమయంలో రహదారుల పైన పశువులు నిద్రిస్తూ ఉంటాయని ప్రతి ఒక్క వాహనదారులు అతివేగంగా వస్తూ నిద్రిస్తున్న పశువులను ఢీకొట్టడంతో వారు అక్కడికక్కడే తీవ్రమైన ప్రమాదాలకు గురవుతూ నిండు ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి ఘటనలు ఇప్పటికీ ఎన్నో చూసానని ఆయన మనోవేదనకు గురయ్యారు రోడ్డు ప్రమాదంలో వారు మృతి చెందటం పట్ల మరణించిన కుటుంబాలలో విషాదం తప్ప మరి ఏమి మిగలదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా రాత్రిపూట వేలలో వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ సురక్షితంగా వారి గృహాలు చేరుకొని వారి వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని యువ నాయకులు పోట్రు ప్రవీణ్ తెలిపారు.

## షేక్ సనాను శాలువాతో సత్కరించిన డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు, ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకుడు షేక్ యూసూబ్ కుమార్తె షేక్ సనాకు ఇటీవల విడుదలైనటువంటి ఇంటర్మీడియట్ బైపీసీ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 1000 / 991 మార్కులు రావడంతో మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ షేక్ సనాను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.

## వెంటనే ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

కల్లూరు, ఏప్రిల్ 29 (తెలంగాణ ప్రభ) కల్లూరు మండలం కొర్లగూడెంలో నెల రోజులవుతున్న దాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఐకెపి సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. రైతులకు ఉపయోగపడని ఐకెపి సెంటర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు.



# మేము ఇందిరమ్మ ఇళ్లకు అర్హులం కాదా..

### - మమ్మల్ని చూస్తే ఈ కాంగ్రెస్ నాయకులకు జాలి లేదా..- జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం పైకి ఎక్కి నిరసన.. ఒక వికలాంగుడి ఆవేదన..

హుజురాబాద్ ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)పేద ప్రజలకు,వికలాంగులకు మొండి చేసి చూపుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇండ్లు ఇస్తున్నారని, దానికి ప్రభుత్వ అధికారులు మద్దతు తెలపడం సిగ్గుచేటని, ఒక వికలాంగుడు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేయడం జమ్మికుంట ప్రజల నీ ఆందోళన కు గురిచేసింది. ఆ వికలాంగుడు ఆవేదన మాటల్లో చెబుతూ.. ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట తప్పింది అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆబాది జమ్మికుంటలో మొత్తం కాంగ్రెస్ నాయకులకి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, భూస్వాములకే కేటాయించారని, నాలాంటి వికలాంగుడి కి ఇందిరమ్మ పథకం మేము అనర్హులమా అని అన్నారు. ఒక ఆసరా పిచ్చేను తప్ప గవర్నమెంట్ పథకాలు ఏ ఒక్కటి కూడా మాకు రాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 887 సర్వే నెంబర్లో, టిఆర్ఎస్ ప్రభుత్వం మా వికలాంగులకు ఫ్లాట్లు కేటాయిస్తామని, చెప్పిన తర్వాత, అవి కూడా అప్పటి ప్రభుత్వం టిఆర్ఎస్ పెద్ద లీడర్లు ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. అప్పుడేమో టిఆర్ఎస్ గవర్నమెంట్ మమ్మల్ని మోసం చేసింది అని ఇప్పుడేమో కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా మోసం చేస్తున్నదని బాధతో




వ్యక్తం చేశారు. మా వికలాంగుల కోసం ఒక్క నాయకుడు కూడా స్పందించక పోవడం చాలా బాధాకరం అని దుఃఖం తో మాట్లాడారు. మాకు న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేసి, మేమే న్యాయం కోసం పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు.

## శివసేన రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ గా

# డాక్టర్ గౌటే గణేష్ నియామకం

### - నా ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు-పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గౌత గణేష్ ను శివసేన రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎన్నిక కావడం జరిగింది మంగళవారం రోజున కాచిగూడ లోని శివసేన పార్టి కార్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ బాతరాజు పాల్గొన్నారు అనంతరం నూతన రాష్ట్ర కోర్ కమిటీని ప్రకటించారు కమిటీ సభ్యులుగా డాక్టర్ గౌట్ గణేష్ తోపాటు అవినీష్ జైస్వాల్ ఆంధ్ర సుదర్శన్ కేశవ్ గుప్తా పూస శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగింది అనంతరం అధ్యక్షులు బాతరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు పనిచేయాలని పిలుపునిచ్చారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి దిశ నిర్దేశం చేశారు రాష్ట్ర కార్యవర్గ మెంబర్ గా డాక్టర్ గౌటే గణేష్ ఎన్నిక కావడం పట్ల తన స్వగ్రామం కొత్తపల్లిలో సంబరాలు చేసుకున్నారు తమ గ్రామ నివాసి ఎన్నో ఒడిదుడుకులని తట్టుకొని ఈరోజు ఉన్నత స్థాయిలో ఉండడం



పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు అనంతరం డాక్టర్ గౌటే గణేష్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇచ్చిన ఇంత పెద్ద బాధ్యత పెట్టినందుకు తూచా తప్పకుండా నిర్వహిస్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలుపుచున్నాను అన్నారు రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు

# అసంక్రమిత వ్యాధులపై ఒక్కరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాలరావు



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రహదారులు మరియు భవనముల శాఖ అతిథి గృహ సమావేశ మందిరంలో , జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆర్ బి ఎస్ కే వైద్యులు, సూపర్వైజర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలకు అసంక్రమిక వ్యాధులపై ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ప్రతి జిల్లా కేంద్రంలో జిల్లా క్యాన్సర్ కేర్ సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసిందని ఈ క్యాన్సర్ కేర్ సెంటర్ ద్వారా క్యాన్సర్ బాధితులకు కీమోతెరపి రేడియో తెలిపి మొదలగు పరీక్షలు చికిత్సలు ములుగు జిల్లా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అసంక్రముక వ్యాధులైన మధుమేహం గుండె జబ్బులు పక్షవాతాము క్యాన్సర్ మరియు కిడ్నీ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులు తొందరగా లక్షణాలు చూపించకుండా , 65 శాతం ఇటువంటి అసంక్రమిక వ్యాధుల వలన మరణాల ఃసంభవించుచున్నవి తెలియజేశారు. కావున ఇటువంటి దీర్ఘకాలిక అసంక్రమిక వ్యాధులు ఉన్నవారిని ముందుగానే గుర్తించడం కొరకు రాష్ట్రప్రభుత్వం 01-05- 2025నుండి 30- 03- 2026 వరకు 4వ విడత, స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క వైద్యాధికారి క్షేత్రస్థాయిలో ఈ స్క్రీనింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాలు చేయాలని, ప్రజాప్రతినిధులు నాయకులు అంగన్వాడీ టీచర్లు ఉపాధ్యాయులు మరియు పంచాయతీ సెక్రెటరీ లు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకునే విధంగా చూడాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోనీ ఆశాలు మరియు ఏఎన్ఎం ల ద్వారా ఇంటింటికి వెళ్లి స్క్రీనింగ్ చేసి తమ లక్ష్యాలను 100 శాతం సాధించాలని ఆదేశించినారు. అటు తరువాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద సమీక్ష సమావేశాన్ని నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించాలని అలసత్వం వహించిన సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశీలకుడు డాక్టర్ సత్యేంద్రనాథ్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ డెమో సంపత్ ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటరెడ్డి , మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు డిపిహెచ్ఎన్ శకుంతల అరుణ కుమారి ఎన్ సి డి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ్ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బీఎస్కే వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్ సూపర్వైజర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుమల్ల శ్రీనివాస్ ని వెంటనే సస్పెండ్ చేయాలి

### -యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29: సోమవారం రోజున కాంగ్రెస్ జిల్లా సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పార్టీ నాయకుల పై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే సస్పెండ్ చేయాలి అని జిల్లా ఆర్టీఏ మెంబెర్ పడాల రాహుల్ డిమాండ్ చేశారు కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో గతంలో కూడా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ , జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా నాయకుల అనుచితంగా వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు , పార్టీ భవిష్యత్ లేదు అని కార్యకర్తలను అధైర్య పడేలా చేస్తున్నారని,పార్టీ కి వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేసి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకి అండగా ఉండాలి అని అన్నారు. పార్టీ లో సమస్యలు ఉంటే నాలుగు గోడల మధ్యలోనే చర్చించాలి కానీ, కాదని బహిరంగాగ మీడియా ముందు పార్టీకి నష్టం కల్గజేశాల ఎవరైనా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవు అని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హెచ్చరించిన సంగతిని పడాల రాహుల్ గుర్తు చేసారు. పార్టీ కోసం సంవత్సరాలు గా పనిచేసిన పార్టీ లో ఉంటూ కాంగ్రెస్ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు పార్టీ ఇస్తుంది అని తెలియజేశారు , గతంలో ఇటీవల జరిగిన మీటింగ్ లో పురుమల్ల శ్రీనివాస్ జిల్లా నాయకులను విమర్శిస్తూ వాక్యాలు చేశారు అసలు ఉమ్మడి జిల్లా నుండి మంత్రులు గా ఉన్న శ్రీధర్ బాబు నా, లేక పొన్నం ప్రభాకర్ నా లేక ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ నా , ఎవరు పై ని అక్కసు అని ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ కాంగ్రెస్ నాయకుల మీద ఆరోపణలు చేయడం



సహించబోము అని హెచ్చరించారు, దీని వల్ల పార్టీ లో ఉన్న కార్యకర్తలలో ఆందోళనలో పడే ప్రమాదం ఉంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పని చేసిన ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడవద్దని కోరారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు ఎన్నికలకు రెండు నెలల ముందు పార్టీ లో చేరి టికెట్ రాగానే ప్రత్యర్థి అయిన గంగుల కమలాకర్ తో కుమ్మకు అయి అసెంబ్లి ఎన్నికలో అస్త్ర సన్యాసం చేసి పార్టీనీ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు ఇలాంటి అబద్ధపు ప్రచారం లు చేస్తూ నాయకుల పై బురద జల్లడం చేస్తున్న పురుమల్ల శ్రీనివాస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గారు, రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారిని కలిసి త్వరలోనే కోరుతామన్నారు..

## హైవే పెట్రోలింగ్ వాహనాన్ని ప్రారంభించిన ఈ రోజు ఏటూరునాగారం సిసిఎఫ్ ప్రభాకర్



ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్ నందు సిసిఎఫ్ డాక్టర్ బి.ప్రభాకర్ హైవే పెట్రోలింగ్ వాహనం వజ్ర ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ ,ఎఫ్ డి ఓ రమేష్ ఎస్ ఎఫ్ ఎస్ ,ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ రెహమాన్ మరియు ఏటూరు నాగారం దక్షిణం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీసీఫ్ మాట్లాడుతూ ఈ వాహనం నేషనల్ హై వే వెంట గస్తీ తిరుగుతూ అటవీ పరిరక్షణ కొరకు పాటు పడుతూ అటవీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలనిర్మూలించడంలో తోడ్పాటును అందిస్తుందని ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చిన్న నేరాలకు అప్పటికప్పుడు 25000/- వరకు జరిమానా విధిస్తూ, పెద్ద నేరాలకు, కేసు నమోదు చేసినట్లు అయితే, 14 సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29: ఏలాంటి ఆంక్షలు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హాజరైయ్యారు. భూభారతి చట్టాలపై ప్రజలకు రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన కోటగిరి మండలనికి చెందిన రైతులు వరి ధాన్యం కొనుగోలు లో ఎకరానికి 80 బస్తాలు మాత్రమే తీసుకోవడం సరికాదని ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిగా వరి ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని చైతన్ నగర్ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు గతంలో వ్యవసాయ భూములు లేని రైతులను గుర్తించి ప్రతి ఒక్కరికి 17 గుంటల భూమిని అందజేశారనీ రైతు బంధు, రైతు భీమా, భూమి పై రుణాలు వంటివి ప్రభుత్వ పథకాలునోచుకోలేక పోతున్నమని పట్టాలు అందజేయాలని కోరారు.సమస్య పరిష్కరించెల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఎమ్మార్వో గంగాధర్, ఇన్చార్జ్ ఎంపీడీవో చందర్, అగ్రికల్చర్ ఆఫీసర్లు నిషిత, రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలిబాల్ వేసవి ఉచిత శిక్షణ శిబిరం ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి. కోచ్ సతీష్



వెల్గటూర్ ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ రూపొందించిన కార్యాచరణలో భాగంగా రాష్ట్ర యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో మే 1వ తేది నుండి మే 31వ తేదీ వరకు ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు వాలీబాల్ కోచ్ కాంపెల్లి సతీష్ తెలిపారు.గ్రామీణ ప్రాంతంలోని క్రీడా నైపుణ్యాన్ని పదును పెట్టడానికి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారు.ఈ అవకాశాన్ని 14సంవత్సరాలలోపు బాలబాలికలు వినియోగించుకోవాలన్నారు.వివరాల కోసం కోచ్ సతీష్ 9059501017 నెంబర్ ను సంప్రదించవలసిందిగా తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

తెలంగాణ పత్రిక వలిగొండ ఏప్రిల్ 29. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ రెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వల్లందాస్ రామకృష్ణ కి 12 వేల రూపాయలు వలిగొండ పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంభం నారాయణరెడ్డి,వెంకట పాపిరెడ్డి, బత్తిని లింగయ్య, సత్యనారాయణ,ఎమ్మె మల్లేశం, జుకంటి నరసింహ, మైసోళ్ళ లక్ష్మీ నర్సింహా, కాసుల వెంకన్న, కొండూరు అంజయ్య, భాస్కర్,సాయి యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో..

# అక్రమ నిర్మాణాల జోరు

### -మున్సిపల్ ఆదాయానికి భారీ గండి...







తుర్కయాంజల్ మున్సిపాలిటీ ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక):-అక్రమ కట్టడాలకు తుర్కయంజాల్ ప్రాంతం అడ్డాగా మారింది.ఎటువంటి అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలకు తోడుగా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు.సంబంధిత తుర్కయంజాల్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులకు మామూళ్లు అందిస్తే చాలు అటువైపు కన్నెత్తి కూడా చూడరు.ఒకవేళ మామూళ్లు ఇవ్వకుంటే మాత్రం కన్నెర్ర చేస్తారు.వారికి రావాల్సిన మామూళ్లు అందిస్తే శాంతిస్తారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ,మన్నెగూడ సాగర్ హైవే పై చేపట్టిన భారీ వాణిజ్య షెడ్ల నిర్మాణాలు విమర్శలకు తావునిస్తున్నాయి.అయితే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు,అక్రమ నిర్మాణాల పై కమిషనర్,తదితరులు ఏమీ చేస్తున్నారు? అంటే ఎక్కడా సమాధానం లేదు.ఈ విషయాలపై ఉక్కుపాదం మోపాల్సిన తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు అని స్థానికులు వాపోతున్నారు.ఇక అక్రమ నిర్మాణాల జోరు పెరిగిందని..అంతేకాకుండా ఒక్కో నిర్మాణదారుని నుంచి భారీగానే దండుకుంటూ ఆక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్నట్లు విమర్శలున్నాయి.ఈ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని కూల్చివేసి,తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు అక్రమ వాణిజ్య షెడ్ లపై చిత్త శుద్ధి చాటుకోవాల్సి ఉన్నది.అయితే ఏం చేస్తారో చూద్దాం..?

## జిల్లాలో మే 4వ తేదీన నీట్ పరీక్షను

# పకడ్బంధీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): జిల్లాలో మే 4వ తేదీన నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లను ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ లతో కలిసి పరిశీలించి అనంతరం సంబంధిత శాఖల అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 4వ తేదీన జరుగనున్న నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో జరుగనున్న నీట్ పరీక్షకు 287 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఇందుకు గాను జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మే 4వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, నీట్ పరీక్ష విషయాలకు సంబంధించి ఎలాంటి పరిజ్ఞానం లేని ఇన్విజిలేటర్లను నియమించాలని, తదనుగుణంగా ఇన్విజిలేటర్ల జాబితా రూపొందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి అభ్యర్థిని పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మహిళా అభ్యర్థుల పరిశీలన కొరకు మహిళా సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఒక ముఖ్య పర్యవేక్షకుడు, పాలనా విభాగం నుండి ఒక నోడల్ అధికారి, పోలీసుశాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. అధికారులు బస్సులు నడిపించాలని, మున్సిపల్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా పరీక్షా కేంద్రంలోనికి ఎవరినీ పంపించడం జరగదని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో వీల్చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల మరమ్మత్తు పనులను పరిశీలించిన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంగపేట మండలంలో విద్యా సంస్థలో మరమ్మతు పనులు మరియు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ పనులను సంబంధిత ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు.ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర కోమటిపల్లిఅంతర్గత మరియు బాహ్య పెయింటింగ్ చేపట్టడం,సంప్ క్లియరింగ్ - డెస్లడ్జింగ్ ఆపరేటర్,విద్యుదీకరణ సమస్య - షాక్ - డార్మిటరీ విభాగం - సమస్యను వెంటనే పరిష్కరించడ,వెనుకవైపు పాత స్టోర్ రూమ్ మరియు స్టాఫ్ క్వార్టర్స్ మరమ్మతు పనులు చేపట్టాలి.తొండ్యాల్ లక్ష్మీపూర్, వాగొడ్డుగూడెం మరియు రమణక్కపేట గ్రామాల్లో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించి, రమణక్కపేట గ్రామంలోని మరో ప్రతిపాదిత సిసి రోడ్డును మరింతగా పరిశీలించి, పని నాణ్యతను, సిసి రోడ్లకు సైడ్ బర్మ్లను నిర్వహించాలని ఇంజనీర్లను ఆదేశించారు.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాము, ప్రాజెక్ట్ మేనేజర్ ఎం ఎహెచ్ ఎమ్ మహేందర్ మరియు ఇతరులు తనిఖీ సమయంలో వెంట ఉన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్29( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణంలో ఈరోజు రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పటేల్ గారి ఆహ్వానం మేరకు పట్టణం లోని బసవ మంటప్ లో జరిగిన ఉచిత హెల్త్ క్యాంపు రక్త దాన శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావుఈ సంధర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అందరికీ ముందుగా బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు రక్త దానం చేయడం ఒక పుణ్య కార్యం అని బసవ జయంతి పురస్కరించుకొని రాష్ట్రీయ బసవ దళ్ వారు ప్రతి సంవత్సరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు అనంతరం రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారుఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ శేరి సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్ మహిళ నాయకురాలు పద్మజతులసి దాస్ సందీప్ రాజ్ నగేష్ రాష్ట్రీయ బసవ దళ్ తెలంగాణ అధ్యక్షులు శంకర్ పటేల్ రాష్ట్రీయ బసవ దళ్ డాక్టర్ శర్నప్ప వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ డాక్టర్ సచిన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి చట్టం పై

# అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 29 :- సాత్నాల మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం తలమడుగు మండలం ఆయుష్ గార్డెన్ లలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని సాత్నాల, తలమడుగు మండలాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ట్రైనీ కలెక్టర్ సలోని, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిసిసిబి చైర్మన్ భోజారెడ్డి, తహసీల్దార్లు రాజేశ్వరి, రాజ్ మోహన్ లు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా. ఆయా మండల రైతులు భూమి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ కొత్త భూ భారతి చట్టం లో రైతుల సమస్యల పరిష్కారానికి రూపొందించిన చట్టం అని అందరికీ న్యాయం జరిగేలా చట్టం రూపొందించబడిందని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందనవసరం లేదని రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. నూతన చట్టాన్ని ఏప్రిల్ 14వ తేదీ న అమలులోకి వచ్చిందని, దీని ఫలితంగా తెలంగాణ రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. భూ భారతి పోర్టల్ ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులు మీదుగా కొత్త చట్టంతో పాటు భూ భారతి పోర్టల్‌ను కూడా ఆవిష్కరించారని, ఈ నెల 17 వ తేదీ నుంచి 30 వ తేది వరకు అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి , రైతులు ఈ చట్టం లో ఉన్న అంశాలను తెలుసుకొని, సదస్సులో తెలుసుకున్న విషయాలను గ్రామాలలో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ధరణి' స్థానంలో భూ-భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిందని,భూ భారతి పోర్టల్ ద్వారానే క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు. ఈ చట్టం లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయని భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి గతంలో పోర్టల్లో 33 మాడ్యూళ్లు ఉండేవి. అయితే భూ భారతిలో ఈ విధానాన్ని సులభతరం చేశారని, మాడ్యూళ్ల సంఖ్యను 33 నుంచి ఆరు కు కుదించారన్నారు. ఈ నూతన చట్టం ప్రకారం మ్యుటేషన్?కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుందని, వారసత్వ భూముల విషయంలో తప్పులు జరగకుండా చర్యలు, క్షేత్రస్థాయి విచారణ తర్వాతే ప్రక్రియ ముందుకు సాగుతుందని, నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయన్నారు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిసిసిబి చైర్మన్ భోజరెడ్డి లు మాట్లాడుతూ భూ భారతి చట్టం లో భూమి హక్కులు భద్రం, భూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు రైతు మేలు కోసం ప్రజాపాలన లో చారిత్రక మార్పు వచ్చిందని వెల్లడించారు. ఈ చట్టం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు రికార్డులలో తప్పుల సవరణ, , వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ , వారసత్వంగా వచ్చిన భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూములకు మ్యుటేషన్, సాదా బైనామా క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీలు వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డుల, రికార్డుల నకలు పొందడం ఎలా ఈ అంశాల పై చట్టం రుపుదాల్చిందని, ఈ కొత్త చట్టం పై అందరికీ అర్థమయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్న దని తెలిపారు అలాగే ప్రతి గ్రామాల్లో గ్రామ రెవెన్యు సదస్సులు త్వరలో నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ లు , అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# దళితుల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



మంగపేట,ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)మండలంలో బుచ్చంపేట గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి. శిశు సంక్షేమ శాఖ దణసరి అనసూయ సీతక్క చొరవతో జిల్లాలోని అత్యధికముగా 50 లక్షల రూపాయల సిసి రోడ్స్ డ్రైనేజీల నిర్మాణమునకు బుచ్చంపేట గ్రామానికి నిధులు .మంజూరు చేయడం జరిగినది. దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం అని దళిత వాడాల్ని సి సి రోడ్లతో అభివృద్ధి చేస్తునందుకు ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశానుసారంగా మైల జయరాం రెడ్డిల చూచనల మేరకు గ్రామంలో మంగళవారం సి సి రోడ్స్ డ్రైనేజ్ లకు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది. గ్రామానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినందుకు గాను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి నాగయ్య ఆధ్వర్యంలో సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో హ్యూమెన్ రైట్ చైర్మన్ బండ జగన్ మోహన్ రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు మండల పార్టీ కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య పల్లె శోభన్ బాబు తూడి భగవాన్ రెడ్డి హైదయతుల్లా ఎడ్ల నరేష్ బాసరికానీ హరికృష్ణ బోడ జయరాజు బాసరికాని నాగార్జున ఎంపెల్లివీరస్వామి మైపా లాలయ్య ఎల్పి కిరణ్ పగిడిపల్లి రవి బల్లెం మాణిక్యం ఎంపెల్లి మాణిక్యం బొడ్డు అంబేద్కర్ ఎడ్ల శ్రీనివాస్ మామిడి ఎల్లమ్మ పాల్గొన్నారు.

## వంటావార్పుతో పార్ట్ టైం లెక్చరర్ల

# నిరసన-ఉద్యోగ భద్రత కల్పించాలి




కామారెడ్డి, ఏప్రిల్ 29 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఉద్యోగ భద్రత కోరుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైమ్ లెక్చరర్లు మంగళవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా పార్ట్‌టైమ్ లెక్చరర్లు అందరూ కలిసి వంట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అలసత్వం వహించడం వల్లే తాము రోడ్డుపై వంట చేసుకొని తినే పరిస్థితికి కారణమైందని వారు ఆరోపించారు. ఇకనైనా తమ ఆకలి ఆర్తనాధాలను విని వెంటనే తమకు తగిన న్యాయం చేయాలని అన్నారు. జిఓ నెం.21ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి జారీ చేసిన జీవో నెం. 21 లో తమకు వెయిటేజీ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తక్కువ వేతనాలతో, ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా తాము గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇకనైనా తమ సర్వీసులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా మినిమం టైం స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం క్యాంపస్ లోని టీచింగ్, నాన్ టీచింగ్ వారు కలిసి భోజనాలు చేసి పార్ట్ టైం లెక్చరర్లకు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

### జిల్లా కాంగ్రెస్ నాయకులు

### నాగరాజ్ గౌడ్



కామారెడ్డి,ఏప్రిల్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం రైతులకీ చుట్టమని,పేదల పాలిట గొప్ప వరమని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగితే సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే రైతులు సివిల్ కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో సాదా బైనామతో కొనుగోలు చేసి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి భూముల సమస్యలు కూడా తీరనున్నాయన్నారు.భూ భారతి చట్టం రైతుల చుట్టమని,భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టమని ఆయన అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ సంఖ్య కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు.ఏవైనా భూ సమస్యలు ఏర్పడితే కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ ప్రవేశ పెట్టారని ఎమ్మార్వో,ఆర్డీవో,జేసీ,కలెక్టర్ కు అప్పీలు చేసుకొని సమస్య పరిష్కరించుకోవచ్చున్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోనే అందుతాయన్నారు.ఈ నూతన చట్టం పై రైతులకు,ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం ప్రజాపాలనకు నిదర్శనమన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు,ప్రజలకు అన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు జిల్లా రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## తెలంగాణ ప్రజలను మోసం చేసిన

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు

హుజురాబాద్ ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం రోజున జరిగిన భారత రాష్ట్ర సమితి 25 రజకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను మరో మారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు అన్నారు మంగళవారం రోజున జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని బూటకపు హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు సోదరులకు ఏకకాలంలో రుణమాఫీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దళితునికి మూడెకరాల భూమి దళితున్ని ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు వాళ్లకు నెలకు 5000 రూపాయలు అనేక బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాకుండా నేరెళ్లలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక అడ్డుపైన దళిత యువకులను చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ఉపయోగించి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినారు మిర్చి రైతు సోదరులు తమ పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడుగుతే సంకెళ్లు లేచి జైలుకు పంపించిన చరిత్ర తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు మరియు దళిత గిరిజన రైతులు సాగు చేసుకున్నటువంటి ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం వెంచర్లు పెట్టుకొని వారి పొట్ట కొట్టి నాన్న ఇబ్బందులు చరిత్ర వారిది బిఆర్ఎస్ నాయకులదే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేసే పథకాలను ఒక సంవత్సరం కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు 60 వేల ఉద్యోగాలు నియామకం తో పాటు సెల్ఫ్ డెవలప్మెంట్ కోసం రాజీవ్ యువ వికాసం లోన్స్, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం రైతు సోదరులు పండించిన సన్నాఫ్ వడ్లకు క్వింటాలకు 500 బోనస్ షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగ సోదరులు 30 సంవత్సరాలుగా చేస్తున్నటువంటి సుదీర్ఘ పోరాటం న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టులో తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణపై అధ్యయనం చేయడానికి కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్త పర్యటన చేసిన తర్వాత కమిటీ రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ సబ్ కమిటీ ఏర్పాటు చేసి మంత్రులు నలమంద ఉత్తంకుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహ పొన్నం ప్రభాకర్ ధనసరి సీతక్క నేతృత్వంలో రిపోర్టును ప్రభుత్వానికి అందజేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి ఎస్సీలలో ఉన్నటువంటి మాదిగ మాల మరియు ఉప కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు తో పాటు బీసీ కుల గణన ఆధారంగా కమిటీ ఏర్పాటు చేసి కమిటీ ఇచ్చిన ఆధారంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి బీసీ కులాలకు రిజర్వేషన్ ఫలాలను అందజేసిన ఘనత తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దక్కింది వామపక్ష తీవ్రవాద నిర్మూలన విషయంలో ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాముడి సూర్యతేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం... ఆటో డ్రైవర్ శంకర్ కు తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామానికి చెందిన ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న నీరంక శంకర్ (38) తండ్రి ఆశయ్య వెంకటపూర్ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే శంకర్ తన తల్లి మృతి చెందడంతో సంవత్సరికం చేయడానికి అని కూరగాయలు, చికెన్ తీసుకొని వెంకటాపూర్ వైపు వెళుతుండగా వెంకటాపూర్ శివారులో కామారెడ్డి వైపు వెళుతున్న కారు గుద్దడంతో శంకర్ కుడికాలు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు, స్థానికులు 108 కు మరియు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శంకర్ను 108 లో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.



అటుగా వెళుతున్న డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి గమనించి తన వాహనాన్ని నిలిపి శంకర్ ను దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు.

## రైతుల సమస్యలను అధికారుల

# దృష్టికి తీసుకెళ్తా: అనేగాని శ్రీకాంత్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం నాడు కోట వేణు గౌడ్ అధ్యక్షతన రెండవ పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగాని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకు వెళ్తానని వ్యవసాయానికి సంబంధించిన యంత్రాలని రైతులకు సబ్సిడీలపై అందజేసే విధంగా పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేశారు. మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కోట వేణు గౌడ్ మాట్లాడుతూ రైతుల సమస్యలను జిల్లా అధికారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో దవణాకర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

### -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్- కోనరావుపేట మండలం

### నిజామాబాద్ లో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న విప్, కలెక్టర్

కోనరావుపేట, ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక)భూ భారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)హౌచట్టం 2025పై అవగాహన సదస్సును కోనరావుపేట మండలం నిజామాబాద్ లో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం.. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. భూ భారతి చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రుల సమక్షంలో చట్ట ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న కని వాటిని మనం పొందలేక పోయామని పేర్కొన్నారు.గతంలో అసైన్ మెంట్ కమిటి ఉండేదని, ధరణి చట్టం తోహౌ దానిని తొలగించారని వివరించారు. ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొనిందించారని విమర్శించారు. తాత ముత్తాతలు కొన్న భూమిలును ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్ట ఉండటంతో రైతులు చాల ఇబ్బందులు ఎదురుకొన్నారని గుర్తు చేశారు. పేద వారికి ఉ



పయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది తమ ప్రభుత్వమని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,500 సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దశాబ్దాల కల ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు.

## అంతర్గాం మండల ఇన్చార్జి

# తహసిల్దారుగా బి. యాకన్న

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్,,పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కృతజ్ఞతలుతెలిపిన బొంకురి మధు.

గోదావరిఖని:ఏప్రిల్29( తెలంగాణ పత్రిక ప్రతినిధి).మురుమూరు గ్రామంలో గ్రామ సభ సమావేశ అనంతరం, మాజీ ఎంపీపీ శ్రీ ఉరుమెట్ల రాజలింగం గారిని,వారి సతీమణి నీ, అంతర్గాం తహసిల్దార్ టి. రవీందర్ ఎస్సీ మాల కులం పేరుతో, అవమానించారు, ఈ విషయంలో, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ , పెద్దపల్లి,కలెక్టర్ కోయ శ్రీహర్ష కు ఉరుమెట్ల రాజలింగం వారి సతీమణి వ్యక్తిగతంగా, ఫిర్యాదు చేయడం జరిగింది, అదేవిధంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ మామిడిపల్లి బాపయ్య , అంతర్గాం మండల అధ్యక్షులు జిల్లా కో కన్వీనర్ ఇంటి బిల్లి రవీంద్ర కుమార్ , దళిత సంఘాల నాయకులతో కలిసి తహసీల్దారుపై ఫిర్యాదు చేయడం జరిగింది, వారిపై విచారణ జరిపి తక్షణమే అరెస్టు చేయాలని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని కోరడం జరిగింది, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు , రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు , రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ మెయిల్ ద్వారా జరిగిన సంఘటనను ఫిర్యాదు చేయడం జరిగింది, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేసిన ఫిర్యాదు మేరకు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పందించి, అంతర్గాం మండలానికి బి



యాకన్నని ఇన్చార్జి తహసిల్దారుగా నియమించడం పట్ల, ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు, తహసిల్దార్ రవీందర్ లాంటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల అహంకారిని తక్షణమే సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు అయిన తరుణంలో వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కలెక్టర్,జిల్లా పోలీస్ యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం దళిత సంఘాల నాయకులను ఇతర పార్టీల నాయకులను కలుపుకొని చేసిన ఫిర్యాదు విజ్ఞప్తి మేరకు అంతర్గామకు ఇన్చార్జి తహసిల్దారుగా బి యాకన్న ని నియమించడం పట్ల జిల్లా కలెక్టర్ కు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యలకు

# చెక్- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



తుర్కపల్లి ఏప్రిల్ 29 , (తెలంగాణ పత్రిక)భూభారతి చట్టం రైతులకీ చుట్టమని,పేదల పాలిట గొప్ప వరమని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య హాజరయ్యారు.వీరితో పాటు పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , ప్రభుత్వ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూభారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల చుట్టం,భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదారని చెప్పారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ,భూధాన్, అసైన్డ్,దేవాదాయ,భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలాకి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చమని,ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్మదైతే ఎమ్మార్వో,ఆర్డీవో,జేసీ,కలెక్టర్కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చన్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు.ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు.ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు,పేదలు కోర్ట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు.ధరణి అన్నదమ్ములు,కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు.ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీరారెడ్డి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఏసీపి రమేష్ కుమార్ ,తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, నాయకులు ధనావత్ శంకర్ నాయక్, ఏలగల రాజయ్య ,చాడ భాస్కర్ రెడ్డి, బో రెడ్డి హనుమంత రెడ్డి, సోన్నాయిల రఘు, శత్రు నాయక్ ,ధనావత్ భాస్కర్ నాయక్, రాజారాం నాయక్ ,దేవరూపాల ఐలయ్య ,సీఐ కొండలరావు ,ఎస్సై తక్యుద్దీన్, డిప్యూటీ తాసిల్దార్ కల్పన ,ఆర్ఐలు జహంగీర్, రఘు రామారావు ఏవో ఉమాశ్రీ, ఏపిఎం యాదగిరి అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతుల చుట్టం, భూభారతి చట్టం ద్వారా భూమూల సమస్యలు పరిష్కారం

### అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా– సోన్ మండల్ –రిపోర్టర్– ఏప్రిల్ 29 ( తెలంగాణ పత్రిక )ప్రభుత్వ అమలు పరిచిన నూతన భూ భారతి చట్టం (ఆర్ఓఆర్ చట్టం –2025) తో ప్రజల భూ సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సోన్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గతంలో భూ సమస్యలకు కలెక్టర్ కు దరఖాస్తులు చేయడం, లేదా సివిల్ కోర్టులను ఆశ్రయించడం జరిగేదని, ఫలితంగా ఏండ్ల తరబడి భూ సమస్యలకు పరిష్కారం లభించేది కాదు అని తెలిపారు. ప్రభుత్వం ప్రజల భూ సమస్యలను దూరం చేయాలన్న ఉద్దేశ్యంతో ఎందరో అనుభవజ్ఞులైన రెవెన్యూ అధికారులు, భూ చట్టాల నిపుణులు, న్యాయ నిపుణులు రాష్ట్రంలోని ప్రజల భూ సమస్యలను పరిశీలించి, సమగ్ర భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ భూభారతి చట్టాన్ని అనుసరించి భూముల రిజిస్ట్రేషన్ విషయాలలో ప్రజలకు అనుమానాలు ఉంటే తహసిల్దార్ నుంచి ఆర్డిఓ, కలెక్టర్, ట్రిబ్యునల్ స్థాయిలలో అప్పీలు చేసుకునే




వెసులుబాటు ఉందన్నారు. పట్టా పాస్ పుస్తకాలలో భూముల వివరాలు మ్యాపుల రూపంలో పొందుపరచడం, భూ కమతాలకు భూధార్ కార్డులను రూపొందించడంతో భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉంటుంది అని తెలిపారు. మే 01 నుండి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారుల నియామకంతో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి గోవింద్, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఎంపీఓ కలీం, మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, రైతులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ ఆయిల్ ఫామ్ తోట దగ్ధం

### అధికారుల నిర్లక్ష్యం లక్షల్లో ఆస్తి నష్టం

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 29:మిర్యాలగూడ మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన మంచికల పూడి శంకరరావు సుమారు రెండు సంవత్సరాలుగా పెంచు కుంటున్నటువంటి 20 ఎకరాల ఆయిల్ ఫామ్ తోట సోమవారం పక్క చేలు రైతులు పత్తి కట్టెను తగలబెట్టడంతో దాన్నుంచి వచ్చిన నిప్పు రవ్వల వల్ల ఆయిల్ ఫామ్ తోట దగ్ధమై మొక్కలకు సంబంధించిన డ్రిప్ ఇరిగేషన్ సిస్టం డ్రిప్పు పైపులైన్లు చాలా వరకు కాలిపోయాయన్నారు. పదిమందితో కలిసి మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసిన మంటలను అదుపు చేయలేకపోయామని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. మంటలు ఆర్పేందుకు మోటర్లు ఆన్ చేయాలంటే కరెంటు కూడా లేదని కరెంటు వారికి ఫోన్ చేసినప్పటికీ అధికారులు ఎవరు స్పందించకపోవడంతో సుమారుగా రెండు గంటలు అయినప్పటికీ కరెంటు అధికారులు రాలేదని వారి అశ్రద్ధ వల్ల ఎక్కువ నష్టం జరిగిందని ఆవేదన



వ్యక్తం చేశారు.మంగళవారం పతాంజలి కంపెనీ వారు ఫీల్డ్ అసిస్టెంట్ వచ్చి తోటను పరిశీలించడం జరిగిందని సంబంధిత విషయం పై అధికారులకు సమాచారం అందించడం జరిగిందని రైతు తెలిపారు. ఆస్తి నష్టం జరిగిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## అంతర్జాతీయ కవి సమ్మేళనానికి రాధాకృష్ణ చారి ఎంపిక



ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక):తెలుగుభాషకు పట్టాభిషేకం పేరుతో హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభ లో మే 8న నిర్వహించే అంతర్జాతీయ కవి సమ్మేళనంకు.జిల్లాకేంద్రానికి చెందిన ప్రముఖ కవి రచయిత జర్నలిస్ట్ చిలుకూరి.రాధాకృష్ణ చారి.కి తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్ అహ్వానం పంపించారు తెలుగుభాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవంను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు కవి సమ్మేళనంలో కవితగానం చేసేందుకు ఆహ్వానం అందుకున్న రాధాకృష్ణను నవజ్యోతి సాంస్కృతిక సంస్థ స్థాపక అధ్యక్షులు దండనాయకుల సురేష్ కుమార్ .అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు ప్రతినిధులు డి రామారావు సాయిని రాజశేఖర్ ముప్పు శేఖర్ లు అభినందించారు.

## అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచిన పాన్ షాప్ వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 29:నిజామాబాద్ నగరంలోని ఒకటో టౌన్ ఎస్హెచ్వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని మాలపల్లి లో సాఫ్రాన్ పాన్షిప్పు అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచిన యజమాని ఇంతియాజ్ అహ్మద్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా అతడికి ఒకరోజు జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ఎస్హెచ్వో తెలిపారు. ఎవరైనా అర్ధరాత్రి వరకు పాన్షాప్లు, హోటళ్లు తెరిచి ఉంచితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరుబయట ఆటలతోనే ఆరోగ్యం,ఆనందం... సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :ఆరుబయట ఆటలతో ఆరోగ్యంతో పాటు ఆనందం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ అన్నారు.ఆయన మంగళవారం "కాటేపల్లి అండర్ 17 ప్రీమియర్ లీగ్" ఆధ్వర్యంలో పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు,పెద్దలు చాలా మంది మొబైల్ తో నే కాలక్షేపం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుబయట ఆటలకు దాదాపు స్వస్తి పలికారని అన్నారు.ఇది మంచి పరిణామం కాదన్నారు.పిల్లలు పెద్దలు అందరూ కనీసం రోజుకు గంట ఆరుబయట ఆటలు ఆడాలని తెలిపారు.పిల్లలు ఆటలతో పాటు చదువులో రాణించాలని కోరారు.తల్లిదండ్రులపేరును ,గ్రామంపేరును నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గోకన్ గంగాగౌడ్,నాయకులు ఇస్మాయిల్ పటేల్,ఆకుల రాంచందర్ ,అఫ్రోజ్ పటేల్,సీనియర్ మెట్టు సోంపేట రాందాస్,పాత్రికేయులు రమేష్ గౌడ్ ,యువకులు,గ్రామస్థులు, వివిద గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం మిషన్ భగీరథ నీళ్లు కరువు

## గ్రామంలో పెరుగుతున్న నీటి ఎద్దడి

తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ ఏప్రిల్ 29:వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడం వార్తాపత్రికలలో చూడడమే తప్ప గ్రామాలలో అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వం త్రాగునీటి అత్యవసర మరమ్మత్తుల ఉన్నట్లయితే గ్రామపంచాయతీ నిధులతో సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించిన....నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గత రెండు నెలలుగా గ్రామంలో మిషన్ భగీరథ నీటి కోసం అల్లాడుతున్నారు.మిషన్ భగీరథ నీటిపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజలు అనేక విమర్శలు వెలువెత్తుతున్నారు.40 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఎండలు రోజురోజుకు ముదురుతున్నాయి గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడింది. వెంటనే అధికారి స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ పగలడం, పైపులలో వ్యర్థ పదార్థాలు జామైనా అనేది అంతర్గత సమస్యలను వెంటనే పరవేక్షించి పైప్లైన్ మరమ్మతులు చేసి ఇంటింటికి త్రాగునీరు అందేలా చూడాలి ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.




# సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించాం:మంత్రి పొంగులేటి

కామారెడ్డి , ఏప్రిల్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) సామాన్య ప్రజలకు అర్థయ్యే విధంగా భూ భారతి చట్టం తయారు చేయడం జరిగిందని, చట్టం తో పాటు రూల్స్ తయారు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని శేట్పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూ భారతి 2025 చట్టం ప్రజలకు అర్థమయ్యే విధంగా, 18 రాష్ట్రాలు పర్యటించి 9 నెలలపాటు మేధో మధనం చేసి అధికారులు, మేధావుల సలహాలతో రూపొందించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో తీసుకువచ్చిన చట్టంలో నిబంధనలు లేవని తెలిపారు. అసెంబ్లీ లో చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం 50 సంవత్సరాల పాటు నిర్వహి చాలని తెలిపారు. 14.4.2025 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం గురించి అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని 4 జిల్లాల్లోని ఒక్కో మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రజల సమస్యలపై దరఖాస్తులు తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. అందులో భాగంగానే ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని లింగంపేట్ మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఇప్పటివరకు 20 గ్రామాలలో సదస్సులు నిర్వహించి 3400 కు పైగా అభ్యర్థన దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని తెలిపారు తరతరాల నుండి సాగుచేస్తున్న భూ యజమానులకు పాసుపుస్తకాలు జారీచేయడం, తప్పులుగా నమోదు చేసిన పేర్లు సరిచేయడం, భూములు సరిచేయడమే భూ భారతి చట్టం ఉద్దేశ్యమని తెలిపారు. తహసీల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే విధంగా, ఆర్డీఓ ఇచ్చిన తీర్పులో అన్యాయం జరిగితే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. అధికారులు తప్పులు చేస్తే చర్యలుతప్పవని అన్నారు. రాష్ట్రంలో 10956 గ్రామాలకు త్వరలో గ్రామ రెవిన్యూ అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1000 మంది సర్వేలను నియమించడం జరుగుతుందని తెలిపారు. లింగంపేట్ మండలంలోని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూములు సర్వే చేసి పాస్ బుక్కులో ఎక్కించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15 నాటికి అన్ని మండలాల్లో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ నియోజక వర్గంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని,



ప్రతీ నియోజక వర్గంలో 3500 ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రానున్న 4 ఏళ్లలో 20 లక్షల ఇళ్లకు శ్రీకారం చుడుతున్నామన్నారు. పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో భూ భారతి చట్టం విప్లవాత్మకమైన చట్టమని అభివర్ణించారు. ధరణీ వలన భూ స్వాములకు లాభమయ్యిందని తెలిపారు. భూ భారతి చట్టం వలన పేద వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం తో పాటు రూల్స్ పెట్టడం జరిగిందన్నారు. గ్రామ పరిపాలనాధికారులను ప్రభుత్వం నియమిస్తున్నదని తెలిపారు. ధరణీ వలను ప్రజలు సమస్యలను ఎదుర్కొన్నారని, ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని తెలిపారు. భూ భారతి రెండంచెల వ్యవస్థ అని, పేద వర్గాల వారికి న్యాయ సహకారం అందించడం జరుగుతుందని వివరించారు. వారసత్వం, అసైన్మెంట్, దేవాలయ భూములకు ఈ చట్టం వలన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి, పైలెట్ ప్రాజెక్ట్ కింద లింగం పేట్ మండలంలో చేపడుతున్న కార్యక్రమ వివరాలు వివరించారు. అంతకుముందు మంత్రికి హేలీ ప్యాడ్ వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేష్ చంద్ర, సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా గ్రంధాలయ అధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేస్తే భూభారతి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

## కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఏప్రిల్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) 14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై కామారెడ్డి జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా మంగళవారం డోంగ్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో , మద్నూర్ రైతువేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెక్షన్ 4 ప్రకారం హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డుల్లో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. సెక్షన్ 5 ప్రకారం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసుకోవచ్చని తెలిపారు. సెక్షన్ 6 ప్రకారం సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసిన క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు,



అనుమానాలు ఉంటే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, భూములకు సంబంధించిన సమస్యలకు చట్టం వచ్చిన ఒక సంవత్సరంగా దరఖాస్తు సమర్పించాలని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిల్లో పరిష్కారం చేసుకోవచ్చు అని తెలిపారు. సాదాబైనామా, మ్యుటేషన్, సక్సెషన్, వంటి అంశాలపై వివరించారు. ఆయా అవగాహన సదస్సులలో పలువురు రైతులు ప్రసంగించారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. ఈ సదస్సులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, పాక్స్ చైర్మన్లు, ఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను కించ పరిచిన అధికారుల పై ఆలయ పూజారుల పై చర్య తీసుకోవాలి

## హుండీ లెక్కలలో వచ్చిన బంగారం, వెండి వస్తువుల లెక్కలు చూపని అధికారులు:జాదవ్ రమేష్ నాయక్

డోర్నకల్, ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక)మరిపెడ మండలం, మాకుల తండా లో ఉన్న మ్యారామ యాడీ గుడి దగ్గర లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అట్టి కార్య క్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ హాజరు అయ్యి మాట్లాడడం జరిగింది.26 ఏప్రిల్ 2025 న జరిగిన లంబాడీల మాకుల ఆత్మ గౌరవ సదస్సు గురించి తప్పుడు సమాచారం ఇస్తూ ఆ రోజు ముఖ్య అతిథిగా వచ్చిన మేధావి ప్రొఫెసర్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ , అలాగే విశిష్ట అతిథి గా వచ్చిన కాస్నా నాయక్ లను, అలాగే జాతి ప్రజలను కించ పరుస్తూ, భవసంగ్ మహారాజ్, మ్యారామ యాడీ లను కించ పరుస్తూ మీడియా సమావేశం పెట్టి, పార్టీ నాయకుల తో కూర్చొని కించ పరిచి మాట్లాడిన ఆలయ అధికారులు, పూజారుల పైన చర్య తీసుకోవాలని జాదవ్ రమేష్ నాయక్ డిమాండు చేయడమా జరిగింది.అలాగే చరిత్రను వక్రీకరించి కాకతీయుల నాటి గుడి అని చెప్పడం హాస్యాస్పదం అని చెప్పడం జరిగింది, కాకతీయుల కాలం క్రీ శ 750 నుండి 1325 వరకు అని గుర్తించుకోవాలని కోరారు, అలాగే కాకతీయులు శైవ భక్తులు అని , వారు శైవ మత వ్యాప్తి కోసం గుడులు కట్టారు అని తెలియ చేసారు, అలాగే ఇక్కడ ఉన్న మాకుల క్షేత్రం వైష్ణవ క్షేత్రం అని తెలియ చేసారు. ఇక్కడ భవసంగ్ మహారాజ్ బాలాజీ భక్తుడు అని తెలియ చేసారు.భవసంగ్ మహారాజ్ కోసం అలాగే మ్యారామ యాడీ కోసం మాత్రమే లంబాడీలు వస్తారు అని తెలియ చేసారు. కానీ ఇక్కడ భవసంగ్ మహారాజ్ లేదు మ్యారామా యాడీ లేదు అని కించపరిచి మాట్లాడిన



ఆలయ పూజారి పై చర్యలు తీసుకోవాలి అని, అలాగే చరిత్రను వక్రీకరించిన వారి పై చర్యలు తీసుకోవాలి.హుండీ లెక్కలలో వచ్చిన ఆభరణాల గురించి ఎలాంటి సమాచారం లేనందున అది అడగని ప్రయత్నం చేసినందుకు దాడి కి ఉసికోల్పిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్య క్రమం లో జిల్లా గిరిజన మోర్చ నాయకులు భూక్యా సుధాకర్ నాయక్,లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర యువజన నాయకులు భూక్యా గోపినాయక్,పూజారుల సంఘం జిల్లా నాయకులు రాజు సాధ్ గారు, సేవాలాల్ మహారాజ్ పూజారి ఠాగూర్ సాద్, బుడియా బాపు పూజారి సీతారాం నాయక్, అర్జున్ స్వామి లు, యువజన నాయకులు సుమన్ నాయక్ బానోత్, ఉజ్వల్ నాయక్ తదితరుకు పాల్గొనారు.

## గోమాత సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



కామారెడ్డి, ఏప్రిల్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండమండల కేంద్రంలోని సిద్ధిరామేశ్వర ఆలయంలో గోమాత సంరక్షణ కోసం గోశాలకు ఆలయ కమిటీ సభ్యులకు దోమకొండ పెద్దమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పున్న లక్ష్మణ్ తన వంతుగా ట్రాక్టర్ గడ్డిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సనాతన హిందూ మతం ధర్మంలో గోమాత సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కోరారు. ఆలయంలోని గోశాలలో ఉన్న గోవుల కోసం తమ వంతుగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆలయం అభివృద్ధి కోసం సహకరిస్తున్న దాతలకు శివ పార్వతి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. బిక్నూర్ మండల కేంద్రంలోని సిద్ది రామేశ్వర ఆలయంలో దోమకొండ పెద్దమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పున్న లక్ష్మణ్ ఆ గడ్డిని పశువులకు అందజేశారు

## అక్రమ అరెస్టట్లో విద్యార్థి ఉద్యమాలు ఆపలేరు :కొమర్రాజు వెంకట్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 29 నేరేడుచర్ల బీసీ విద్యార్థి సంఘాల పిలుపుమేరకు మంగళవారం నిర్వహించబడే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం కాకుండా అక్రమ అరెస్టులతో ప్రభుత్వం సిగ్గుచేటు అని హుజూర్నగర్ నియోజకవర్గ బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ కొమర్రాజు వెంకట్,మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నియోజవర్గానికి ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని బీసీ గురుకులాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని బిసి వసతిగృహాలలో మరుగుదొడ్లు ప్రహరీ గోడలు నిర్మించాలని వసతి గృహాలను కలెక్టర్ ఆఫీసుకు అనుసంధానం చేసి ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు వారి వెంట నేరేడుచర్ల పట్టణ బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ గూడ వినయ్, బిసి విద్యార్థి సంఘం నాయకులు పగిళ్ల వీరబాబు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 29( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గం లోని న్యాల్ కల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో ఈ రోజు గొల్ల వీరన్న కుమారుని వివాహా సందర్భంగా జరిగిన విందు వేడుకల్లో టిఎస్ఎస్ సిసిడిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు చంద్రశేఖర్ రెడ్డి స్వామిదాస్ నర్సింహారెడ్డి ప్రభు చెంగల్ జైపాల్ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ,ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక)ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వడ్లను అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్, వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకన్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## బాణోతు చిట్టి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపిపి లు



మఠంపల్లి, ఏప్రిల్ 29(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని కృష్ణ తండా మాజీ సర్పంచ్ బాణోతు రామారావు నాయక్ మాతృ మూర్తి చిట్టి ఆదివారం మరణించారు. మంగళ వారం దశ దిన కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు మూడవతు కొండా నాయక్ , చొక్ల నాయక్ లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చోక్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవిందర్ నాయక్, మాజీ ఎంపిటిసి భక్ష నాయక్, మాజీ సర్పంచ్లు బానోతు శ్రీనివాస్ నాయక్, రామారావు నాయక్, మోతిలాల్,బాలు, పాండు నాయక్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ విస్తార కార్యనిర్వాహక సమావేశం



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాగోల్ లో నిర్వహించిన తెలంగాణ యువజన కాంగ్రెస్ విస్తార కార్యనిర్వాహక సమావేశానికి ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ షఫీ మరియు లోకేశ్వరం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హర్ష ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువ నాయకత్వానికి పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ యోజన పథకం అమలులో కూడా యువజన కాంగ్రెస్ నాయకులు ముఖ్య పాత్ర పోషించేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ చిబ్, జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్చార్జి కృష్ణ అల్లవారు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్కుడ లో లిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



శంషాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో నేడు (బుధవారం )శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుభవం కలిగిన లిమ్స్ యాజమాన్యం ఈ క్యాంపులో పాల్గొంటారని తెలిపారు. బీపీ షుగర్,చెకప్ లు స్కానింగ్లు వాటికి సంబంధించిన మందులు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలందరూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మెగా వైద్య శిబిరంలో ఉచిత స్కానింగ్, రోగనిర్ధారణలు, వాటికి మాత్రలు లభిస్తాయని తెలిపారు.

## భూ భారతి చట్టం అవగాహన సదస్సు లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్

పెనుబల్లి ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక)ఆర్యవైశ్య కల్యాణ మండపం హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరైన ప్రజల ఆపద్బాంధవుడు నిరంతర ప్రజా సేవకుడు బడుగు బలహీన దళిత గిరిజన బహుజన వర్గాల ప్రజాస్రామికుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ రైతులకు పలు అంశాలు వివరించారు..భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములు సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాపులతో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇస్తారన్నారు..ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,నీలాద్రి ఆలయం చైర్మన్ చీకటి నరసింహ రావు, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు,సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, కల్లూరు ఆర్టీవో,,పెనుబల్లి ఎమ్మార్వో, ఎంపీడీవో,పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు,రైతులు, రెవున్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



# వక్ఫ్ సవరణ చట్టం దేశంలో ఉన్న పేద ముస్లింల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసింది

తుర్కపల్లి ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక): తుర్కపల్లి మండల కేంద్రం లో వక్ఫ్ సవరణ చట్టం 2025 మండల కన్వీనర్ చాంద్ పాషా అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మినారాయణ గౌడ్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం 2025 అనేది దేశం లో ఉన్న పెద ముస్లింల అభ్యున్నతి కోసం తీసుకున్న చారిత్రాత్మక సవరణ అని అన్నారు. దేశం లో సుమారుగా 8 లక్షల ఎకరాల భూమి ఉంది అని కానీ ఈ భూములు మొత్తం బడ ముస్లిమ్ ల చేతుల్లోనే ఉండి వారు మాత్రమే ఆ భూముల పైన పైన వచ్చే ఆదాయాన్ని వాడుకుంటున్నారనీ ఈ చట్టం సవరణ చేయటం ద్వారా ఈ భూముల ఆదాయ వివరాలను పారదర్శకత వస్తుంది అన్నారు. అప్పుడు ఈ బడ ముస్లిం ఆటలు సాగవు అని అందుకే వారు ముస్లింల అందరినీ పక్కదారి పట్టేవిధంగా వారందరికీ అన్యాయం జరుగుతుంది . పేద , మధ్యతరగతి ముస్లింల ఉపయోగం కొరకే ఈ బిల్లు తీసుకు రావటం జరిగింది అన్నారు . ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు భనోత్ శత్రు నాయక్ వక్ఫ్ చట్టం మండల కొ కన్వీనర్ మేకల పాండు ,జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్ ,జిల్లా



కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,సీనియర్ నాయకులు కందుకూరి చెల్మయ్య ,మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశం ,మండల ఉపాధ్యక్షులు భీనరం కనకయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చిలుకూరి రమేష్ ,మండల కార్యదర్శి యెలుగల భాను ,అధికార ప్రతినిధి కందుకూరి వెను, భీనారం నర్సింహులు, బొయిని మల్లేశం, తాటి కొండ నర్సింహులు గోగీకార్ శ్రీనివాస్ తిరుమణి నరేష్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### కళ్యాణ లక్ష్మితో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర ఏప్రిల్ 29 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం మధురానగర్ లో వివిధ గ్రామాలకు చెందిన 131 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 31 లక్షల 15 వేల 196 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మితో తెలంగాణ రాష్ట్రంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తోంది తెలంగాణ రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. అలాగే మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలల్లో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించింది అని మహాలక్ష్మి పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించింది.గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును, 500 రూపాయలకే సిలిండర్లు అందజేస్తూ మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయడం తో పాటు ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తోంది.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న, సత్తు కనుకయ్య,వేముల అంజి,ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోనరావుపేట, ఏప్రిల్29,(తెలంగాణ పత్రిక) ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలనీ, తూకం ధాన్యాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు.. నిజామాబాద్ గ్రామంలో ఆధ్వర్యంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో హమాలీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. హమాలీలకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి అన్ని వసతులు కల్పించాలని సూచించారు.స్వయంగా నీటి రుచిని చూసిన విప్, కలెక్టర్ కోనరావుపేట మండలం మర్తన్నపేట,గొల్లపల్లి గ్రామంలో పలు బోర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.కలెక్టర్ గ్రామస్తులతో మిషన్ భగీరథ నీరు సరఫరా పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.నూతన మోటార్లు మంజూరు కోనరావుపేట మండలంలోని మర్దన పేట 2, గొల్లపల్లి 1, మరిమడ్ల 1 నూతన మోటర్లను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు.గొల్లపల్లెలో చేతి పంపులోని నీళ్లను జిల్లా కలెక్టర్,ప్రభుత్వ విప్ స్వయానా తాగి రుచి చూసారు.నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇల్లు పరిశీలన కోనరావుపేట మండలం గ్రామంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇళ్లు ను జిల్లా కలెక్టర్,ప్రభుత్వ విప్ పరిశీలించారు. లబ్ధిదారురాలు కలకుంట్ల రమణ ను తో మాట్లాడి మా ఇల్లు పూర్తయ్యాక వచ్చి చాయి తగుతనని తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఆదుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు. తమ చిరకాల వాంఛ నెరవేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఎల్లయ్య, తహసిల్దార్ వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్ 4000 వేల కోట్ల ను తక్షణమే విడుదల చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి పత్రం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 29) ఖమ్మం జిల్లా కలెక్టర్ మూజామ్మిల్ ఖాన్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతిపత్రాన్ని అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతా విద్యార్థుల బకాయి స్కాలర్షిప్స్ నీ వెంటనే చెల్లించాలని , విదేశీ విద్యా పథకానికి అప్లై చేసుకున్న విద్యార్థుల స్కాలర్షిప్స్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో నేడు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమ్మాని నిర్వహించడం జరిగింది అన్ని వారు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులను నిర్లక్ష్యం చేసింది అన్ని బీసీ , ఎస్సీ , ఎస్టీ , ఈ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే అమలులోకి తీసికువచ్చింది అని కానీ ఇప్పుడు



అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా విద్యార్థుల స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదని అన్నారు . 3సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల 4000 వేల కోట్ల స్కాలర్షిప్స్ తక్షణమే చెలించాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలోమహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ , ఖమ్మం టౌన్ అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య , ఖమ్మం పార్లమెంట్ ఇండిపేడెంట్ అభ్యర్థి ఎస్ కె రసూల్ , కేతనబోయేన నాగయ్య , సతీష్ , జానీపాషా తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు .

# 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం ఏఐటియుసి వాల్ పోస్టర్ విడుదల..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 29,(తెలంగాణ పత్రిక)శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ ,వాల్ పోస్టర్ను విడుదల చేస్తూ కార్మికులందరూ ఏకం కావాలని 139వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మికులందరూ ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని కార్మికుల పక్షాన ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని మేడే రోజు కార్మిక వర్గం మే డే లో పాల్గొనాలని ఎన్నో పోరాటాల ఫలితం ఎనిమిది గంటల పని దినాన్ని అనుభవిస్తున్నామని పోరాటాల ఫలితంగానే మన హక్కులను మనం కాపాడుకుంటామని అన్నారు జిహెచ్ఎంసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పరమేష్ మాట్లాడుతూ 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం కార్మికులందరూ పాల్గొని శ్రమ దోపిడీకి గురి అవుతున్న కార్మికులందరూ పోరాటాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులను అణచివేయాలని ఆలోచనతో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువస్తుంది కార్మిక లోకం లేకపోతే ఈ కర్మాగారాలలో కానీ ఈ కంపెనీలలో కానీ పని జరగదు కాబట్టి ప్రతి ఒక్క కార్మికుడు తమ హక్కులను కాపాడుకోవడానికి 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే రోజు మేడే కార్యక్రమంలో పాల్గొనాలని



అదేవిధంగా చాలీచాలని జీతంతో కార్మికులు ఎన్నో సమస్యలకు గురి అవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఈనాడు పట్టించుకున్న పాపాన పోలేదని సరియైన పనికి సరియైన వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు అదే విధంగా పోస్టర్ విడుదల కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం సెక్రటరీ రామకృష్ణ , ఏఐటియుసి యూనియన్ అధ్యక్షులు తుపాకుల రాములు, కొమ్మ పరమేష్, మహిళా సంఘం నాయకురాలు కన్నగారి నర్సింహారెడ్డి లక్ష్మి కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

## బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య .



తుర్కపల్లి ఏప్రిల్ 29( తెలంగాణ పత్రిక )యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి, ఆతర్వాత పల్లె పహాడ్ స్టేజి నుండి బాబుల నాయక్ తండా మీదుగా పర్రె బాయి తండా వరకు కోటి 50 లక్షల రూపాయల నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ బీటీ రోడ్డు పనులు ప్రారంభించడంతో గిరిజన తండా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు త్రైమాసిక పురస్కారాలు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 29:నల్లగొండ రీజియన్ లోని ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు "త్రైమాసిక ప్రగతి చక్ర పురస్కారాలను" మంగళవారం యాదగిరిగుట్ట డిపో లో అందజేశారు. ఈ సందర్భంగా నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాని రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ రీజియన్ లోని 7 డిపోలకు చెందిన ఉత్తమ ఉద్యోగులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి అందించే ప్రోత్సాకాలను ఈసారి యాదగిరిగుట్ట డిపో లో అందజేస్తున్నామన్నారు. ఈ త్రైమాసికం లో అత్యధిక ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్, మెకానిక్ , మరియు గ్యారేజీ ఉద్యోగులను శాలువాతో సన్మానించి, నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్(ఓ) సుచరిత , డిప్యూటీ రీజనల్ మేనేజర్(ఎం ),యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళీ కృష్ణ తో పాటు అన్ని డిపోలకు చెందిన డిపో మేనేజర్ లు అసిస్టెంట్ మేనేజర్లు మరియు డిపోల ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాషాయమయమైయిన శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం



చిగురుమామిడి,ఏప్రిల్29(తెలంగాణ పత్రిక):కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో పెద్ద హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీపంచముఖ ఆంజనేయ పీఠం పరమహంస పరివ్రాజక చార్య శ్రీశ్రీశ్రీ పూజ్య గురూజీ హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా హనుమాన్ దీక్షాపరులు దీక్ష స్వీకరించడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు.హుస్నాబాద్,కరీంనగర్ ,వరంగల్ ,బెజ్జంకి,కోహెడ ,సిద్దిపేట ,సైదాపూర్ మానకొండూరు, భీమదేవరపల్లి,అక్కన్నపేట మండలాల నుండి హనుమాన్ భక్తులు హనుమాన్ మాల దీక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ అతి త్వరలోనే ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణంలో స్వామి వారి భక్తులు భాగస్వామ్యం కావాలని కోరారు.

## బాన్సువాడ ఆర్టీసీ డిపో ముందు డ్రైవర్ ఆత్మ అత్యాయత్నం

కామారెడ్డి, ఏప్రిల్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్టీసీ డిపో ముందు గంగాధర అనే ఆర్టీసీ డ్రైవర్ మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మ అత్యాయత్నం కి పాల్పడ్డాడు ఇది గమనించిన తోటి ఉద్యోగులు అంబులెన్స్ ను పిలిపించి హుటాహుటిన బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు అనారోగ్యం కారణంగా డిపో మేనేజర్ ను సిక్ లివ్ పై సంతకం చేయమని అడిగిన సంతకం చేయకపోవడంతో మనస్థాపం చెంది ఆత్మయత్నానికి పాల్పడినట్లు డ్రైవర్ గంగాధర్ తెలిపారు అనారోగ్యంతో డ్రైవింగ్ చేస్తే ప్రజల ప్రాణాలతో చెలగాట ఆడరాదని డ్రైవర్ తెలిపారు ఆర్టీసీ డిపో మేనేజర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని గంగాధర్ డిమాండ్ చేశారు

